ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
26-3-2026 గురువారం సంపుటి: 32 సంచిక: 54 పేజీలు: 12 వెల: 6.50

ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

9లో

ఢిల్లీ కాంగ్రెస్ ఆఫీసు ఖాళీ చేయాలని ఆదేశాలు

28న ప్రత్యేక అసెంబ్లీ

రాజధాని అమరావతికి చట్టబద్ధత కోసం తీర్మానం

పార్లమెంటు ప్రస్తుత సమావేశాల్లోనే ఆమోదించే అవకాశం

విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి: రాజధాని అమరావతికి చట్టబద్ధతతో చట్టభద్రత కలిగించే దిశలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించేందుకు ఈనెల 28న రాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అమరావతిని ఏపీ రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేయనుంది. శనివారం ఇందుకోసం ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం ఏర్పాటు చేశారు. ఆ రోజున అసెంబ్లీలో ఈ విషయంపై చర్చించి తీర్మానం చేయనున్నారు. అనంతరం ఈ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపించనున్నారు. తదుపరి కేంద్ర కేబినెట్ ముందుకు ఈ అంశం వెళ్లే అవకాశం ఉంది. కేంద్ర మంత్రిమండలి ఆమోదం పొందిన తరువాత, ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీ రాష్ట్ర విభజన చట్టంలోని 5(2)కి సవరణ చేసేందుకు కేంద్రం కొద్దిరోజుల కిందటే చర్యలు ప్రారంభించింది. దీనికి ఇప్పటికే న్యాయశాఖ ఆమోదముద్ర లభించింది. రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిన తర్వాత కేంద్ర మంత్రివర్గం ఆమోదించనుంది. ఆ తర్వాత >>2 పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. అక్కడ ఆమోదం తర్వాత ఆంధ్రప్రదేశ్ నూతన

పర్యాటకాంధ్రగా అభివృద్ధి

2029 నాటికి రాష్ట్రంలో 50వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యం

క్రియేటివ్ ఎకానమీ సృష్టికి చర్యలు

బారువ నుంచి నెల్లూరు దాకా బీచ్‌ల అభివృద్ధి

పర్యాటకశాఖపై సమీక్షలో సిఎం చంద్రబాబు



విజయవాడ,మార్చి 25, ప్రభాతవార్తప్రతినిధి: ప్రపంచ పర్యాటక ఆకర్షణీయ ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి చేస్తామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో పెరుగుతోన్న పర్యాటకుల ఫుట్ ఫాల్‌కు అనుగుణంగా ఏపీలో హోటల్ గదులు, హోం స్టేలను త్వరితగతిన అందుబాటులోకి తేవాలని ముఖ్యమంత్రి పర్యాటక శాఖకు దిశానిర్దేశం చేశారు. 2029 నాటికి రాష్ట్రంలో 50 వేల హోటల్ గదుల నిర్మాణం లక్ష్యాన్ని చేరుకోవాలని సీఎం సూచనలు జారీ చేశారు. అలాగే వివిధ పర్యాటక ప్రాంతాల్లో 10 వేలకు పైగా హోం స్టేలు కూడా అందుబాటులోకి తేవాలని స్పష్టం చేశారు. హోంస్టేలను అందుబాటు లోకి తీసుకువచ్చే అంశంపై ఎలాంటి పరిమితీ లేదని వివరించారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షకు మంత్రి కందుల దుర్గేష్, ఏపీటీడీసీ చైర్మన్ నూకసాని బాలాజీ సహా పర్యాటక శాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదం తెలియజేసిన టూరిజం ప్రాజెక్టులు వేగంగా ఏర్పాటు అయ్యేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రాంతాలు, నగరాల్లో జాతీయ, అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు వచ్చేలా చూడాలని సూచించారు. గోదావరి పుష్కరాల నాటికి కూడా రాజమహేంద్రవరం సహా వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున హోం స్టేల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలన్నారు. హోం స్టేల నిర్వహణకు సంబంధించి రేటింగ్ కూడా పెట్టాలని దిశానిర్దేశం చేశారు. అరకు, చింతపల్లి, ముంచింగిపుట్టు, గాంధీవనం, మారేడుమిల్లి తదితర ప్రాంతాలతో పాటు కనీసం 10 15ప్రాంతాల్లో కారావాన్ పార్కులను ఏర్పాటు చేయాలని సూచించారు. కారావాన్లను పార్కింగ్ చేసుకుని కుటుంబంతో సురక్షితంగా ప్రకృతిని ఆస్వాదించేలా ఆయా పార్కుల్లో మౌలిక సదుపాయాలను కల్పించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలోని ఎక్స్ పీరియన్స్ కేంద్రాల వద్ద కూడా ఈ తరహా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. తిరుపతి, విశాఖలలో అమ్యూజ్ మెంట్ పార్కుల ఏర్పాటుకు యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని సీఎం సూచనలు జారీ చేశారు. అటవీ, దేవాదాయ శాఖల సమన్వయంతో ఎకో, టెంపుల్ టూరిజానికి ప్రోత్సాహం ఇచ్చేలా ప్రాజెక్టులు చేపట్టాలని సీఎం పేర్కొన్నారు. ప్రసాద్, స్వదేశ్ దర్శన్ పథకాల కింద వివిధ దేవాలయాలు, దర్శనీయ స్థలాల అభివృద్ధికి చేపట్టిన ప్రాజెక్టులను 2026 మే నాటికి సిద్ధం చేయాలని అన్నారు. దీనికి సంబంధించి మరో రూ.663కోట్లతో కేంద్రానికి ప్రతిపాదనలు పంపినట్టు పర్యాటకశాఖ అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గండికోట, సూర్యలంక, అరకు బొర్రా గుహలు తదితర ప్రాంతాలను ప్రముఖ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైన >>2

ఇరాన్‌తో సంధికి 15 సూత్రాలు!

యుద్ధం ముగింపు కోసం ఇరుపక్షాల షరతుల జాబితాలు

దాడులు ఆపబోమన్న ఇజ్రాయెల్

హర్ముజ్‌పై పెత్తనం తమకే ఉండాలన్న ఇరాన్

టెహ్రాన్, వాషింగ్టన్, మార్చి 25: ఇరాన్‌తో నెల రోజులుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా కీలక ముందడుగు వేసింది. యుద్ధాన్ని నిలిపివేసి, అణు కార్యక్రమాన్ని పూర్తిగా రద్దు చేసేందుకు 15 సూత్రాలతో కూడిన ఒక విస్తృత ప్రణాళికను ఇరాన్‌కు పంపింది. మరోవైపు, ఒక ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్ సిద్ధంగా ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ ప్రతిపాదనలను పాకిస్థాన్, టర్కీ, ఈజిప్ట్ వంటి మధ్యవర్తుల ద్వారా ఇరాన్‌కు చేరవేశారు. ఈ ప్రణాళిక ప్రకారం ఇరాన్ తన మూడు ప్రధాన అణు కేంద్రాలైన నతాంజ్, ఇస్ఫహాన్, ఫోర్డోలను పూర్తిగా మూసివేయాలి. యురేనియం శుద్ధిని నిలిపివేసి, ఇప్పటివరకు శుద్ధి చేసిన అణు ఇంధనాన్ని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు అప్పగించాలి. బాలిస్టిక్ క్షిపణి తయారీ కార్యక్రమాన్ని కూడా నిలిపివేయాలని అమెరికా డిమాండ్ చేసింది. కాల్పుల విరమణ చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ అత్యంత కఠినమైన షరతులను అమెరికా ముందు ఉంచింది. గల్ఫ్‌లోని అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ పూర్తిగా మూసివేస్తేనే చర్చలకు సిద్ధమని స్పష్టం చేసింది. నౌక రవాణా మార్గమైన హార్ముజ్ జలసంధిపై పూర్తి హక్కు కలిగి ఉండాలి. అలాగే, యుద్ధం వల్ల తమకు కలిగిన నష్టానికి పరిహారాన్ని కూడా ఇరాన్ కోరింది. దీంతోపాటు లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడులు ఆపాలని కూడా ఇజ్రాయెల్ డిమాండ్ చేసింది. హార్ముజ్ జలసంధి నుంచి రవాణా చేసే నౌకలపై పన్ను వసూలు చేస్తారు. ఇరాన్‌లో ఇటీవల బలపడిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఈ చర్చల వైఖరిని నిర్దేశిస్తున్నట్లు ఈ నివేదిక పేర్కొంది. ఇరాన్ కేవలం సైనిక స్థావరాల మూసివేతతోనే సరిపెట్టలేదు. తమపై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల వల్ల జరిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తోంది. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గించేందుకు తెరవెనుక జరుగుతున్న చర్చల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బృందం కంటే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్‌తో చర్చలు జరపడానికే ఇరాన్ ఎక్కువ ఆసక్తి చూపుతోంది. ట్రంప్ ప్రధాన సలహాదారులు, అల్లుడు అయిన జేర్డ్ కుష్నర్‌తో పాటు స్టీవ్ విట్‌కాఫ్‌లను పక్కనపెట్టి వాన్స్‌తో సంప్రదింపులకు టెహ్రాన్ మొగ్గు చూపుతున్నట్టు తెలుస్తోంది. కుష్ణర్‌కు ఇజ్రాయెల్‌తో సన్నిహిత సంబంధాలున్నందున న్యాయం జరగదని ఇరాన్‌భావిస్తోంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ ఇరాన్, అమెరికాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌ఇజ్రాయెల్ ఘర్షణలో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఇరాన్ సైనిక >>2



అక్రమ ఇసుకపై కఠిన చర్యలు

-సుప్రీం కోర్టు

విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఇసుక అక్రమ తవ్వకాలపై ఏపీ హైకోర్టు ముందు పెండింగ్‌లో ఉన్న కేసుల విచారణను వేగంగా పూర్తిచేసేందుకు రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఆ దిశగా తీసుకున్న చర్యలను తెలుపుతూ తదుపరి విచారణ లోపు అఫిడవిట్ దాఖలు చేయాలని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఏజీ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఉత్తర్వులిచ్చింది. గతంలో జరిగిన ఇసుక అక్రమ తవ్వకాల విషయంలో ఎన్జీటీ విధించిన రూ.18కోట్ల జరిమానాను సవాలు చూస్తూ జైప్రకాశ్ పవర్ వెంచర్స్ సంస్థ దాఖలు చేసిన అప్పీళ్లపై విచారణ సందర్భంగా దర్మాసనం ఈ మేరకు పేర్కొంది. ఇసుక అక్రమ తవ్వకందారులపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలంటూ గత విచారణ సందర్భంగా >>2



బుధవారం విశాఖలో గవర్నర్ నజీర్‌కు పుష్ప గుచ్ఛం అందజేస్తున్న ఆంధ్రవిశ్వవిద్యాలయం విసి రాజశేఖర్

వందేళ్ల వైభవం

అసాధారణ ప్రగతికి నిదర్శనం

ఆంధ్ర విశ్వవిద్యాలయం: గవర్నర్ నజీర్

పలువురు ప్రముఖులకు డాక్టరేట్ ప్రదానం

విశాఖపట్నం, మార్చి 25 ప్రభాతవార్త: వందేళ్ల వైభవానికి,నిరుపమాన ప్రగతికి ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రత్యేక నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ కొనియాడారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా కన్వెన్షన్ సెంటర్లో బుధవారం నిర్వహించిన 91వ, 92వ స్నాతకోత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన విశ్వవిద్యాలయ వందేళ్ల ప్రస్థానాన్ని ప్రశంసిస్తూ ప్రేరణాత్మక ప్రసంగం చేశారు. శతాబ్ద కాలంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా, పరిశోధన, ఆవిష్కరణ రంగాల్లో సాధించిన ప్రగతి దేశానికి గర్వ కారణమని పేర్కొన్నారు. >>2

ఉగ్రలింకులు

ఓ మహిళ సహా ఇద్దరు అరెస్ట్

అదుపులో మరో తొమ్మిది మంది

విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి: విజయవాడ ఉగ్ర లింక్ కేసులో మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు టెర్రర్ లింక్ కేసులో హైదరాబాద్‌కు చెందిన సైదా బేగం, బెంగళూరుకు చెందిన అబ్దుల్ సలాంను అరెస్టు చేసిన పోలీసులు.హైదరాబాద్ చంచల్‌గూడలోని సయీదా బేగం నివాసంలో ఏపీ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు సోదాలు నిర్వహించారు. సోదాల అనంతరం సయీదా బేగంకు పోలీసులు 41ఏ నోటీసులు ఇచ్చి, అదుపులోకి తీసుకున్నారు. సయీదా బేగంను విజయవాడకు తరలించారు. టెర్రర్ లింక్ కేసులో హైదరాబాద్ మహిళను విజయవాడ కౌంటర్ ఇంటెలిజెన్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్ పోలీసులకు సమాచారమిచ్చి నిందితురాలిని విజయవాడకు తీసుకువచ్చారు. రహస్య ప్రాంతంలో ఆమెను ప్రశ్నిస్తున్నారు. విచారణ పూర్తయ్యాక సయిదాను విజయవాడ కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉంది. మహారాష్ట్రలోని షోలాపూర్‌కు చెందిన సయిదా బేగం చాలా ఏళ్లుగా హైదరాబాద్‌లో ఉంటోంది. గతంలో అనుమానంతో తెలంగాణ ఇంటెలిజెన్స్ అధికారులు ఓసారి ఆమెను విచారణ చేశారు. అయినా ఏమాత్రం భయం లేకుండా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ >>2



వడగాల్పుల సన్నద్ధతపై సమీక్షిస్తున్న జి.జయలక్ష్మి

వచ్చే మూడు నెలలు వడగాడ్పులే..

మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు: ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి

విజయవాడ,మార్చి25,ప్రభాతవార్తప్రతినిధి: రానున్నమూడు నెలలు అధిక ఉష్ణోగ్రత, వడగాల్పుల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని వడగాల్పుల నుండి ఉపశమనం పొందేందుకు అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.జయలక్ష్మి సూచించారు. రోజు రోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, రానున్న రోజుల్లో సంభవించే వడగాల్పుల సన్నద్ధతపై ఆర్టీజిఎస్ నుండి వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా స్పెషల్ సిఎస్ జయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో 40 నుండి 42 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకూ ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని రానున్న రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఎండ తీవ్రత, వడగాల్పుల నుండి కాపాడుకునేందుకు తగిన ముందు జాగ్రత్త చర్యలు తీసుకునేలా ప్రజల్లో తగిన అవగాహన కలిగించేందుకు చర్యలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సహా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.ముఖ్యంగా ఉపాధి కూలీలు ఉదయం 11 లోపు పనిముగించాలని, పనిచేసే చోట్ల తాగునీరు, మజ్జిగ, టెంట్లు,ప్రథమ చికిత్స వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని చెప్పారు. అదే విధంగా ప్రస్తుతం విద్యార్థులకు పరీక్షలు జరుగున్నందున ఆయా పరీక్షా కేంద్రాల వద్ద తగిన మంచినీరు,ఇతర సౌకర్యాలను కల్పించాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకోవాలని ట్రాన్స్‌కోఅధికారులను జయలక్ష్మి ఆదేశించారు.ఆర్ డబ్ల్యూఎస్, మున్సిపల్ అడ్మి నిస్ట్రేషన్, జలవనరుల శాఖ సమన్వయంతో ఎక్కడా మంచినీటి సమస్య >>2

చంద్రబాబువి క్రెడిట్ చోరీ రాజకీయాలు

మాజీ సిఎం జగన్

విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ సీఎం చంద్రబాబు బిల్డప్, క్రెడిట్ చోరీ రాజకీయాలు చేస్తున్నారని వైసిపి అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు, రెండేళ్ళ కూటమి ప్రభుత్వం చేసిందేమీ లేద న్నారు. తమ పార్టీ చేపట్టిన అభివృద్ధిని తాను చేసినట్లు ప్రచారం చేసుకోవడం తప్ప అన్నారు. వైసీపీ అధినేత జగన్ ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గపార్టీ నేతలతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా సీఎం చంద్రబాబుపై ఆయన నిప్పులు చెరిగారు. పాలనలో అంతా తనదే అన్నట్టుగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారని, ప్రతి చిన్న విషయంలో క్రెడిట్ చోరీచేస్తున్నారని మండిపడ్డారు. ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ మన హయాంలోనే రాష్ట్రానికి వచ్చిందని, కానీ ఇప్పుడు తనవల్లే వచ్చినట్టుగా చంద్రబాబు బిల్డప్ ఇస్తున్నారని జగన్ ఎద్దేవా చేశారు. 2022లో దావోస్ పర్యటనలో ఆదిత్య మిట్టల్‌తో చర్చలు జరిపినట్టు పేర్కొన్నారు. అప్పుడే స్టీల్ ప్లాంట్ ఏర్పాటుపై సూత్రప్రాయ అంగీకారం వచ్చిందన్నారు. అప్పుడే గ్రీన్‌కోలో రూ.4800 కోట్ల మిట్టల్ పెట్టుబడులు వచ్చాయని పేర్కొన్నారు. ఎస్సార్ కొనుగోలు, విస్తరణ అప్పుడే జరిగిందన్నారు.ఆ తర్వాతే స్టీల్ >>2

ఆలయాల పవిత్రతను రక్షిస్తాం

రామతీర్థం గిరి ప్రదక్షిణ రహదారిని వర్చువల్‌గా ప్రారంభించిన డిసిఎం పవన్

రూ.40 కోట్లతో 22 ప్రధాన ఆలయాల అభివృద్ధి

నెల్లిమర్ల (విజయనగరం జిల్లా), మార్చి 25 ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆలయాల పవిత్రతను సంరక్షించేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. రామతీర్థం నీలాచలం చుట్టూ గిరిప్రదక్షిణ కోసం రూ.3.40కోట్ల ఉపాధిహామీ నిధులతో కొత్తగా నిర్మించిన గిరి ప్రదక్షిణ బిటి రహదారిని పవన్ కల్యాణ్ బుధవారం అమరావతి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో చాలా ఆలయాల పునర్జీవనానికి కృషి చేస్తున్నామని చెప్పారు. పంచాయితీరాజ్, సాస్కి నిధులు సుమారు రూ.40కోట్లతో 22 ప్రధాన ఆలయాల వద్ద అభివృద్ధి పనులను మంజూరు చేశామన్నారు. రామతీర్థం గిరి ప్రదర్శనకు వచ్చే భక్తుల ఇబ్బందులు తొలగించడానికి రూ.3.40 కోట్లతో ఈ రహదారిని మంజూరు చేశామని తెలిపారు. ఈ రూపంలో రామునికి సేవ చేసుకొనే భాగ్యం కలిగిందని పేర్కొన్నారు. మన సంస్కృతిని పరిరక్షించేందుకు, సంప్రదాయాలను కాపాడేం దుకు, ఆలయాల పవిత్రతను రక్షించేందుకు కృషి చేయడం జరుగుతోందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. వర్చువల్‌గా పాల్గొన్న జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ఇటీవల కాలంలో గుడికి వెళ్లే భక్తుల సంఖ్య పెరుగుతోందని, దానికి తగ్గట్టుగా సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ధర్మాన్ని రక్షిస్తే, అదే తమను రక్షిస్తుందని తాము నమ్ముతున్నామని స్పష్టం చేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రాంనారాయణరెడ్డి మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధి తోపాటు, ఆధ్యాత్మిక ఆంధ్రప్రదేశ్‌గా రూపొందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సహకారంతో, ఇప్పటికే శ్రీకాళహస్తి ఆలయం వద్ద గిరిప్రదర్శన కోసం రహదారిని నిర్మించడం జరిగిందని, ఇప్పుడు రామతీర్థం వద్ద ప్రారంభించామని, కోటప్పకొండ వద్ద రహదారి నిర్మాణం త్వరలో పూర్తి కానుందని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర వ్యాప్తంగా పలుప్రతిపాదనలు వచ్చాయని, దీనిపై త్వరలో రాష్ట్రస్థాయి సమావేశం నిర్వ హించి, నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ధూపదీప నైవేద్య పథకం, >>2

26-3Pg2exHMNWJQE 2_26-3Pg2exHMNWJQE.qxd 26/Mar/26 12:06 AM Page 1





ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహానికి హాజరైన తెలుగు సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి. చిత్రంలో మంత్రి లోకేష్, పాన్నూరు ఎమ్మెల్యే నరేంద్ర

నరేంద్ర కుమార్తె వివాహానికి హాజరైన తెలుగు సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డి

విజయవాడ,మార్చి 25,ప్రభాతవార్తప్రతినిధి: టీడీపీ సీనియర్ నాయకులు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. గుంటూరులోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై వధూవరులు నాగసాయి వైదేప్తి, కెవిన్ రామ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్త జంటను ముఖ్యమంత్రి ఆశీర్వదించారు. కాగా ఏపీ ఐటీ, విద్యాశాఖమంత్రి నారా లోకేశ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ వేడుకలో ఇరు రాష్ట్రాల నేతలు పక్కపక్కనే కూర్చోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కుటుంబసభ్యులతో కలిసి వివాహానికి హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి నారా లోకేశ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. పుష్పగుచ్ఛం అందించి, వైవాహిక జీవితం ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ వివాహ వేడుకకు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు టీడీపీకి చెందిన ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

పర్యాటకాంధ్రగా అభివృద్ధి

>> కార్యాచరణ చేపట్టాలన్నారు. గోదావరి పుష్కరఘాట్‌ను ఆగస్టు నాటికి, హవ్ లాక్ బ్రిడ్జి పైకి పర్యాటకులను అనుమతించేలా ఈ ఏడాది డిసెంబరు నాటికి పనులు పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు.

పర్యాటక ప్రోత్సాహానికి సీఎస్ అధ్యక్షతన కమిటీ: రాష్ట్రంలో పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేకంగా ఓ బోర్డు లేదా కమిటీ ఏర్పాటు చేసి ప్రాజెక్టులను ముందుకు తీసుకువెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. పర్యాటకశాఖ, అటవీ, దేవాదాయ, పోలీసు, మెరైన్ ఇలా వేర్వేరు శాఖల సమన్వయం కోసం సీఎస్ అధ్యక్షతన దీనిని ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. హౌస్ బూట్లు, హెలీ టూరిజంతో పాటు ఉడాన్ పథకం కింద సీ ప్లేన్‌లను కూడా ప్రోత్సహిం చాలని అన్నారు. విశాఖ, విజయవాడ, శ్రీశైలం, గండికోట, కంభం చెరువు లాంటి చోట్ల వాటర్ ఏరో డ్రోమ్స్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందించాలని సూచించారు. సముద్ర విహారాన్ని ప్రోత్సహించేలా విశాఖ, నెల్లూరులోని కృష్ణపట్నం పోర్టుల నుంచి క్రూజ్ నౌకలను కూడా నిర్వహించేలా చూడాలన్నారు. తెలంగాణా లాంటి ల్యాండ్ లాక్డ్ రాష్ట్రాల నుంచి కూడా పర్యాటకులు దీనికి పెద్ద ఎత్తున ఆకర్షితులు అవుతారన్నారు. రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఏర్పాటు చేసే టెంట్ సిటీలను కేటగిరీలుగా విభిజించి ప్రోత్సహిస్తే అందరికీ అందుబాటులోకి వస్తాయన్నారు. కనీసం వెయ్యి టెంట్ సిటీలను గోదావరి పుష్కరాల నాటికి అందుబాటులోకి తేవాలని సీఎం సూచనలు జారీ చేశారు. క్రియేటివ్ ఎకనామినీ ప్రోత్సహించేందుకు కంటెంట్ క్రియేషన్ పెద్ద ఎత్తున జరగాలన్నారు. క్రియేటివ్ ఎకానమిని సృష్టించేలా అమరావతి క్రియేటివ్ సిటీగా ఎదగాలన్నారు. బాలివుడ్ స్టార్ సంజయ్ దత్ కూడా క్రియేటివ్ ఎకనామీ ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపించారన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఐకానిక్ డెస్టినేషన్ స్కీమ్ కింద విశాఖ, తిరుపతి నగరాలను అభివృద్ధి చేయాలని.. ప్రతీ ఐకానిక్ డెస్టినేషన్ కు రూ.500 కోట్ల వరకూ వెచ్చించేందుకు ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు.

గత ఏడాదిలో పర్యాటక ప్రాంతాలకు 30.92 కోట్ల మంది పర్యాటకుల ఫుట్ ఫాల్ నమోదైందని ఈ ఏడాదిలో 9 నెలల కాలానికి గానూ 21 శాతం మేర వృద్ధి కనిపించిందని ఇది మరింత పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన ఆలయాలను అనుసంధానించి టెంపుల్ టూరిజం కూడా ఇం టిగ్రేట్ చేయాలని సీఎం సూచించారు.

సూర్యలంక బీచ్‌ను ప్రత్యేకంగా అభివృద్ధి చేసేందుకు యాక్షన్ ప్లాన్ చేపట్టాలన్నారు. వీటితో పాటు తిరుపతిలో ఉన్న చెరువులు, అమరావతి ప్రాంతంలోని కాలువలు, విశాఖ సహా వేర్వేరు ప్రాంతాలను సుందరీకరణ చేపట్టాలని సీఎం స్పష్టం చేశారు.

పవిత్రతను రక్షిస్తాం

>> కామన్ గుడ్ ఫండ్, శ్రీవాణి ట్రస్టు నిధులతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ఆలయాల అభివృద్ధికి, నిర్మాణానికి కృషి చేస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై సాధికారతా సంబంధాల శాఖామంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఢిల్లీ నుంచి వర్చువల్ గా మాట్లాడుతూ, ప్రతీ దేవాలయాన్ని అభివృద్ధి చేయాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 5వేల ఆలయాల్లో భజన మండళ్ల నిర్మాణానికి దేవాదాయశాఖ ద్వారా నిధులు మంజూరయ్యాయని చెప్పారు. రాష్ట్రంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని, దైవభక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.

ఆలయాల అభివృద్ధి లక్ష్యం: నెల్లిమర్ల ఎంఎల్ఏ లోకం నాగమాధవి మాట్లాడుతూ, సనాతన ధర్మాన్ని పరిరక్షిందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. రామతీర్థం అభివృద్ధికి మొదటి దశలో రూ.3.7 కోట్లతో చేపట్టిన ప్రతిపాదనలకు ఆమోదం లభించిందని తెలిపారు. కోనాడ వేణుగోపాల స్వామి ఆలయ పునరుద్ధరణకు రూ.కోటి,25 లక్షలతో ప్రతిపాదించామన్నారు. ఆలయాల అభి వృద్ధికి నిధులు మంజూరు చేసిన మంత్రులకు, ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. విజయనగరం ఎంఎల్ఏ పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో రామతీర్థంలో జరిగిన దుర్ఘటనలను గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అభివృద్ధికి విశేషంగా కృషి చేయడం జరుగుతోందని చెప్పారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. జిల్లా కలెక్టర్ రాంసుందరరెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్‌వర్మ మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు లోకం ప్రసాద్, కూటమి పార్టీల నాయకులు చనమల్లు వెంకటరమణ, పతివాడ రాజేష్, కంది చంద్రశేఖర రావు, బంటుపల్లి వాసుదేవరావు,కరుమజ్జి గోవిందరావు, కాకర్ల పూడి శ్రీనివాసరాజు, బాసి దుర్గ, ఎం ఎం నాయుడు, పతివాడ గోవిందరావు,జన ప్రసాద్, నల్లి శేఖర్, తుమ్ము వెంకటరమణ, ఎల్లంకి శ్రీహరి, నవుగట్ల పైడిరాజు, రామతీర్థం సేవా పరిషత్ వ్యవస్థాపకుడు జ్యోతి ప్రసాద్, దేవస్థానం ఈఓ శ్రీనివాసరావు, జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డ్వామా పిడి శారదాదేవి, ఆర్‌డిఓ వెంటేశ్వర్రావు, దేవస్థానం అర్చకులు పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న దృశ్యం

ఇండియన్ కలినీర ఇనిస్టిట్యూట్‌తో ఎపి పర్యాటకశాఖ ఎంఒయు

విజయవాడ మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌ను కలినరీ టూరిజం హబ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏపీ పర్యాటక శాఖ తిరుపతిలోని ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్‌తో అవగాహనా ఒప్పందం చేసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో ఈ కీలకమైన ఎంఒయూ కుదిరింది. ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు-ఏపీ పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్‌లు సీఎం సమక్షంలో ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. తెలుగు రుచులను, వంటకాలను ప్రపంచానికి పరిచయం చేయటంతో పాటు ప్రాంతీయ ఆహార సంస్కృతిని చాటి చెప్పేలా ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్ సహకారం అందించనుంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ ను కలినరీ టూరిజానికి ఓ కీలకమైన ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ ఎంఒయూ తోడ్పడనుంది. ప్రత్యేకించి కలినరీ విభాగంలో నైపుణ్యాభివృద్ధి కల్పన, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, ఏపీ టూరిజం అథారిటీ నిర్వహించే ఫుడ్ ఫెస్టివల్స్, టూరిజం ఈవెంట్లను నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెలుగు వంటకాల రుచులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలియజేసేలా కార్యాచరణ చేపట్టనున్నారు. ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పర్యాటక శాఖమంత్రి కందులదుర్గేష్, టూరిజం కార్పొరేషన్ ఛైర్మన్ నూకసాని బాలాజీ, ఏపీ హోటల్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

అక్రమ ఇసుకపై కఠిన చర్యలు

>> సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు అఫిడవిట్ దాఖలుచేసిన రాష్ట్రప్రభుత్వం అందులో తాజా పరిస్థితులను వివరించింది. 2018లో రాష్ట్రప్రభుత్వం జీఎస్ఆర్ స్టోన్‌క్రషర్స్‌కు డిమాండ్ నోటీసు జారీచేసింది. దాని సవాలు చేస్తూ సదరు సంస్థ హైకోర్టును ఆశ్రయించగా, ఆ నోటీసును కొట్టేస్తూ ఏకసభ్య ధర్మాసనం తీర్పు ఇచ్చింది. దానిపై రాష్ట్రప్రభుత్వం డివిజన్ బెంచ్ ముందు సవాలు చేయగా ఆ ధర్మాసనం విచారణ పూర్తిచేసిన 2025 జనవరి 1న తీర్పు వాయిదా వేసింది. ఇప్పటికీ అది పెండింగ్‌లోనే ఉంది. ఈ మధ్యలో ఏకసభ్య ధర్మాసనం తీర్పు నేపథ్యంలో రాష్ట్రప్రభుత్వం జారీచేసిన డిమాండ్ నోటీసులను సవాలు చేస్తూ జైప్రకాష్ పవన్ వెంచర్స్ లిమిటెడ్ 51, ప్రతిమ ఇన్‌ఫ్రా19, జీసీకేసీ 7 కలిపి మొత్తం 77 రిట్ పిటిషన్లను ఏపీహైకోర్టు ముందు దాఖలు చేశాయి. ఇందులో రాష్ట్రప్రభుత్వం జారీచేసిన డిమాండ్ నోటీసులు మొత్తంవిలువ రూ.1900కోట్లు, వాటిపై విచారించిన ఏకసభ్య ధర్మాసనం ఆ డిమాండ్ నోటీసులపై స్టే ఇస్తూ పోతోంది. అస లైన కేసు డివిజన్ బెంచ్ ముందు పెండింగ్‌లో ఉందన్న కారణంతో ఏకసభ్య ధర్మాసనం తన ముందున్న 77 పిటిషన్లపై విచారణను వాయిదా వేస్తోంది. అని రాష్ట్రప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మది ధర్మాసనం దృష్టికి తెచ్చారు.అందుకు జస్టిస్ సంజయ్ కరోల్ స్పందిస్తూ ఆ కేసుల పరిష్కారానికి మీ పరిధిలో వీలైన చర్యలన్నీ తీసుకోవాలని సూచించారు. ఎన్జీటీ తీర్పును సవాలు చేస్తూ దాఖలైన కేసు సుప్రీంకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున హైకోర్టు తనముందున్న కేసులపై త్వరగా విచారణ ముగించాల్సిందిగా కోరాలని నిర్దేశించారు. తదుపరి విచారణను ఏప్రిల్ 15కివాయిదా వేశారు.

వచ్చే మూడు నెలలు వడగాడ్పులే..

>> తలెత్తకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఎండల వల్ల పశువులకు ముప్పు కలగకుండా గ్రామాల్లోని నీటి తొట్టెలను ట్యాంకర్లతో నిరంతరం నింపాలని, పశు గ్రాసం విషయంలో రైతులకు తగిన సూచనలు ఇవ్వాలని పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. వైద్య, ఆరోగ్య, విద్య, పంచాయితీరాజ్. గ్రామీణాభివృద్ధి,రక్షిత మంచినీటి సరఫరా, కార్మిక, వ్యవసాయ, విద్యుత్, స్వర్ణ గ్రామవార్డు సచివాలయాల, నీటిపారుదల, ఫిషరీస్ తదితర విభాగాలు యాక్షన్ ప్లాన్ ప్రకారం అవసరమైన ముందు జాగ్రత్త చర్యలను తీసుకుని ప్రజలను పూర్తి అప్రమత్తం చేయాలని ఆదేశించారు.వడగాల్పుల కార్యాచరణ ప్రణాళికను(హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్26) ప్రకారం తగు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర విపత్తుల సంస్థ, ఆర్టిజిఎస్, వివిధ శాఖలను సమన్వయం చేసుకోవడానికి స్టేట్, జిల్లా, డివిజన్ స్థాయిలో నోడలు అధికారిని నియమించుకోవాలని ఆదేశించారు. ఎండతీవ్రత జాగ్రత్తలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వివిద ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. ఏఏ ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అయ్యేది ముందుగానే ప్రజలకు సంక్షిప్త సందేశాలు జారీ చేయడం ద్వారా అప్రమత్తం చేయాలని విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులను స్పెషల్ సిఎస్ ఆదేశించారు. ప్రజలు ఎండ తీవ్రత సమాచారం కోసం విపత్తుల నిర్వహణ సంస్థలోని స్టేట్ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్లు 112, 1070, 18004250101 నెంబర్లు సంప్రదించాలన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ సంపత్ కుమార్, ఎగ్జిగ్యూటివ్ డైరెక్టర్ వెంకట దీపక్, వివిధ శాఖల ఉన్నతాధికారులు అధికారులు పాల్గొన్నారు.

వందేళ్ల వైభవం

>> 'ఒక విద్యాసంస్థగా ప్రారంభమైన ఈ విశ్వవిద్యాలయం, నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన జ్ఞానపీఠంగా అవతరించడం విశేషం" అని ఉద్ఘాటించారు. గత వందేళ్లలో ఆంధ్ర విశ్వవిద్యాలయం వేలాది మంది విద్యార్థులను సమాజానికి అందించి, వారు వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించడం ఈ సంస్థ గొప్పతనానికి నిదర్శనమన్నారు. విజ్ఞానం, విలువలు, సేవా దృక్పథం కలిగిన పౌరులను తీర్చిదిద్దడంలో విశ్వవిద్యాలయం కీలక పాత్ర పోషించిందన్నారు. విశ్వవిద్యాలయం స్థాపనలో ప్రముఖులైన సర్ సి.ఆర్. రెడ్డి, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డాక్టర్ వి.ఎస్. కృష్ణ వంటి మహనీయుల దూరదృష్టి, సేవలను ఈ సందర్భంగా గవర్నర్ స్మరించుకున్నారు. నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్, గణాంక శాస్త్రవేత్త సి.ఆర్. రావు వంటి గొప్ప వ్యక్తులు ఈ విశ్వవిద్యాలయానికి చెందినవారిగా నిలవడం గర్వకారణమని అన్నారు. ప్రస్తుతం ఆంధ్ర విశ్వవిద్యాలయం న్యాక్ ఏ++ హోదాతో పాటు ఐఎస్వో గుర్తింపుతో విద్యా ప్రమాణాలను నిలబెట్టుకుంటూ, పరిశోధన, స్టార్టప్‌లు, పేటెంట్ నమోదు, క్రీడలు, సేవా కార్యక్రమాల్లో ముందంజలో ఉందని గవర్నర్ గుర్తు చేశారు.డిగ్రీ సాధన ముగింపు కాదు.. కొత్త ప్రయాణానికి ఆరంభంవిద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డిగ్రీ సాధన ఒక ముగింపు కాదు, కొత్త ప్రయాణానికి ఆరంభమని గవర్నర్ అబ్దుల్ నజీర్ పేర్కొన్నారు. ఆత్మవిశ్వాసం, కష్టపడే తత్వం, నైతిక విలువలతో ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని సూచించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణాల్లో రాజకీయాలకు దూరంగా ఉండి విద్య, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. చివరిగా, పట్టాలు, పతకాలు అందుకున్న విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారు సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.పూర్ణచంద్రరావు సగ్గర్తి, తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు డాక్టరేట్ అవార్డుల ప్రదానంకార్యక్రమంలో భాగంగా ఏయూ పూర్వ విద్యార్థి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గర్తికి, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తల్లావజ్జల పతంజలి శాస్త్రిలకు గవర్నర్ చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. వీరితో పాటు జియో, సివిల్ ఇంజనీరింగ్ విభాగాలకు చెందిన ప్రొ. పి. జగదీశ్వరరావు, ప్రొ. సి.ఎన్.వి. సత్యనారాయణ రెడ్డిలకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు అందజేశారు. ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్ విభాగం నుంచి ఎనిమిది మంది, ఫ్యాకల్టీ ఆఫ్ లా నుంచి ఇద్దరు, ఫ్యాకల్టీ ఆఫ్ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మాస్యూటికల్ సైన్స్స్ నుంచి ఏడుగురు మొత్తం 17 మంది రీసెర్చ్ మెడల్స్ అందుకున్నారు. ఇదే క్రమంలో 13 మంది రీసెర్చ్ ప్రైజ్‌లు, ఏడుగురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441 మంది పీహెచ్డీ డిగ్రీలను తీసుకున్నారు. యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437, మెత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మంది అతిథుల చేతుల మీదుగా స్వీకరించారు.ప్రపంచ ఆర్థిక రంగంలో భారత్‌కు అపార అవకాశాలు: డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గర్తిప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ వేగంగా ఎదుగుతూ కీలక స్థానాన్ని సంపాదించుకుంటోందని, రాబోయే సంవత్సరాల్లో ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా అవతరించే అవకాశాలు ఉన్నాయని బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ఛైర్మన్, ఆంధ్ర విశ్వవిద్యాలయ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గర్తి పేర్కొన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో గౌరవ డాక్టరేట్ స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత గ్లోబల్ ఆర్థిక పరిస్థితుల్లో భారత్ 7.5 శాతం వృద్ధి రేటుతో ముందుకు సాగుతూ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక రంగంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా భారత యువత తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో అగ్రగామి సంస్థగా నిలుస్తోందని, ఆస్తుల పరంగా అమెరికాలో రెండో స్థానంలో ఉండటంతో పాటు మార్కెట్ విలువ పరంగా కూడా ప్రముఖ స్థానాన్ని సంపాదించిందన్నారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డీజీ) సాధనలో గర్వించదగ్గ స్థాయికి చేరుకోవాలని, విశ్వవిద్యాలయ కీర్తి ప్రతిష్టలు ఎల్లప్పుడూ ఉన్నత శిఖరాల్లో నిలవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపకుల పతి జి.పి. రాజశేఖర్ ఆకాంక్షించారు. శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

కర్నూలులో ఘోర ప్రమాదం

ముగ్గురు మృతి, పలువురికి గాయాలు

కర్నూలు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త: కర్నూలు పట్టణంలో చెన్నమ్మ సర్కిల్ సమీపంలో, ఎన్ హెచ్. 44 హైవే పై హంద్రీ బ్రిడ్జి వద్ద 24 రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు మృతి చెందగా, మరికొందరు గాయపడ్డారు. మొదట 112 కాల్ ద్వారా అందిన సమాచారం మేరకు కర్నూలు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నైట్ ఇన్‌చార్జ్ హెడ్ కానిస్టేబుల్ (1032) మరియు పోలీస్ కానిస్టేబుల్ (3073) సంఘటనా స్థలానికి చేరుకున్నారు .ప్రమాద 24వ తేదీ రాత్రి సుమారు 11:59 గంటల సమయంలో, హైదరాబాదు నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న జాతీయ రహదారి44 పై, చెన్నమ్మ సర్కిల్ దాటి హంద్రీ బ్రిడ్జి వద్ద గుర్తు తెలియని వాహనం ఒక ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న వ్యక్తి కుమ్మరి శేఖర్ 28 సంవత్సరాలు అక్కడికక్కడే తలకు తీవ్ర గాయాలతో మృతి చెందాడు. తండ్రి మద్దిలేటి, బ్రాహ్మణదొడ్డి గ్రామం, సి. బెలగల్ మండలం, కర్నూలు ప్రస్తుతం శివప్ప నగర్ నివసిస్తున్నారు. ఈ విషయాన్ని పోలీసులు ప్రమాద స్థలంలో ఆధారాలు సేకరిస్తూ, ఫోటోలు తీస్తుండగా, ఆకస్మాత్తుగా అదే దారిలో అతి వేగంగా వచ్చిన ఒక లారీ కే.ఏ. 16 5882 లారీ డ్రైవర్ అతివేగంగా వాహనాన్ని నడిపి అక్కడ

ఉన్న ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్ ను, ఇతర వ్యక్తులను, అలాగే అక్కడ నిలిపిన 7 ద్విచక్ర వాహనాలను ఢీకొట్టింది. ఈ ఘటనలో లారీ కొంత దూరం వరకు వాహనాలను ఈడ్చుకెళ్లింది.ఈ రెండో ప్రమాదంలో షరీఫ్ నగర్ కు చెందిన బండారు కన్న 22, అలాగే చెరుకుల పాడుకు చెందినమరో వ్యక్తి చాకలి అజిత్ కుమార్ 19 బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మరణించారు. ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ రఫీక్ తో పాటు మరి కొంతమంది గాయపడ్డారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే కర్నూ లు ట్రాఫిక్ సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని, దెబ్బతిన్న 7 ద్విచక్ర వాహ నాలు మరియు ప్రమాదానికి కారణమైన లారీని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే రోడ్డుపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగిన చర్యలు చేపట్టారు.ఈ ప్రమాదం కర్నూలు నగరంలో తీవ్ర కలకలం రేపింది. అతివేగం మరియు నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగా జరిగిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

28న ప్రత్యేక అసెంబ్లీ

>> రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ రాజపత్రం విడుదల చేస్తారు. విభజన తర్వాత ఏపీ రాజధానిగా అమరావతిని తెలుగుదేశం ప్రభుత్వం ఎంపిక చేసింది. 29 గ్రామాల రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు స్వచ్ఛందంగా ఇచ్చారు. సింగపూర్ ప్రభుత్వ సహకారంతో మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అక్కడ అసెంబ్లీ, సచివాలయ భవనాలు నిర్మించి పాలన ప్రారంభించారు. పెద్దఎత్తున రహదారులు, భవనాల నిర్మాణం మొదలైంది. 2019లో వైఎస్సార్సీపీ అధికారంలోకి రావడంతో అమరావతి పనులు నిలిచిపోయాయి. నాటి సీఎం జగన్ మూడు రాజధానుల ప్రతిపాదన తెచ్చారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారం లోకి రావడంతో అమరావతికి మళ్లీ వెలుగు లొచ్చాయి. రూ.వేల కోట్లతో పనులు ప్రారంభిం చారు. అమరావతికి భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురుకాకుండా విభజన చట్టంలో సవరణ చేసేలా చూస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. ఏపీ రాజధానిగా అమరావతిని నోటిఫై చేస్తూ పార్లమెంటు ద్వారా విభజన చట్టంలో సవరణ చేయాలని కేంద్రాన్నికోరారు. ఆ దిశగా ప్రస్తుతం అడుగులు పడుతున్నాయి. పార్ట్2 కింద 5(1) నిర్ణయించిన తేదీ నుంచి పదేళ్లకు మించకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రాలకు ఉమ్మడి రాజధానిగా హైదరాబాద్ ఉంటుంది.పార్ట్2 కింద 5(2)కింద సబ్ సెక్షన్ 5(1)లో పేర్కొన్న గడువు ముగిసిన తర్వాత తెలంగాణ రాజధానిగా హైదరాబాద్ కొనసాగుతుంది. ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది.ఈ క్రమంలో అసెంబ్లీలో ఆంధ్రప్రదేశ్ నూతన రాజధానిగా అమరావతిని ప్రకటిస్తూ విభజన చట్టంలో సవ రణ చేస్తారు.దీనికిఅనుసరణ పార్లమెంట్‌లోను సవరణ బిల్లు ఆమోదానికి ప్రవేశపెడతారు. ఆమోదం అనంతరంపార్ట్ 25(2) సబ్‌సెక్షన్‌లో ఆంధ్రప్రదేశ్‌కు నూతన రాజధాని ఏర్పాటవుతుంది అనేపోట'అమరావతి కేంద్రంగా ఆంధ్రప్రదేశ్‌కి నూతనరాజధాని ఏర్పాటైందని' పేర్కొంటారు.

క్రెడిట్ చోరీ రాజకీయాలు

>> ప్లాంట్ ఏర్పాటుకు మూడు ప్రదేశాలు చూపించామని, ఎన్నికలకు ముందే నక్కపల్లిని ఎంపిక చేశామన్నారు.గూగుల్ విషయం లోనూ ఇదే జరిగిందని, మాటలు కోటలు దాటుతున్నా చేతల్లో ఏమీ లేదని విమర్శించారు. రాబోయే రోజుల్లో పార్టీని సరికొత్తగా తీర్చిదిద్దుతామని, 'జగన్ 2.0'లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని హామీ ఇచ్చారు. నేతలెవరూ చంద్రబాబును చూసి భయపడాల్సిన అవసరంలేదని, ఆ రోజులు పోయాయని ధైర్యం చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజన జరగబోతుండటం పార్టీకి మంచి పరిణామమని జగన్ అభిప్రాయపడ్డారు. దీనివల్ల మహిళా రిజర్వేషన్లు అమల్లోకి వస్తాయని, గతంలో తాము పదవులు, కాంట్రాక్టుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చామని, ఇప్పుడు చట్టసభల్లో కూడా మన మహిళలకు మరిన్ని అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, మట్టి, లాటరైట్ దేనిని వదిలిపెట్టడంలేదని, అంతా దోపిడీ అని టార్గెట్ చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అన్నారు. పిల్లలు చదువులకు దూరమవుతున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం నాశన

26-3pg3exHMNWJQEPR 3 GNT_26-3pg3exHMNWJQEPR.qxd 25/Mar/26 10:52 PM Page 1

పిడిఎస్ బియ్యం అక్రమ సరఫరాదారుడిపై పిడి యాక్ట్: కృష్ణా జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ

విజయవాడ, మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి: పిడిఎస్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ వాటిని ఇతర మార్కెట్లలో విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నా వ్యక్తిపై పిడి యాక్ట్ చట్టాన్ని కృష్ణా జిల్లా పోలీసులు ప్రయోగించారు. పామర్రు గ్రామానికి చెందిన గొట్టపు రమేష్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ బియ్యాన్ని అక్రమంగా పక్కదారి పట్టిస్తూ బయట మార్కెట్లలో విక్రయిస్తున్నట్లు పోలీసులు ప్రజా ఫిర్యాదుల మేరకు గుర్తించారు. అతన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసారు. ఈ క్రమంలో ఇప్పటివరకు గన్నవరం, గుడివాడ వన్ టౌన్, పామర్రు, పటమట, గుడివాడ టూ టౌన్, ఆలుమూరు, కోనసీమ జిల్లా, కంకిపాడు పోలీస్ స్టేషన్, గుడివాడ రూరల్, పెనమలూరు, పాలకొల్లు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం రూరల్, ఎలమంచిలి, రావులపాలెం, నూజివీడు రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఇతనిపై 21 కేసులు నమోదు అయ్యాయినట్లు గుర్తించారు. 2026 సంవత్సరంలో ఇతనిపై రౌడీ షీట్‌ను తెరిచారు. ఇతనిపై ఇంకా చర్యలు తీసుకోకుండా కేవలం కేసులతో సరిపెడితే ఇతని ప్రవర్తనలో మార్పు రాకపోగా ప్రజాభద్రతకు హానికరం అని గుర్తించి అతనిపై జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు, నివేదిక ఆధారంగా జిల్లా కలెక్టర్ డికె బాలాజీ ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

AU SMALL FINANCE BANK
A SCHEDULED COMMERCIAL BANK

AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఒక షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకు

నమోదిత కార్యాలయం: 19-A, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్-302001 (CIN: L36911RJ1996PLC011381)

అనుబంధం-IV (8 (1) నిబంధన చూడండి) స్వాధీనతా ప్రకటన

"ఫినోకేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్"తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకందారు "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) కింద AU స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడిన సెక్షన్ 13 (12) కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు.
దిగువ పేర్కొన్న తేదీకి రుణగ్రహీతలు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు:-

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు/ హామీదారు పేరు/రుణ ఖాతా నం.	13(2) నోటీసు తేది మరియు మొత్తం	స్వాధీనం చేసుకున్న తేది
(లోన్ ఎ/సి నెం.), 24660000234197, రఘుమండల దాలి నాయుడు, రఘుమండల లక్ష్మి	1-సెప్టెంబర్-25 రూ. 6,09,310/- ఆరు లక్షల తొమ్మిది వేల మూడు వందల పది రూపాయలు మాత్రమే. 1-సెప్టెంబర్-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
59-11 చదరపు గజాలు 49-42 చదరపు మీటర్లు విస్తీర్ణం కలిగిన ఒక స్థలం, దానితో పాటు D.No: 10-1 మరియు అసెస్మెంట్ సంఖ్య 678 కలిగిన RCC భవనం. సర్వే నం. 29-1A భాగం లచ్చయ్యపేట రెవెన్యూ గ్రామం, సీతానగరం మండలం, బొమ్మిలి సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, పార్వతీపురం మన్యం జిల్లాలో ఉంది. కొలతలు: తూర్పు నుండి పడమర 38 అడుగులు 11.590 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 14 అడుగులు 4.270 మీటర్లు. మొత్తం విస్తీర్ణం 59-11 చదరపు గజాలు 49-42 చదరపు మీటర్లు. RCC భవనం విస్తీర్ణం 532 చదరపు అడుగులు. సరిహద్దులు: తూర్పు - C.C. రోడ్డు, పడమర - కుల్లుమట్ల నూకయ్య గారి RCC భవనం, ఉత్తరం - కుల్లుమట్ల పోలమ్మ గారి ఖాళీ స్థలం, దక్షిణం - సమీర్ గారి RCC భవనం.

(లోన్ ఎ/సి నెం.), 24630000028075, దుంబెరు శ్రీహరి, దుంబెరు శాంతమ్మ	18-ఆగస్టు-25 రూ. 9,19,503/- తొమ్మిది లక్షల పంతొమ్మిది వేల ఐదు వందల మూడు రూపాయలు మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తేదీ 28-02-2024 నాటి, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం 3805/2024 కలిగిన ఒక రిజిస్టర్డ్ సెటిల్మెంట్ దస్తావేజు ప్రకారం పొందిన ఆస్తి, 285 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఒక స్థలం. పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, సీబిల్లిపెద్దవలస పంచాయతీ, సీబిల్లిపెద్దవలస గ్రామంలోని గ్రామ కంఠం సర్వే నెం. 482లో భాగంగా 1352 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించబడిన స్టోన్ ఫౌండేషన్‌తో కలిపి. సబ్ రిజిస్ట్రార్ సాలూరు SRO తో. కింది విధంగా సరిహద్దు:- తూర్పు: వెలగాడ కృష్ణ మూర్తి RCC ఇల్లు, పశ్చిమం: వద్ది సన్యాసిరావు ఖాళీ స్థలం, ఉత్తరం: కెనాల్ మరియు C.C. రోడ్, దక్షిణం: కెనాల్ మరియు C.C. రోడ్డు

(లోన్ ఎ/సి నెం.), 24660001126044, బలగ గంగమ్మ, బలగ రవికుమార్, బలగ గురువులు	8-జూలై-25 రూ. 5,67,098/- రూ. ఐదు లక్షల అరవై ఏడు వేల తొంభై ఎనిమిది మాత్రమే 8-జూలై-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి కలిగిన నెం.4066/2024 రొంపల్లి గ్రామ పంచాయతీ రామభద్రపురం మండలంలో గ్రామకంఠం సర్వే నెం. 87-1, అసెస్మెంట్ నెం.55, డోర్ నెం, 1-55లో 49.11 చ. గజాలు. తూర్పు నుండి పడమర వరకు కొలతలు: 13 అడుగులు మరియు దీనికి ఉత్తరం నుండి దక్షిణం: 34 అడుగులు. మొత్తం 442 చ.అ. మరియు 49.11 చ.గజాలు అక్కర ప్రస్తుత మరియు భవిష్యత్తు నిర్మాణంతో పాటు తూర్పు: బలగ లక్ష్మణ్ యొక్క RCC స్లాబ్ హౌస్, పశ్చిమం: పలికల చిన్నమ్మ యొక్క స్లాబ్ హౌస్, ఉత్తరం: CC రోడ్, దక్షిణం: సీసీ రోడ్

(లోన్ ఎ/సి నెం.), 24630000012275, యలగాడ జనార్దనరావు, యలగాడ జ్యోతి	8-అక్టోబర్-25 రూ. 11,09,783/- రూపాయలు పదకొండు లక్షల తొమ్మిది వేల ఏడు వందల ఎనభై మూడు మాత్రమే 8-అక్టోబర్-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం SRO పరిధి, బాలగుడబ గ్రామ పంచాయతీ మరియు రెవెన్యూ సర్వే నం. 157 భాగం, రెల్లి వీధి CC రోడ్డు పశ్చిమ వరుస, ఇంటి నం. 3-124, అసెస్మెంట్ నం. 270, విద్యుత్ కనెక్షన్ నం. 411. మొత్తం ఖాళీ స్థలం 211.11 చదరపు గజాలు; గ్రౌండ్ ఫ్లోర్ 1900 చదరపు అడుగులు మరియు 1వ అంతస్తు స్లాబ్ ఇల్లు 1900 చదరపు అడుగులు. అన్ని సౌలభ్య హక్కులతో సహా. దీనికి సరిహద్దులు: తూర్పు - రెల్లి వీధి CC రోడ్డు; పడమర - యలగాడ ప్రసాద్ వారి RCC స్లాబ్ ఇల్లు; ఉత్తరం - కొంచేటి గురువులు వారి కాంపౌండ్ గోడ; దక్షిణం - చిత్రేత వారి RCC స్లాబ్ ఇల్లు.

(లోన్ ఎ/సి నెం.), 24660000505108, పక్కి అనిల్, పక్కి సునీల్, పక్కి జుని	7-నవంబర్-25 రూ. 7,43,526/- రూపాయలు ఏడు లక్షల నలభై మూడు వేల ఐదు వందల ఇరవై ఆరు మాత్రమే 6-నవంబర్-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
తేదీ 20-02-24 నాటి, డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ నం 3393/2024 కలిగిన ఒక రిజిస్టర్డ్ సెటిల్మెంట్ దస్తావేజు (Settlement Deed) ప్రకారం: 70.66 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ఒక స్థలం, దానితో పాటు 552 చదరపు అడుగుల RCC ఇల్లు ఇంటి నం. 1-75, అసెస్మెంట్ 100, గ్రామ కంఠం సర్వే నం 15-1 భాగం పరిధిలో ఉన్నది. గ్రామం: పనసభద్ర, పంచాయతీ: పనసభద్ర, మండలం: మక్కువ, జిల్లా: పార్వతీపురం మన్యం. సాలూరు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ SRO పరిధిలో ఉన్న ఈ ఆస్తికి గల సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి: తూర్పు: దొనక నిరంజన్ గారి స్లాబ్ ఇల్లు, పడమర: కొరఖంగి కుమోదిని గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ సీ.సీ. రోడ్డు, దక్షిణం: R & B రోడ్డు.

(లోన్ ఎ/సి నెం.), 23660001445694, అల్లం శ్రీనివాసరావు, అల్లం మానస.	7-నవంబర్-25 రూ. 9,30,881/- రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై వేల ఎనిమిది వందల ఎనభై ఒకటి మాత్రమే 6-నవంబర్-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
స్థిరాస్తి వివరాలు: మొత్తం 122.77 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన RCC స్లాబ్ ఇల్లు. ఇంటి నంబరు 4-80, అసెస్మెంట్ నం 1080. పెదబోగిల గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నం 229-06 లో ఉన్నది. గ్రామం: సీతానగరం, వార్డు 05, బ్లాక్ 05, దేవర వీధి. గ్రామం సీతానగరం మండలం: సీతానగరం, జిల్లా: పార్వతీపురం మన్యం. సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం: బొమ్మిలి, జిల్లా: విజయనగరం. స్థల కొలతలు: తూర్పు నుండి పడమర 15 అడుగుల 6 అంగుళాలు (4.727 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 71 అడుగులు (21.665 మీటర్లు). మొత్తం స్థల విస్తీర్ణం: 122.77 చదరపు గజాలు. RCC స్లాబ్ ఇంటి కొలతలు: తూర్పు నుండి పడమర 15 అడుగుల 6 అంగుళాలు (4.727 మీటర్లు), ఉత్తరం నుండి దక్షిణం 39 అడుగులు (11.895 మీటర్లు). మొత్తం ఇంటి విస్తీర్ణం: 604.5 చదరపు అడుగులు. అడుగులు, తూర్పు: అల్లం తిరుపతి రావు స్లాబ్ హౌస్, పశ్చిమం: గ్రామ పంచాయతీ రోడ్ మరియు కెనాల్, ఉత్తరం: చేదుల సూర్య నారాయణ పెంకుటి ఇల్లు, దక్షిణం: గ్రామ పంచాయతీ రోడ్ మరియు కెనాల్

(లోన్ ఎ/సి నెం.), 22660000592475, యర్రారావు సువర్ణమ్మ, యర్రారావు అప్పారావు	25-నవంబర్-25 రూ. 4,11,549/- రూ. నాలుగు లక్షల పదకొండు వేల ఐదు వందల నలభై తొమ్మిది మాత్రమే 24-నవంబర్-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
90.66 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న స్థలం RCC ఇల్లు కలిగిన D నెం 9-123 అసిస్ట్ నంబర్ 1341 కవర్ చేయబడిన ఎస్ నెం 212-1 అలజంగి రెవెన్యూ గ్రామం బొమ్మిలి మండలం బొమ్మిలి సబ్ రిజిస్ట్రార్ విజయనగరం జిల్లా RCC స్లాబ్ 456 చ.అ. తూర్పు: యర్రారావు చిన్నయ్య ఆస్తి, పశ్చిమాన కోటిపల్లి రామయ్య మొదలైన వారి ఆస్తి, ఉత్తరం: పంచాయితీ రోడ్ సైడ్ డ్రైనేజ్, దక్షిణం: పంచాయితీ రోడ్ సైడ్ డ్రైనేజ్

(లోన్ ఎ/సి నెం.), 24660002698578, సింగిరెడ్డి జోగినాయుడు, సింగిరెడ్డి సింహాచలం	4-డిసెంబర్-25 రూ. 10,53,266/- రూ. పది లక్షల యాభై మూడు వేల రెండు వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే 2-డిసెంబర్-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి నం. 10509/2024, అజ్జాడ గ్రామం మరియు బలిజిపేట మండలం, పార్వతీపురం మన్యం జిల్లా, బొమ్మిలి ఎస్ఆర్ఓ పరిధి, ఇంటి నెం. 2-48, అసెస్మెంట్ నెం. 358ఎ, అజ్జాడ పంచాయతీ, గ్రామకంఠం, సర్వే నెం. 266. 244.44 చదరపు గజాల ఖాళీ స్థలం మరియు దానిపై 1000 చదరపు అడుగుల RCC స్లాబ్ ఇల్లు కలిగి ఉన్న ఈ ఆస్తిని (ఈ దస్తావేజులోని "షెడ్యూల్ II"లో మరింత వివరంగా పేర్కొన్న విధంగా, ఆకట్టుబాటు అయిన శ్రీమతి సింగిరెడ్డి సింహాచలం భర్త: సింగిరెడ్డి జోగినాయుడు గారు స్వంతం చేసుకున్నారు. ఖాళీ స్థలం 244.44 చదరపు గజాలు మరియు దానిపై 1000 చదరపు అడుగుల RCC స్లాబ్ ఇల్లు. సరిహద్దులు: తూర్పు - అత్యేన తవిటినాయు నాయుడు గారి RCC స్లాబ్ ఇల్లు, పడమర - పోల సత్యం నాయుడు గారి స్లాబ్ ఇల్లు, ఉత్తరం - CC రోడ్డు, దక్షిణం - నాగళ్ళ పోలిరాజు గారి స్లాబ్ ఇల్లు.

(లోన్ ఎ/సి నెం.), 23660001747746, సిరిపురం ఈశ్వరరావు, సిరిపురం కుమారి	18-ఆగస్టు-25 రూ. 6,80,637/- రూపాయలు ఆరు లక్షల ఎనభై వేల ఆరు వందల ముప్పై ఏడు మాత్రమే 16-ఆగస్టు-25 నాటికి	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
69.44 చదరపు గజాలు లేదా 58.32 చదరపు మీటర్ల విస్తీర్ణం కలిగిన స్థలం. నిర్మాణంలో ఉన్న భవనం యొక్క ప్లింత్ ఏరియా విస్తీర్ణం 625 చదరపు అడుగులు లేదా 56.81 చ.మీ. విస్తీర్ణం గలది. సర్వే నం. 69-1, విక్రమపురం రెవెన్యూ గ్రామం పరిధి, కొమరాడ మండలం, పార్వతీపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధి, పార్వతీపురం మన్యం జిల్లా. తూర్పు: మేరంగి ఆదినారాయణ గారి RCC స్లాబ్ ఇల్లు; పడమర: సిరిపురం వెంకట రమణ గారి RCC స్లాబ్ ఇల్లు, ఉత్తరం: పంచాయతీ C.C. రోడ్డు; దక్షిణం: కాలువ.

(లోన్ ఎ/సి నెం.), 23660002071090, సిర్రాపు పోలిపల్లి, సిర్రాపు చిన్నమ్మలు.	10-డిసెంబర్-25 రూ. 7,40,242/- రూపాయలు ఏడు లక్షల నలభై వేల రెండు వందల నలభై రెండు మాత్రమే 10-డిసెంబర్-25 నాటికి.	20-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
47.66 చదరపు గజాల విస్తీర్ణం గల RCC స్లాబ్ ఇల్లు. అసెస్మెంట్ నం: 1090010887. పాతబొమ్మిలి (టి), సర్వే నం. 278/2, పాత ఇంటి నం. 19-27, ప్రస్తుత ఇంటి నం. 18-309, ఎస్సి నం. 6736. 19వ బ్లాక్, 6వ వార్డు, చాకల వీధి, ఉత్తర బొమ్మిలి, బొమ్మిలి పురపాలక సంఘం, విజయనగరం జిల్లా, బొమ్మిలి సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా పరిధి. మొత్తం విస్తీర్ణం: 47.66 చదరపు గజాలు. ప్లింత్ విస్తీర్ణం (నిర్మాణ విస్తీర్ణం): గ్రౌండ్ ఫ్లోర్ 429 చ.అ., మొదటి అంతస్తు 429 చ.అ. తూర్పు: బొందాడ నాగరాజు మరియు నా ఉమ్మడి గోడ; పడమర: యండమూరి మరియు నా ఉమ్మడి గోడ; ఉత్తరం: RCC స్లాబ్ ఇల్లు; దక్షిణం: చందక సన్యాసి గారికి చెందిన RCC స్లాబ్ ఇల్లు.

(లోన్ ఎ/సి నెం.), 22630000048181, Y. కుప్పయ్య, Y. కోకిల.	21-జనవరి-25 రూ. 4,37,260/- రూపాయలు నాలుగు లక్షల ముప్పై ఏడు వేల రెండు వందల అరవై మాత్రమే 16-జనవరి-25 నాటికి	21-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(శ్రీమతి Y. కోకిల గారి పేరిట నమోదు చేయబడిన సెటిల్మెంట్ దస్తావేజు, తేదీ 27-07-2022 / దస్తావేజు నం 2041/2022 ప్రకారం) చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటినగరం ఉప-జిల్లా, S.R. పురం మండలం, చిన్నతయ్యూరు గ్రామ భాగాలు, ఎగువ మేదవర గ్రామ కంఠం, సర్వే నం 201-13 నందు గల ఇంటి స్థలం యొక్క సరిహద్దులు: తూర్పు: గోవిందరాజులు గారి ఇల్లు; పడమర: వెంకటేష్ గారి ఇల్లు; ఉత్తరం: C.C. రోడ్డు; దక్షిణం: పురుషోత్తం నాయుడు గారి భూమి; మధ్య కొలతలు: తూర్పు-పడమర 25 అడుగులు లేదా 7.62 మీటర్లు; ఉత్తరం-దక్షిణం 18 అడుగులు లేదా 5.486 మీటర్లు; మొత్తం 450 చదరపు అడుగులు లేదా 50 చదరపు గజాల ఖాళీ స్థలం; సరిహద్దులు: తూర్పు: గోవిందరాజులు గారి ఇల్లు, పడమర: వెంకటేష్ గారి ఇల్లు, ఉత్తరం: C.C. రోడ్డు, దక్షిణం: పురుషోత్తం నాయుడు గారి భూమి.

(లోన్ ఎ/సి నెం.), 23660002279749, జె. చిలకమ్మ, జె. సుధాకర్	17-అక్టోబర్-25 రూ. 6,55,575/- ఆరు లక్షల యాభై ఐదు వేల ఐదు వందల డెబ్బై ఐదు మాత్రమే 17-అక్టోబర్-25 నాటికి	21-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(జె. సుధాకర్ గారి పేరిట నమోదు చేయబడిన సవరణ దస్తావేజు దస్తావేజు నం 4533/2023, తేదీ 21-11-2023 ప్రకారం) చిత్తూరు జిల్లా - కార్వేటినగరం ఉప-జిల్లా, S.R. పురం మండలం, చిన్నతయ్యూరు గ్రామ భాగాలు - R.C.C. ఇల్లు మరియు స్థలం - సర్వే సంఖ్య 99/1M-సరిహద్దులు: కొలతలు: తూర్పు నుండి పడమర: 34.5 అడుగులు లేదా 10.515 మీటర్లు. ఉత్తరం నుండి దక్షిణం: 21 అడుగులు లేదా 6.400 మీటర్లు. మొత్తం 724.5 చదరపు అడుగులు లేదా 80.5 చదరపు గజాల స్థలం, ఇందులో నిర్మించిన R.C.C. ఇల్లు, కొలతలు తూర్పు నుండి పడమర 24.6 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 17.9 అడుగులు, విస్తీర్ణం 440.34 చదరపు అడుగులు; నిర్మాణాలతో మరియు అమరికలతో సహా. తూర్పు: C.C. రోడ్డు, పడమర: T. శోభ ఖాళీ స్థలం, ఉత్తరం: P. సెల్వి ఇల్లు, దక్షిణం: P. సెట్టయ్య ఇల్లు.

(లోన్ ఎ/సి నెం.), 23630000021450, N. పరదేశయ్య, N. నవీన్ కుమార్, N. మురగమ్మ	29-ఏప్రిల్-25 రూ. 6,88,098/- ఆరు లక్షల ఎనభై ఎనిమిది వేల తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి	21-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
(N. నవీన్ కుమార్ గారికి అనుకూలంగా నమోదు చేయబడిన అమ్మకపు దస్తావేజు సంఖ్య 3739/2022, తేదీ 06.12.2022 (ప్రకారం) ఆంధ్రప్రదేశ్, చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, కార్వేటినగరం ఉప-జిల్లా, శ్రీరంగరాజపురం మండలం, D. K. మర్రిపల్లి గ్రామ భాగాలు, సర్వే నం. 18/16 - ఖాళీ స్థలం. మధ్యలో.. ఈ కొలతలు: తూర్పు నుండి పడమర: 24 అ. లేదా 7.315 మీ. ఉత్తరం నుండి దక్షిణం: 23 అ. లేదా 7.0104 మీ. కొలతలు 552 చ.అ. లేదా 61.33 చ.గ. స్థలం, తూర్పు: ఇంద్రాణి ఇల్లు, పడమర: మునిరాజు ఇల్లు, ఉత్తరం: రాధమ్మ ఇల్లు, దక్షిణం: వీధి

(లోన్ ఎ/సి నెం.), 23630000082093, Y లలిత, Y రంజిత్, Y రాజ్ చరణ్	29-ఏప్రిల్-25 రూ. 6,09,940/- ఆరు లక్షల తొమ్మిది వేల తొమ్మిది వందల నలభై రూపాయలు మాత్రమే 25-ఏప్రిల్-25 నాటికి	21-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ: చిత్తూరు జిల్లా, కార్వేటినగరం ఉప జిల్లా, SR పురం, కటకాపల్లి గ్రామం భాగా హెచ్‌బి నెం. 6-1 గల RCC ఇల్లు, సర్వే నెం. 224/16లో ఉన్న ఈ ఆస్తికి సరిహద్దులు: తూర్పు నుండి పడమర 29 అడుగులు లేదా 8.839 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 22 అడుగులు (లేదా 6.705 మీటర్లు) కొలతలతో, మొత్తం 638 చదరపు అడుగులు (లేదా 70.88 చదరపు గజాలు) విస్తీర్ణం గల ఖాళీ స్థలం. ఈ స్థలంలో తూర్పు నుండి పడమర 29 అడుగులు, ఉత్తరం నుండి దక్షిణం 22 అడుగులు లేదా 6.705 మీ. కొలతలతో, మొత్తం 638 చ.అ లేదా 7089 చ.గజాల విస్తీర్ణంలో RCC ఇల్లు నిర్మించబడింది; ఈ ఆస్తిలో ఉన్న ఇతర నిర్మాణాలు మరియు అమరికలు మొదలైనవి కూడా ఇందులో చేర్చబడ్డాయి. సరిహద్దులు: తూర్పు - B వనిత గారి ఇల్లు; పడమర - Y దాణమ్మ గారి ఖాళీ స్థలం; ఉత్తరం - Y దిల్లయ్య గారి ఇల్లు; దక్షిణం - వీధి.

(లోన్ ఎ/సి నెం.), 23630000076495, K గౌరి, C నవీన్ కుమార్	3-అక్టోబర్-25 రూ. 8,20,195/- ఎనిమిది లక్షల ఇరవై వేల నూట తొంభై ఐదు రూపాయలు మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి	21-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
చిత్తూరు జిల్లా, చిత్తూరు రిజిస్ట్రేషన్ జిల్లా, చిత్తూరు గ్రామీణ ఉప జిల్లా, గంగాధర నెల్లూరు మండలం, నెల్లిపల్లి గ్రామ భాగాలు, బొమ్మగానిపల్లి గ్రామం, గ్రామకంఠం, సర్వే నం. 666లో గల ఇంటి స్థలం మరియు RCC ఇల్లు HD నం. 14A/24 (ప్రకారం. సరిహద్దులు: తూర్పు నుండి పడమర 40 అడుగులు లేదా 12.192 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం 35 అడుగులు లేదా 10.668 మీటర్లు. స్థల విస్తీర్ణం 1400 చదరపు అడుగులు లేదా 155.55 చదరపు గజాలు కాగా, అందులో 618.75 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన RCC ఇల్లు, దాని అనుబంధ నిర్మాణాలు, అమరికలు మరియు విద్యుత్ సర్వీస్ కనెక్షన్‌తో సహా. తూర్పు: వీధి, పడమర: వీధి, ఉత్తరం: శ్రీనివాసులు ఆచారి గారి ఇల్లు, దక్షిణం: గుట్ట.

(లోన్ ఎ/సి నెం.), 17660000060160, ఈశ్వర బాబు K, దీప K, లక్ష్మీనందం K,	1-జూలై-25 రూ. 2,37,198/- రెండు లక్షల ముప్పై ఏడు వేల నూట తొంభై ఎనిమిది రూపాయలు మాత్రమే 25-జూన్-25 నాటికి	21-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఆస్తి వివరాలు: చిత్తూరు జిల్లా - చిత్తూరు ఉప జిల్లా - చిత్తూరు జిల్లా పరిషత్ - గంగాధర నెల్లూరు మండలం - నెల్లిపల్లి గ్రామ పంచాయతీ - నెల్లిపల్లి గ్రామ భాగాలు - సిర్నార్ - మెట్ట భూమి - సర్వే నం. 666. విస్తీర్ణం: 0-13 సెంట్లు లేదా 0-052 హెక్టార్లు. ఇందులో రెండు అంతస్తుల RCC పైకప్పు గల నివాస భవనం డోర్ నం. 15-3) కూడా కలిసి ఉంది. స్థలం మరియు భవనం కొలతలు: తూర్పు-పడమర: ఉత్తర వైపున 56 అడుగులు, దక్షిణ వైపున 55 అడుగులు. ఉత్తరం-దక్షిణం: తూర్పు వైపున 106 అడుగులు, పడమర వైపున 100 అడుగులు. మొత్తం విస్తీర్ణం: 5662.80 చదరపు అడుగులు లేదా 629.20 చదరపు గజాలు. భవన విస్తీర్ణం: 1496 చదరపు అడుగులు. గ్రౌండ్ ఫ్లోర్ విస్తీర్ణం. మొదటి అంతస్తు విస్తీర్ణం 1496 చదరపు అడుగులు. తూర్పు: రహదారి (రాస్తా), పడమర: మార్కొండయ్య మరియు యోగానంద పిక్చర్స్ ఖాళీ స్థలం, ఉత్తరం: చిత్తూరు-పుత్తూరు రహదారి, దక్షిణం: రాజమ్మ గారి పట్టా భూమి.

(లోన్ ఎ/సి నెం.), 23660002402149, T. మంజుల, V. నవీన్, T. దేవరాజులు.	8-జూలై-25 రూ. 6,96,513/- రూపాయలు ఆరు లక్షల తొంభై ఆరు వేల ఐదు వందల పదమూడు మాత్రమే 8-జూలై-25 నాటికి	21-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
IV. నవీన్ గారికి అనుకూలంగా నమోదు చేయబడిన సెటిల్మెంట్ దస్తావేజు నం 4520/2023, తేదీ 22.11.2023 (ప్రకారం): చిత్తూరు జిల్లా - చిత్తూరు గ్రామీణ ఉప-జిల్లా - చిత్తూరు Z.P. - గంగాధర నెల్లూరు మండలం - కోటగారం గ్రామ పంచాయతీ & గ్రామ భాగాలు - ఎట్టేరి గ్రామం - సర్వే నం. 307 - R.C.C. గృహం మరియు ఖాళీ స్థలం. సరిహద్దులు: ఈ స్థలంలో ఉత్తర వైపున తూర్పు నుండి పడమర దిశగా కొలత 27 అడుగులు (లేదా 8.235 మీటర్లు); దక్షిణ వైపున తూర్పు నుండి పడమర దిశగా 20 అడుగులు లేదా 6.1 మీటర్లు; రెండు వైపులా ఉత్తరం నుండి దక్షిణం దిశగా 27 అడుగులు లేదా 8.235 మీటర్లు కలిగి ఉంది. మొత్తం స్థల విస్తీర్ణం 634.5 చదరపు అడుగులు లేదా 70.5 చదరపు గజాలు. ఈ స్థలంలో నిర్మించిన R.C.C. గృహం యొక్క కొలతలు: ఉత్తర వైపున తూర్పు నుండి పడమర దిశగా 27 అడుగులు; దక్షిణ వైపున తూర్పు నుండి పడమర దిశగా 20 అడుగులు; రెండు వైపుల ఉత్తరం నుండి దక్షిణం దిశగా 27 అడుగులు; మొత్తం విస్తీర్ణం 634.5 చదరపు అడుగులు. ఈ ఆస్తితో పాటు అందులోని నిర్మాణాలు మరియు అమరికలు కూడా మొదలైనవి., తూర్పు: రుక్మమ్మ గారి ఖాళీ స్థలం, పడమర: పి. పెద్దన్న గారి ఇల్లు, ఉత్తరం: సీ.సీ. రోడ్డు, దక్షిణం: సుబ్రహ్మణ్యం గారి ఖాళీ స్థలం

(లోన్ ఎ/సి నెం.), 23630000010841, పారి యేసుదాసు, పారి నరసమ్మ	3-అక్టోబర్-25 రూ. 8,34,156/- రూపాయలు ఎనిమిది లక్షల ముప్పై నాలుగు వేల నూట యాభై ఆరు మాత్రమే 26-సెప్టెంబర్-25 నాటికి	21-మార్చి -26

తనఖా పెట్టిన ఆస్తి వివరణ
ఒంగోలు ఆర్‌డి దరి ఎస్‌డి దొనకొండ మండలం, పశ్చిమ ఖంధంపాడు గ్రామ పంచాయతీ పరిధి, పశ్చిమ ఖంధంపాడు గ్రామకంఠం, D. No. 257, విస్తీర్ణం 97 చదరపు గజాలు, అసెస్మెంట్ నం 195, ఇంటి నెం. 1-87 A. సరిహద్దుల లోపల, రాకపోకల మరియు ఇతర హక్కులతో కూడిన 97 చదరపు గజాల స్థలం గల ఆస్తి., తూర్పు: పారి జయరావు గారి ఇల్లు, పడమర: పారి నరసింహులు గారి ఇల్లు, ఉత్తరం: రాకపోకల దారి, దక్షిణం: సిమెంట్ రోడ్డు

(లోన్ ఎ/సి నెం.), 23660000354413, పైడిపోగు యర్రయ్య, పైడిపోగు సంపతమ్మ	4-డిసెంబర్-24 రూ. 5,09,838/- ర

వార్త

నీ తోటి మనుషులతో నీవే ఎక్కువ తెలివైనవాడిగా, ఎక్కువ చదువుకున్నవాడిగా ఎప్పుడూ వ్యవహరించకు.

- రోజర్

యుద్ధం తెచ్చిన కష్టాలు

పశ్చిమాసియాలో ముప్పిరిగొన్ని యుద్ధ పరిణామాలు యావత్ భారతదేశాన్నీ సంక్షోభంలోకి నెట్టివేశాయి. ఏదో పెట్రోలియం, గ్యాస్ ఉత్పత్తుల కొరత వలనే ఇలాంటి పరిస్థితులు ఏర్పడ్డాయంటే ఏలిన వారు అంగీకరించడం లేదు. అదృష్టం కొద్దీ హర్మూజ్ జలసంధి వద్ద ఇరాన్ సౌహార్ద్ర సహాయంతో ఎల్పీజీ నౌకలు 'జగ్‌వసంత్' 'ఫైన్ గ్యాస్' ఎల్పీజీ నౌకలు బయలు దేరాయి. మొన్నటికిమొన్న ఒక ఎల్పీజీ మంగుళూరు పోర్టుకు వచ్చిందన్న సమాచారం కేంద్రప్రభుత్వంవెల్లడించగానే భారత్‌లో ఏ రకమైన గ్యాస్ ఉత్పత్తుల కొరత ఉండబోదని జనులంతా ఎగిరి గంతేశారు. తాత్కాలికంగా అమెరికా యుద్ధ విరమణ సంకేతాలు పంపడంతో మరింత కేరింతలు కొట్టారు. నేడోరేపో రోడ్డు పక్క హోటళ్లు తెరుస్తారని, ఇకపై 'గ్యాస్' సిలిండర్ అదనపు వసూళ్లు నిలిచిపోతాయని సంబరపడిన వారికీ చేదు అనుభవం ఎదురైంది. ఎక్కడ్నించి ఏవిధమైన నౌకలు ఏ రకమైన పెట్రోలియం ఉత్పత్తులు తెచ్చినా భారత్‌లోని వంటగ్యాస్ సంక్షోభం ముగిసిపోయినట్లన్న నమ్మకం కుదరడం లేదు. మొన్న ఫిబ్రవరి 28 కన్నా ముందు పరిస్థితులు చూడగలమన్న ఆశ కూడా లేదు. యుద్ధం ప్రారంభం కాగానే ప్రభుత్వమే గ్యాస్ సిలిండర్ల ధర పెంచేసింది. ఆతర్వాత క్రూడాయిల్ ధరలను ఇరాన్ పెంచేసింది. పైగా ఇప్పుడు 'హర్మూజ్' పన్నులు కూడా జతయితే తడిసి మోపెడవుతాయి. ట్రంప్ చెప్పారని రష్యా వద్ద చమురు కొనుగోలు ఆపేసిన భారతదేశం మళ్లీ ఆయన అనుమతితోనేచమురు ఉత్పత్తులను రష్యా నుంచి కొనుగోలు చేస్తోంది. ఒకసారి తమ ఉత్పత్తులు కాదని వెళ్లిపోయి మళ్లీ ఆశ్రయించిన భారత్‌కు చమురు ధరలో రాయితీ లేకుండాపోయింది. దేశంలో ఇంధనకొరత లేదని ఎవరెన్ని చెప్పినా మంగళవారం రాజ్యసభలో మోడీప్రసంగం విన్న ప్రజలు పెట్రోలియం ఉత్పత్తుల కొరత రానున్నదనే భయంతోపెట్రోలు బంకులను చుట్టుముట్టేశారు. ఆరేళ్ల నాటి కోవిడ్‌ప్రస్తావనలు, లాక్ డౌన్ లాంటి పరిస్థితులను ఏకరువు పెట్టడంతో ప్రజల్లో ముఖ్యంగా వాహనదారుల్లో భయాందోళనలు రేకెత్తాయి. ముందు జాగ్రత్తగా పెట్రోల్ కోసం దేశవ్యాప్తంగా విని యోగదారులు పెట్రోలు బంకులకు చేరిపోయారు. మంగళవారం రాత్రి నుంచి పెట్రోలుబంకుల్లో వాహనాల బారులే బారులు. ట్యాంక్ నిండుగా పెట్రోల్, డీసెల్ కొట్టించుకుంటున్నారు. కమర్షియల్ సిలిండర్లపై ఆంక్షల నిర్ణయం సామాన్య ప్రజానీకానికి అందే ఆహార పదార్థాలపై క్యాంటీన్, హాస్టల్ యాజమానులు గ్యాస్ పన్ను చార్జీలు వేసే పరిస్థితి తెచ్చిపెట్టింది. కేవలం ప్రధాని నోటి వెంటవచ్చిన ఒక మాటతో జనం పెట్రోలు బంకు ల్లోకి వాహనాలతో వెళ్లిబారులు తీరారంటే కాస్త ఇబ్బంది గానే ఉంది. వాస్తవాల నెవరూ కాదనలేని పరిస్థితి ఉంది. పెట్రోలియం ఉత్ప త్తుల నియంత్రణ విషయం లో కేంద్రం తత్తరపడుతోంది. 'లాక్‌డౌన్'మాట విన్నంతనే వినియోగదారుల ఆలోచనల్లోఎంతోమార్పు. అటూ ఇటూ పరుగులు తీస్తున్నారు. ఎక్కడో ఏదో సమాచారం అంతరం ఉందన్న మాట. ఏమీలేకుంటే గ్యాస్ సిలిండర్ బుకింగ్ రూల్స్‌ను ఆయిల్ కంపెనీలు తరచు ఎందుకు మార్చేస్తున్నట్లు?జనంలో ఇదే సందేహం వెల్లువెత్తుతోంది. వంటగ్యాస్ సిలిండర్ రీఫిల్ బుకింగ్ అంతరాలలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఒకపక్కన పెట్రోలు, గ్యాస్‌కు కొరత లేదంటూనే ఒపక్క హెచ్చరికలు, మరో పక్క సముదాయింపులు వింటున్నాం. సరఫరా సజావుగా సాగాల్సిన సమయంలో ఎలాంటిప్రయోగాలు సమ్మ తం కావు. కొత్తగా డబుల్ సిలిండర్ ఉన్న వారికి 35 రోజుల తర్వాతనే రీఫిల్ బుకింగ్, ఉజ్వల కనెక్షన్ ఉన్న వారికి 45 రోజుల తర్వాత బుకింగ్, సింగిల్ సిలిండర్ ఉన్న వారికి మాత్రమే 25రోజులకే బుకింగ్. ఈ గడువు తేదీలు తప్పనిసరిగా పాటించేందుకు ప్రభుత్వ సలహాతో ఆయిల్ కంపెనీలు వినియోగదారుని నెత్తిన 'బండ' లేస్తున్నారు. పెట్రోల్ బంకులకు ఇన్నాళ్లు పెట్రోల్, డిజెల్‌ల ముందస్తు సప్లయి చేసే చమురు కంపెనీలు తాజాగా సరుకును 'క్యాస్ అండ్ క్యారీ'పద్ధతిన తీసుకోవాలని ఆయిల్ కంపెనీలు చెప్పడంతో కొన్ని పెట్రోలు బంకులు సరకు తెప్పించకుండా 'నోస్టాక్' బోర్డులు పెడ్తు న్నాయన్న ఆరోపణలు న్నాయి. ఇలాంటి అవకత వకల విధానాలను, వ్యాపార సరళిని సరిచేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంది. కాగా సంక్షోభ సమయంలో సంక్లిష్ట నిర్ణయాలు తీసుకోవడం జనంలో గందరగళ పరిస్థితులు ఏర్పడతాయని ప్రభుత్వాలు గుర్తించాలి. కానీ జరగాల్సిన నష్టం జరిగిపోయింది. వాస్తవాలు ఎలాఉన్నా వదంతులు, పుకార్లు నమ్మవద్దంటూ జనంలో మానసిక స్థైర్యం కలిగించేందుకు దేశీయ ఆయిల్ కంపెనీలు ధైర్యవచనాలు పలుకుతున్నాయి. క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులతో పోలిస్తే పెట్రోలియం ఉత్పత్తుల సరఫరాలో ఏదో తెలియని గందరగోళంమొదలైంది. ఎన్నో పొదుపు చర్యలు ప్రత్యామ్నాయ కార్యాచరణలు తీసుకుంటున్నామన్న కేంద్ర ప్రకటనల్లో స్పష్టత కొరవడిందేమోనన్న అభిప్రాయం కలుగుతోంది. ఇరాన్ సంక్షోభం కారణంగా ప్రపంచవ్యాప్తంగా దీర్ఘకాలిక ప్రభావం ఉండగలదని ప్రధాని అంచనా వేస్తూనే ప్రజల్ని ముందు చూపుతో భవిష్యత్ ఇంధన వినియోగ పొదుపు పాటించాలని అప్రమత్తం చేయడం స్వాగతించదగినదే. గ్యాస్‌సహ ఇతర పెట్రోలియం ఉత్పత్తుల బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలపై, అన్నిటికీ ప్రత్యామ్నాయ కనుగొన్నట్లు కేంద్రం చెబుతు న్నా ఎక్కడా సాధారణ పరిస్థితులకు చేరుకోలేకపోవడం విచారకరమే. పశ్చిమాసియాలో యుద్ధం వల్ల ఎదురయ్యే ఇంధన సంక్షోభాన్ని తట్టుకునేందుకు ధీటుగా ఉండాలన్నదే ప్రధాని ఉవాచ.

తమ తప్పులను కప్పిపుచ్చుకోవాలని ప్రయత్నించే వారే ఇతరులలో తప్పులను ఎత్తి చూపుతారు.



ఒవిడ్

దూరంగా ఏముందో ఆలోచన చేయనివారికి, సమీపంలోనే ప్రమాదం కాచుకుని ఉంటుంది.

హెచ్.లాంగ్‌ఫెలో

ప్రజావాక్కు

మూగజీవాలపట్ల దయ చూపండి

వేసవికాలం ప్రారంభం కావడంతోనే సూర్యుడు తీవ్రంగా మండిపోతున్నాడు. ఇంకా ముందున్న మూడు నెలలు మరింత తీవ్రమైన ఎండలతో ఉండబోతున్నాయి. ఈ మండుతున్న వేసవిలో మనుషులకు ఆకలి వేస్తే ఆహారం తింటారు, దాహంవేస్తే నీళ్లుతాగి దప్పిక తీర్చుకుంటారు. కానీ మనతోపాటుఈభూమిపై జీవిస్తున్న మూగజీవాలకు మాత్రం అలాంటి సౌకర్యాలుండవు. వేసవికాలంలో పక్షులు, మిగతా ఎన్నో మూగజీవాలు ఆహారం కోసం, చుక్క నీటి కోసం ఎండలో ఎక్కడెక్కడో తిరుగుతూ ఉంటాయి. మనకు చిన్న సహాయం అనిపించినది వాటి ప్రాణాలను కాపాడే గొప్ప సహాయం అవుతుంది. ప్రతి ఒక్కరూ కొద్దిగా సహృదయంతో ఆలోచిస్తే చాలా సులభంగా వాటికి సహాయం చేయవచ్చు. మీఇంటి డాబాపై అయినా, బాల్కనీలో అయినా, ఇంటి కాంపౌండ్‌గోడపైన, మీ కాంపౌండ్ బయట అయినా, లేదా మీ కాలనీలోని ఫుట్‌పాత్‌లపైనా ఒక చిన్న పాత్రలో నీళ్లు ఉంచండి.

- వై. సంజీవ కుమార్, హైదరాబాద్

పాజిటివ్‌గా ఆలోచించాలి

విద్యార్థి పరీక్షలో పాస్ అయినా వ్యాపారికి వ్యాపారంలో లాభంవచ్చినా నిరుద్యోగికి మంచిఉద్యోగం దొరికినా ఎన్నికల్లో ఏదైనా రాజకీయ పార్టీ గెలిచినా ఎంతో ఆనందిస్తారు. స్నేహితులని, చుట్టాలని ఇరుగుపొరుగు వారిని కలిసి వీరితో తమఆనందాన్ని పంచుకుంటారు. వ్యతిరేకంగాజరిగితే తీవ్రనిరాశకు గురవుతారు. సర్వం కోల్పోయినట్లు బాధపడుతుంటారు. అలాగే ఆటలో క్రీడాకారులు విజేతగా నిలిచినా ఇలానే ఉంటుంది. కొందరు బాధను తట్టుకోలేక కళ్లనీళ్లు పెట్టేసుకుంటారు. మైదానంలోనే వలవల ఏడ్చేస్తారు. అయితే ఇలా ఎవరూ ప్రవర్తించకూడదు. మనిషి జీవితం అంటేనే సుఖదుఃఖాలు.

- కె.వి. రమణ, హైదరాబాద్

పండ్ల సాగును పెంచాలి

రైతుబంధు లేదా భరోసాతో తెలంగాణలోని వేలాది ఎకరాల బీడు భూమి సాగులోకి వచ్చింది. అయితే కేంద్రం తెస్తున్న వీబీజీరాంజీ స్కీంలో ఆస్తుల సృష్టికి అత్యధిక ప్రాధాన్యంఇస్తున్నారు. తెలంగాణ లాంటి రాష్ట్రాలు ఏ పనుల వైపు ఎక్కువ దృష్టి పెట్టాలి అంటే పండ్ల సాగు వైపు దృష్టి పెట్టాలి. దీంతోఉపాధి స్థిరీకరణ జరుతుంది.

- భారత అవినాష్, జనగామ

మంచినీరే ఔషధం

శుభ్రమైన త్రాగునీరు వాడకం మన ఆరోగ్య పరిరక్షణకు ఒక ఆయుధం వంటిది. చక్కటి శరీర సౌష్టవానికి, మన శరీరం జబ్బులు దరిచేరకుండా ఉండటానికిఉచితమైన మెడిసిన్ ఏదైనా ఉందంటే అది ఒక్క శుద్ధిచేసిన నీరు మాత్రమే. వేకువజామున రెండుమూడుగ్లాసుల గోరువెచ్చని నీరు సేవించమంటే చాలు మనలో అంతవరకు ఆవహించి వున్న నిసత్తువ తొలిగిపోయి రోజంతా మన శరీరంఎనలేని ఉత్సహాన్ని సంతరించుకుంటుంది అనే మాట సత్యదూరం కాదు. ముఖ్యంగా రాబోతున్నమండువేసవిలో తగినంతసముపాళ్లలో స్వచ్ఛమైన నీరు సేవించడం మూలాన మన బాడీ డీహైడ్రేషన్ బారిన పడకుండా అత్యంత సురక్షి తంగా ఉంటుంది. అందుకనే ప్రజ లందరూ స్వచ్ఛమైన నీరును సేవిస్తూ మంచి ఆరోగ్యవంతు లుగా జీవించాలనే ఏకైక లక్ష్యంతో మన రాష్ట్ర ప్రభుత్వం వారు అనేక ప్రాంతాల్లో, పట్టణాల్లో, పల్లెల్లో ఉచిత బోర్లు వేస్తూ ప్రజలందరిలో జల కళ తీసుకువచ్చేలా అవిరళ కృషి సల్పుతున్నది.

- బుర్గన మధుసూదనరెడ్డి, నంద్యాల జిల్లా

రాజకీయ రిజర్వేషన్లు

ప్రజాస్వామ్య భారత దేశంలో పార్లమెంట్ స్థానాలు, అసెంబ్లీ స్థానాల సంఖ్య 2029 ఎన్నికల వరకు పెంచే అవకాశం వుంది. కనుక ఎస్సి, ఎస్టీ,బిసి, నియోజకవర్గం రిజర్వేషన్‌తో పాటుగా వికలాంగులకు కూడా ప్రజాస్వామ్యంలో ప్రజాప్రతినిధులు అయ్యో అవకాశం కలిపించాలి. అందుకోసం రాష్ట్రంలో ఓటు హక్కు కలిగిన వికలాంగుల వివరాలు సేకరించి పంచాయతీ నుండి పార్లమెంట్ వరకు వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కలిపించాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

ప్రతి నీటి బొట్టును పొదుపుగా వాడుకోవాలి

వేసవికాలం ప్రారంభమౌతున్న నేపథ్యంలో భవిష్యత్తు కాలంలో ఎండల తీవ్రత ఉండే అవకాశం ఉంది. కావునా ప్రతి చుక్కనీటి బొట్టును చూసి వాడుకోవాలి. లేదంటే గతంలో నీటి ఎద్దడికి ఎంత ఇబ్బంది పడ్డామో మన అందరం చూసి అనుభవించిన సమస్యనే. సాధారణంగా ఈ సంవత్సరం వర్షాలు, చల్లి, ఎక్కువగానే ఉన్నందున ఎండలు కూడా ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. జీవరాసులన్నింటికీ జలం అవసరమే కావునా ప్రభుత్వాలు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచిస్తున్న ప్రతి ఇంటికి మాత్రం ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది.

- మిద్దె సురేష్, నాగర్ కర్నూలు జిల్లా

గమనిక: ఎడిటోరియల్ పేజీలో ప్రచురితమయ్యే వ్యాసాలలోని అంశాలు, విశ్లేషణలు వ్యాసకర్త సొంత అభిప్రాయాలు. వాటితో పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. -ఎడిటర్

మీ వ్యాసం ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు
మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్
(e-mail: editpage@vaartha.com)

అహింసే మానవాళికి శ్రీరామరక్ష

ప్రపంచ శాంతి కోసం ఆయుధ పోటీని తగ్గించి, పిల్లలకు శాంతి, అహింస విలువల గొప్ప తనాన్ని నేర్పాలి. అంతర్జాతీయ దేశాలు కలిసి మెలసి సమస్యలను పరిష్కరించుకోవాలి. భవిష్యత్తులో గాంధీయ వాదం పునరుజ్జీవనం సాగించి, ప్రపంచం మళ్లీ గాంధీ మార్గాన్ని అనుసరించాలి. అందులో భారతదేశం (నాయకత్వం) విశ్వగురు"గా ఎదగాలంటే గాంధీయవాదాన్ని అమలు చేయాలి. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ప్రపంచం ఒక కీలక మలుపులో ఉంది. ఈ దశలో హింస, అణు ఆయుధాల పోటీలు మానవాళిని నాశనం దిశగా తీసుకెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో గాంధీయవాదం మాత్రమే శాశ్వత పరిష్కారం కాగలదు. మహాత్మాగాంధీ చెప్పినట్లు 'అహింసే మానవాళిని రక్షించగల ఏకైక మార్గం'అనే సత్యాన్ని భారతదేశం తన చరిత్రను గుర్తుచేసుకుని గాంధీ మార్గంలో నడిస్తే ప్రపంచానికి శాంతి దూతగా మారగలదు.

డా. ఎ. భాగ్యరాజ్

ప్రపంచం ప్రస్తుతం తీవ్రమైన అశాంతి దశలో ఉంది. రష్యా ఉక్రెయిన్ యుద్ధం, ఇజ్రాయిల్, అమెరికా – ఇరాన్ యుద్ధం, ఇజ్రాయిల్ పాలస్తీనా మధ్య ఘర్షణలు, ఆసియా పసిఫిక్ ప్రాంతంలో ఉద్రిక్తతలు ఇవన్నీమూడో ప్రపంచయుద్ధం ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శాంతి, సహజీవనం, మానవతా విలువలు మరింత ముఖ్యంగా మారాయి. ఇలాంటి సమయంలో మనకు మార్గదర్శి ఎవరు అని ప్రశ్నవేసుకుంటే సమాధానం స్పష్టంగా ఉంది అదే మహాత్మా గాంధీ. గాంధీయవాదం అంటే కేవలం ఒక సిద్ధాంతం కాదు, అది ఒక జీవన విధానం, శాంతి మార్గం, మానవ సమాజానికి మార్గదర్శకం. 'అహింసా పరమో ధర్మః' అనే భావనను ప్రపంచానికి పరిచయం చేసిన గాంధీ యుద్ధాలకు ప్రత్యామ్నాయంగా అహింసను నిలబెట్టాడు. ప్రస్తుత ప్రపంచ రాజకీయాలు మూడు ప్రధాన సమూహ దేశాల చుట్టూ అశాంతి దిశగా తిరుగుతున్నాయి. ఒకటి అమెరికా ఆధ్వర్యంలోని పాశ్చాత్య దేశాలు, రెండు రష్యా చైనా బ్లాక్, మూడు అభివృద్ధి చెందుతున్న దేశాలు. ఈ విభజన వల్ల ప్రపంచం మళ్లీ శీతల యుద్ధ వాతావరణంలోకి వెళ్లినట్లు కనిపిస్తోంది. రష్యా ఉక్రెయిన్, ఇజ్రాయెల్ పాలస్తీనా, చైనా, తైవాన్ ఉద్రిక్తత, ఆఫ్రికాలో అంతర్గత యుద్ధాలు మొదలైనవి. ఈ పరిస్థితులలో ఇవి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను, ఆహార భద్రతను, శక్తి ప్రకృతి వనరులను తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇందులో ప్రస్తుతం మనం ఎదుర్కొంటున్న ప్రధానమైనవి పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరాలు. వీటివలన దేశంలో వస్తువుల ధరలకు రెక్కలు పెరిగాయి. యుద్ధ ప్రభావం వలన లక్షలాది మంది నిరాశ్రయులు, ప్రపంచంలో ఆర్థిక మాంద్యం, పేదరికం పెరుగుదల, అణు యుద్ధ భయం పెరిగాయి. ప్రస్తుత ఆధునిక సాంకేతిక ప్రపంచంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యుద్ధాలను మరింత ప్రమాదకరంగా మార్చుతోంది. టెక్నాలజీతో పాటు నైతిక విలువలు అవసరం. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రధాన సంఘర్షణలను ఆపడంలో ఐక్యరాజ్యసమితి విఫలమవుతోందనే భావన బలంగా వుంది. ఐక్యరాజ్యసమితి అత్యవసర మానవతా సహాయాన్ని అందిస్తున్నప్పటికీ, దాని ప్రధాన రాజకీయ, భద్రతా మండలి ప్రధాన ప్రపంచ శక్తుల ప్రయోజనాల వల్ల తరచుగా స్తంభించిపోతున్నాయి. ప్రస్తుత ప్రధాన సంఘర్షణలలో కీలక వైఫల్యాలలో రష్యా,ఉక్రెయిన్ యుద్ధం భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశమైన రష్యా దండయాత్రను ఖండిస్తూ లేదా జోక్యాన్ని ఆమోదిస్తూ చేసే ఏతీర్మానాలనైనా అడ్డుకోవడానికి తనవీటో అధికారాన్ని ఉపయోగిస్తున్నందున, ఐక్యరాజ్యసమితి మధ్యవర్తిత్వం వహించడంలో లేదా నేరుగా జోక్యం చేసుకోవడంలోవిఫలమైంది. ఇజ్రాయెల్ గాజా సంఘర్షణ, ఇజ్రాయిల్, అమెరికా ఇరాన్ యుద్ధం వలన తక్షణ కాల్పుల విరమణకు పిలుపునిస్తూ సర్వసభ్య సమావేశం పలు తీర్మానాలు చేసినప్పటికీ, ఐక్యరాజ్యసమితిలో తరచుగా ప్రతిష్టంభనను ఎదుర్కొంది. ఇజ్రాయెల్‌ను రక్షించడానికి అమెరికా తన వీటోను పలు

మార్లు ఉపయోగించుతున్నాయి. శాంతి ప్రయత్నాలలో లోపం, చిత్తశుద్ధి లేకుండాపోతోంది. మోడీ ట్రంప్కు అనుగుణంగా ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా గ్లోబల్ సౌత్ నాయకత్వాన్ని, భారతదేశ వ్యూహాత్మక స్వయం ప్రతిపత్తిని, విదేశాంగ విధానాన్ని కోల్పోయారు. భారతదేశ విధానాలను మోడీ ట్రంప్‌కి తనఖా పెట్టి బానిసగా మార్చేశారు. మనదేశం అమెరికా అనుమతిస్తేనే ముప్పై రోజులకు రష్యా దగ్గర ఇంధనం కొనుగోలుచేసే పరిస్థితి ఉందంటే మన విదేశాంగ విధానం మన ప్రభుత్వ విధానం ఎలా వుందో తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో మధ్యవర్తిత్వంవహించే గౌరవం కోల్పయింది. పెట్రోల్, గ్యాస్ రాబోవు కాలంలో కొరత రాబోతోందని మోడీ మాటల్లోనే తెలుస్తోంది. కరోనా కాలం నాటి లాక్‌డౌన్‌ను ఎదుర్కోబోతున్నామని మన ప్రధానే పార్లమెంట్లో చెబుతున్నారంటే ఎక్కడో జరిగే యుద్ధ ప్రభావం ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూడబోతున్నాం. మహాత్మా గాంధీ ప్రతిపాదించిన అహింస, సత్యం, సత్యాగ్రహం, స్వదేశీ, బాధ్యతవహించడం మొదలైన సూత్రాలు ప్రధానమైనవి. అహింస అంటే బలహీనత కాదు, అది అత్యంత శక్తివంతమైన ఆయుధం. గాంధీ ఆచరించి చూపించిన విధంగా అహింస ద్వారా కూడా పెద్ద మార్పులు సాధించవచ్చు. సత్యాగ్రహం అంటే నిజం కోసం శాంతియుతంగా పోరాడటం. ఇది యుద్ధాలకు పూర్తి విరుద్ధమైన మార్గం. గాంధీయవాదం ప్రస్తుత ప్రపంచానికి అవసరం. ఎందుకంటే ప్రస్తుతం అణు ఆయుధాలు ప్రపంచాన్ని నాశనం చేసే స్థాయికి చేరుకున్నాయి. ఒక చిన్న పొరపాటు కూడా మానవ జాతిని ప్రమాదంలో పడేస్తుంది. ప్రపంచ దేశాలు సమస్యలను చర్చల ద్వారా కాకుండా యుద్ధాల ద్వారా పరిష్కరించుకోవాలని చూస్తున్నాయి. ఇది ఈ భూమండలానికే ప్రమాదకరం. గాంధీయవాదం పరిష్కారం అంటే శాంతి చర్చలు,మధ్యవర్తిత్వం, మానవతా దృక్పథం. జవహర్లాల్ నెహ్రూ ప్రవేశపెట్టిన అలీన విధానం ప్రపంచానికి ఒక నమూనా. అదే పంచశీల సిద్ధాంతం, పరస్పర గౌరవం, పరస్పర అహింస. ఇతర దేశాల అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోకుండా ఉండడం వంటివి ప్రధానమైనవి. ఐక్యరాజ్యసమితిలో భారత్ శాంతి దళాలలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. భారత్ యుద్ధాలలో ప్రత్యక్షంగా పాల్గొనకుండా, శాంతి చర్చలకు మధ్యవర్తి పాత్ర వహించే వేదికగా నిలవాలి. అంతర్జాతీయ వేదికలపై అహింసా సందేశాన్ని, శాంతి దౌత్యంను విస్తరించాలి. అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారత్ 'గ్లోబల్ సౌత్'కు నాయకత్వం వహించాలి. కొంతమంది గాంధీయవాదం ప్రస్తుత కాలానికి సరిపోదని పరిహాసం చేస్తుంటారు, కానీ వాస్తవంలో దక్షిణాఫ్రికాలో నెల్సన్ మండేలా, అమెరికా సివిల్ రైట్స్‌లో మార్టిన్ లూథర్ కింగ్ ఉద్యమాలు గాంధీ సిద్ధాంతాలనే అనుసరించి విజయం సాధించారు. ప్రపంచ శాంతి కోసం ఆయుధ పోటీని తగ్గించి, పిల్లలకు శాంతి, అహింస విలువల గొప్ప తనాన్ని నేర్పాలి. అంతర్జాతీయ దేశాలు కలిసి మెలసి సమ స్యలను పరిష్కరించుకోవాలి. భవిష్యత్తులో గాంధీయ వాదం పునరుజ్జీవనం సాగించి, ప్రపంచం మళ్లీ గాంధీ మార్గాన్ని అనుసరించాలి. అందులో భారతదేశం (నాయకత్వం) విశ్వగురుగా ఎదగాలంటే గాంధీయవాదాన్ని అమలు చేయాలి. ప్రస్తుత యుద్ధ పరిస్థితుల్లో ప్రపంచం ఒక కీలక మలుపులో ఉంది. ఈ దశలో హింస,అణు ఆయు ధాల పోటీలు మానవాళిని నాశనం దిశగా తీసుకెళ్తున్నాయి. ఈ నేపథ్యంలో గాంధీయవాదం మాత్రమే శాశ్వత పరిష్కారం కాగలదు. మహాత్మాగాంధీ చెప్పినట్లు 'అహింసే మానవాళిని రక్షించగల ఏకైక మార్గం'అనే సత్యాన్ని భారతదేశం తన చరిత్ర ను గుర్తుచేసుకుని గాంధీ మార్గంలో నడిస్తే ప్రపంచానికి శాంతి దూతగా మారగలదు. ●

యువత భవిష్యతుకు హుక్కా పొగల ముప్పు

ముద్దం నరసింహస్వామి

హైదరాబాద్ నగరంలో ఇటీవల హుక్కా సెంటర్లపై పోలీసులు వరుసగా నిర్వహిస్తున్న దాడులు ఒక ముఖ్యమైన సామాజిక సమస్యను మళ్లీ ముందుకు తీసుకొచ్చాయి. కేఫ్‌ల పేరుతో,వినోద కేంద్రాల పేరుతో యువతను ఆకర్షిస్తూ నడుస్తున్న ఈ అక్రమ హుక్కా కేంద్రాలు కేవలం చట్ట విరుద్ధ కార్యకలాపాలకే పరిమితం కాకుండా, యువత ఆరోగ్యం, కుటుంబ వ్యవస్థ, నగర సంస్కృతిపై కూడా తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గత వారం రోజులుగా హైదరాబాద్ నగరంలోని ఎల్బీనగర్, నాగోల్ ప్రాంతాల్లో జరిగిన వరుస దాడులు ఈ సమస్య ఎంత విస్తృతంగా ఉందో స్పష్టంగా తెలియజేస్తున్నాయి. ముఖ్యంగా కేఫ్ సంస్కృతి పేరుతో యువతను ఆకర్షిస్తూ హుక్కా వినియోగాన్ని సాధారణంగా మార్చే ప్రయత్నం జరుగుతోంది. హుక్కా అంటే కేవలం ఒక వినోద సాధనం అన్న భావనను వ్యాపింపజేస్తూ, ఆరోగ్యపరమైన ప్రమాదాలను దాచిపెడుతున్నారు. అయితే వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం హుక్కా పొగ తాగడం సాధారణ సిగరెట్ కంటే మరింత ప్రమాదకరమని ఇప్పటికే అనేక పరిశోధనలు వెల్లడించాయి. ఒక గంట పాటు హుక్కా తాగడం అంటే దాదాపు వంద సిగరెట్లు తాగినంత ప్రమాదం ఉందని కూడా చెబుతున్నారు. అయినప్పటికీ యువతలో దీనిపై సరైన అవగాహన లేకపోవడం ఆందోళన కలిగించే విషయం. ఇటీవల పోలీసులు నిర్వహించిన దాడుల్లో డజన్ల కొద్ది హుక్కా పాట్స్, ఫ్లేవర్డ్ టొబాకో, వాహనాలు, మొబైల్స్ స్వాధీనం చేసుకోవడం ఈ అక్రమ వ్యాపారం ఎంత పెద్ద స్థాయిలో నడుస్తోందో సూచిస్తోంది. ముఖ్యంగా విద్యార్థులు, యువ ఉద్యోగులు ఈ కేంద్రాలకు ఎక్కువగా ఆకర్షితులు కావడం సమాజానికి ఒక హెచ్చరికగా భావించాలి. ఒకవైపు చదువు, ఉద్యోగ భవిష్యత్తు ముందుకు సాగాల్సిన వయస్సులో ఇలాంటి అలవాట్లు వారి జీవితాన్ని దారి తప్పించే ప్రమాదం ఉంది. ఇక్కడ మరో ముఖ్యమైన అంశం ఏమిటంటే చట్టాలను ఉల్లంఘిస్తూ ఇలాంటి కేంద్రాలు నగరంలో ఎలా కొనసాగుతున్నాయన్న ప్రశ్న. హుక్కా సెంటర్లు నడపడానికి అనుమతులు

లేకపోయినా, కొన్ని కేఫ్‌లు పేరుకు మాత్రమే కాఫీ షాపులుగా నమోదు చేసుకుని లోపల అక్రమంగా హుక్కా సేవలను అందించడం గమనించదగ్గ విషయం. ఇది కేవలం యజమానుల బాధ్యత మాత్రమే కాదు, స్థానిక పర్యవేక్షణ వ్యవస్థల లోపాన్ని కూడా సూచిస్తుంది. ఒకసారి దాడి చేసి మూసివేయడం మాత్రమే సరిపోదు. దీర్ఘకాలిక పర్యవేక్షణ అవసరం. అలాగే ఈ సమస్యను కేవలం పోలీస్ చర్యలతో మాత్రమే నియంత్రించడం సాధ్యంకాదు. కుటుంబాలు, విద్యాసంస్థలు, సమాజ సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై మరింత శ్రద్ధ చూపాలి. వారు ఎక్కడికి వెళ్తున్నారు? ఎవరితో కలుస్తున్నారు? అనే విషయాల్లో కనీస అవగాహన ఉండాలి. అదే సమయంలో విద్యాసంస్థలు కూడా విద్యార్థులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. ఇంకా ఒక ముఖ్యమైన అంశం. సోషల్ మీడియా ప్రభావం. సినిమాలు, వెబ్ సిరీస్‌లు, సోషల్ మీడియా రీల్స్‌లో హుక్కా వినియోగాన్ని ఒక ఫ్యాషన్‌గా చూపించడం యువతను ప్రభావితం చేస్తోంది. ఇది ఒక స్టేటస్ సింబల్ అన్న భావన పెంచుతోంది. ఈ భావనను మార్చడానికి ప్రభుత్వ సంస్థలు అవగాహన ప్రచార కార్యక్రమాలు చేపట్టాలి. ఆరోగ్యపరమైన ప్రమాదాలను స్పష్టంగా ప్రజలకు తెలియజేయాలి. ప్రభుత్వం కూడా ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాల్సిన అవసరంఉంది. అక్రమహుక్కా కేంద్రాలపై కేవలం అప్పుడప్పుడు దాడులు చేయడం కాకుండా, ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలి. అనుమతి లేకుండా హుక్కా సేవలు అందిస్తున్న కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే ఫ్లేవర్డ్ టొబాకో విక్రయాలపై నియంత్రణను మరింత కట్టుదిట్టం చేయాలి. ఇటీవల జరిగిన దాడుల్లో 80 మందికి పైగా అరెస్టులు జరగడం ఒక సానుకూల సంకేతమే అయినప్పటికీ, ఇది సమస్య పరిమాణాన్ని కూడా తెలియజేస్తోంది. ఒక్క ప్రాంతంలోనే ఇంత పెద్ద సంఖ్యలో యువత హుక్కా కేంద్రాల్లో పట్టుబడటం సమాజం ఆలోచ

గుంటూరు వార్త

ఘనంగా ఎమ్మెల్యే ధూళిపాళ్ల కుమార్తె వివాహ వేడుక

-హాజరైన ఉభయ తెలుగు రాష్ట్రాల సీఎంలు - ఘనస్వాగతం పలికిన జిల్లా అధికారులు

గుంటూరు మార్చి 25,ప్రభాతవార్త ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహ వేడుక గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డులో వున్న శ్రీ కన్వెన్షన్‌లో అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేష్, జిల్లా ఇంచార్జి మంత్రి కందుల దుర్గేష్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రముఖులు, పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులు నాగసాయి వైదీప్తి, కెవిన్ రామ్ లకు పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన దంపతులు నిండు నూరేళ్లూ అన్యోన్యంగా వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ప్రముఖుల రాకతో

గుంటూరు నగరంలో పోలీసులు హై అలెర్ట్ ప్రకటించారు. అతిథులకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జేసీ ఆసుతోష్ శ్రీ వాస్తవ,నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, తదితరులు ఘన స్వాగతం పలికారు.

నృసింహుని హుండీ ఆదాయం రూ.43,90,520లు

మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త

మంగళగిరి నగరంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎగువ, దిగువ సన్నిధులతోపాటు శ్రీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కు భక్తులచే సమర్పించబడిన కానుకలు ,మొక్కుబడుల కు

సంబంధించి రూ.43,90,520 ల హుండీ ఆదాయం సమకూరినట్లు దేవస్థాన సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి కోగంటి సునీల్ కుమార్ తెలిపారు. బుధవారం నృసింహుని దేవస్థానం దిగువ సన్నిధిలో హుండీల ఆదాయం లెక్కింపు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఎగువ సన్నిధిలోని శ్రీపానకాల స్వామివారికి రూ. 16,74,302 లు, దిగువ సన్నిధిలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి రూ.26,06,239 లు, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి రూ. 79, 682 లు, అన్నదానం కు రూ. 30,297ల ఆదాయం సమకూరినట్లు తెలిపారు. గతంలో హుండీలకు రూ.38,70,176 ల ఆదాయం సమకూరగా గతం కంటే ప్రస్తుతం రూ.5,20, 344 లు అధిక ఆదాయం వచ్చినట్లు తెలిపారు. హుండీ ఆదాయ లెక్కింపు కార్యక్రమాన్ని వైకుంఠపురం శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి వి. అనుపమ పర్యవేక్షించారు.

ఉగాది పురస్కారం వర్సిటీకి గర్వకారణం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి25, ప్రభాతవార్త: ఉగాది పురస్కారం అందుకోవడం వర్సిటీకి గర్వకారణమని ఏఎన్‌యు మాజీ వీసి ఆచార్య పట్టేటి రాజశేఖర్ అన్నారు. ఈనెల 19వ తేదీన హైద్రాబాద్‌లో పద్మ

విభూషణ్ డాక్టర్ కె.చిరంజీవి చేతులనుంచి 2026 ఉగాది పురస్కారం అందుకున్న రాజశేఖర్‌ను ఇంగ్లీష్ విభాగంలో సన్మానం జరిగింది. విభాగాధిపతి ఆచార్య బి.కరుణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాజశేఖర్ సేవలను కొనియాడారు. రాజశేఖర్ మాట్లాడుతూ ఈ పురస్కారం తన విద్యా ప్రయఆణ:లో మైలురాయిగా భావిస్తున్నానన్నారు. వీసిగా తన పదవీకాలంలో యూనివర్సిటీ అభివృద్ధికి చేసిన కృషికి ఇది గుర్తింపు అన్నారు. చిరంజీవి చేతుల నుంచి పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆచార్య బి.కరుణ మాట్లాడుతూ ప్రతిష్టాత్మక ర్యాంకులు, గ్రేడులు, అవార్డులతో పాటు విద్యా, పరిశోధన రంగాలలో తనమార్కు పాలన అందించారని పేర్కొన్నారు. ఈ పురస్కారం ఇంగ్లీష్ విభాగానికి ఒక మణిహారం లాంటిదన్నారు. విభాగానికి, వర్సిటీకి మరెన్నో అవార్డులు, రివార్డులు రావాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటుచేసిన కేక్‌ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ఆచార్య జి.చెన్నారెడ్డి, డాక్టర్ ఇ.భవాని, డాక్టర్ మంజూష, డాక్టర్ నరసింహారావు, అనుబంద కళాశాలల అధ్యాపకులు, రాజశేఖర్ వద్ద పరిశోధనలు చేసిన అధ్యాపకులు డాక్టర్ గుమ్మడి సంపత్, డా. త్యాగరాజు, డా.నవీన్‌కుమార్, డా. బాలశౌరి, డా. కిరణ్‌కుమార్‌లు రాజశేఖర్‌ను అభినందించారు.

తెలుగు విభాగంలో జాతీయ సదస్సు ప్రారంభం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి25, ప్రభాతవార్త: ఏఎన్‌యులోని తెలుగు, ప్రాచ్య భాషా విభాగంలో తెలుగు- ఇతరభాషలు - కృత్రిమ మేధ ప్రభావం అనే అంశంపై రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారం ప్రారంభమైంది. సదస్సు డైరెక్టర్ ఆచార్య ఎన్.వి.కృష్ణారావు సదస్సు ఉద్దేశాలను వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీసి ఆచార్య కె.గంగాధరరావు మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక రంగంలో అవగాహన పెంచుకోవాలని, అలాగే మన సంస్కృతి సాంప్రదాయాలను కూడా మరువకూడదన్నారు. ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ఆర్ట్స్ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎల్.ఉదయకుమార్ మాట్లాడుతూ తెలుగు భాషలతో పాటు ఇతర భాషలు కూడా ఏఐ ద్వారా ప్రాచుర్యం పొందుతున్నాయన్నారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆచార్య ఎన్.ఈశ్వర్ రెడ్డి ఏఐ టెక్నాలజీ ఎంత వృద్ధిచెందినా విలువలు, మానవీయత అనేవి దిగజారకుండా ఉండాలన్నారు. కీలకప్రసంగికులుగా పాల్గొన్న కవి.రచయిత, విమర్శకులు డాక్టర్ భూపతిరాజు విశ్వేశ్వర శర్మ ఏఐని ఒక పరికరంగానే చూడాలన్నారు. ఏఐ మానవ సహజమేధకు సాటిరాదన్నారు. ఈ సదస్సులో విభాగం అధ్యాపకులు ఆచార్య పి.వరప్రసాదమూర్తి, ఆచార్య ఇ.మాధవి, అతిథి అధ్యాపకులు యశ్వంత్ రెడ్డి, పిల్లి వాసు, బలరాం, పవన్‌కుమార్, లలితాదేవి,విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

రామాలయం పునఃప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న మంత్రి లోకేష్

మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త: మంగళగిరి పట్టణం లోని కొప్పురావుకాలనీలో నూతనంగా రామాలయ పున:ప్రతిష్ట మహోత్సవంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పండితులు వేదమంత్రోచ్చారణల మధ్య హనుమత్ లక్ష్మణ సీతాసమేత రాముల వారి విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు, టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అనంతరం స్వామివార్లను దర్శించుకుని మంత్రి లోకేష్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయం పునర్ నిర్మాణానికి మంత్రి లోకేష్ రూ.5 లక్షల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం

మంత్రి అనగాని సత్యప్రసాద్

రేపల్లె, మార్చి 25, ప్రభాతవార్త: ప్రజాదర్బార్‌కు అందే ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.బుధవారం రేపల్లె తెదేపా కార్యాలయంలో జరిగిన ప్రజాదర్బార్‌లో ప్రజల నుంచి సమస్యలకు సంబంధించిన అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా దర్బార్‌కు విశేష స్పందన లభిస్తున్నదని చెప్పారు.ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జి.వి.నాగేశ్వరరావు,దొక్కు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లలో మెరుగైన వసతుల కల్పన పై దృష్టి సారించాలి

నగర కమిషనర్ కే మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, మార్చి 25, ప్రభాతవార్త : గుంటూరు నగర కార్పొరేషన్ పరిధిలోని అన్న క్యాంటీన్లలో మెరుగైన వసతుల కల్పనకు జిఎంసి ఇంజినీరింగ్ అధికారులు, అక్షయపాత్ర సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించాలని నగర కమిషనర్

కె.మయూర్ అశోక్ ఆదేశించారు. బుధవారం కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో అన్న క్యాంటీన్ సూపర్వైజర్లు, జిఎంసి నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ల నిర్వహణపట్ల అధిక శ్రద్ధ చూపుతుందని, వాటికి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. నగరంలోని 7 అన్న క్యాంటీన్లలో 3 రోజుల్లో మైనర్ రిపేరులు పూర్తి చేయాలని జిఎంసి ఇంజినీరింగ్ అధికారులను, క్యాంటీన్ల పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. క్యాంటీన్లలో ట్యాప్ లు, లైట్లు, సీలింగ్ మరమత్తులను ఎప్పటికప్పుడు చేపట్టాలని, అన్ని క్యాంటీన్లలో వర్షానికి, ఎండలకు ఇబ్బంది లేకుండా

షెడ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి తనకు నివేదిక పంపాలని ఎస్ఈని ఆదేశించారు. నోడల్ అధికారులు ప్రతి రోజు ఆహార సరఫరా సమయంలో క్యాంటీన్లకు వెళ్లి ప్రజలతో మాట్లాడి, ఏమైనా సమస్యలు గుర్తిస్తే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలన్నారు. క్యాంటీన్ కి వచ్చే ప్రతి ఒక్కరికీ ఆహారం అందేలా ఇండెంట్ తెప్పించుకోవాలని అక్షయపాత్ర సిబ్బందిని ఆదేశించారు.సమావేశంలో జిఎంసి సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఉపా సెల్ పిఓ సింహాచలం, అన్న క్యాంటీన్ జిల్లా కోఆర్డినేటర్ గోపాల్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

రికార్డులకు భద్రత కరవు

-ఇష్టానుసారంగా పడేసిన పత్రాలు

-చోద్యం చూస్తున్న అధికారులు

కారంపూడి, మార్చి 25 ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయంలో రికార్డులకు భద్రత కరవైంది. ఉపాధిహామీ పథకం, వెలుగు డిపార్ట్‌మెంట్లకు సంబంధించిన పత్రాలు రికార్డులు, ఎమ్ బుక్కులు చెల్లాచెదురుగా పడేశారు. గతంలో పనులు జరిగిన రికార్డులు భద్ర పరచవలసిన అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరి స్తున్నట్లు తెలుస్తుంది. పనులు అయిపోయినవిగా వాటితో ఏమి పని ఉందని, ఉపాధిహామీ, వెలుగు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులకు ప్రత్యేక గదులు ఉన్నప్పటికీ వాటిని ఆయా శాఖల అధికారులు తమ రికార్డులను భద్రపరచుకోవాల్సి ఉండగా తమకేమీ పట్టనట్లు తెలుస్తుంది. ఉన్నతాధికారులు కూడా తనిఖీలకు రాకపోవడంతో అధికారులు రికార్డులపై శ్రద్ధ చూపడం లేదు. గత 15 ఏళ్ల నాటి ఎం బుక్కులు ఉండటం విశేషం. ఉపాధిహామీ, వెలుగు శాఖల్లోని లావాదేవీలు, పనుల వివరాలు ఉన్నప్పటికీ బహిరంగంగా దర్శనమిస్తున్నాయి. వాటిని భద్రపరచడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది.

సిఎం సహాయ నిధి చెక్కు అందజేత

చిలకలూరిపేట, మార్చి 25, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని ప్రత్తిపాటి నివాసం నందు 37వ వార్డుకు చెందిన మేడూరి వెంకట కళ్యాణి కుటుంబసభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) చెక్కును ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పంపిణీ చేశారు. అనంతరం ప్రత్తిపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి సాయంతో పేదల ప్రాణాలు నిలబడుతున్నందుకు, వారి కుటుంబాల్లో సంతోషం వెల్లివిరుస్తున్నందుకు కూటమి ప్రభుత్వానికి ఎంతో సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కూటమి నాయకులు, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికిన కమిషనర్

గుంటూరు కార్పొరేషన్, మార్చి 25, ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం గుంటూరు నగరానికి కార్యక్రమంలో హాజరయ్యేందుకు రావడంతో గుంటూరు నగర కమిషనర్ కే మయూర్ అశోక్ మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్తె వివాహ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు నాయుడు గుంటూరుకు చేరుకున్నారు. ఈ సందర్భంగా హెలిపాడ్ వద్ద సీఎంను కలిసిన గుంటూరు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ స్వాగతం పలికారు.

శ్రీ సీతారామస్వామి కోవెలను సందర్శించిన మంత్రి లోకేష్

మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త : బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పాత మంగళగిరిలో కొలువై ఉన్న శ్రీ సీతారామస్వామి కోవెలను విద్య, ఐటీ

శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. ముందుగా ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు ఆలయ అధికారులు, స్థానిక టీడీపీ నాయకులు, ప్రజలు ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి లోకేష్ సీతారామస్వామి వార్లను దర్శించుకుని ఆశీర్వాచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పద్మశాలీ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీ దేవి, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

శావల్యాపురం,మార్చి25,ప్రభాతవార్త: శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26న మండలకేంద్రమైన శావల్యాపురం గ్రామంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తెలిపారు. శివశక్తి ఫౌండేషన్, శంకర కంటి నేత్రాలయం సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని పేర్కొన్నారు.

ఏపీ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శనకు నేపాల్ బృందం రాక

గుంటూరు మార్చి 25 ప్రభాతవార్త ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రైతు సాధికార సంస్థ అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక ఆంధ్ర ప్రదేశ్ ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపిసి ఎన్ ఎఫ్) విధానాలను అధ్యయనం చేసేందుకు నేపాల్ దేశానికి చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఈ నెల 27 నుండి 29 వరకు మూడు రోజుల పాటు గుంటూరు, ఏలూరు జిల్లాల్లో పర్యటించనుంది. ఈ పర్యటనలో భాగంగా మొదటి రోజు గుంటూరులోని రైతు సాధికార సంస్థ కార్యాలయంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ విజయ కుమార్ తో నేపాల్ బృందం సమావేశమవుతుంది. ప్రకృతి వ్యవసాయంలో కమ్యూనిటైజేషన్, ట్రాన్స్ ఫర్మేషన్, మార్కెటింగ్, హెల్త్, న్యూట్రిషన్ వంటి అంశాలపై ఆయా విభాగాల నిపుణులు బృందానికి అవగాహన కల్పిస్తారు. మధ్యాహ్నం అత్తోట గ్రామంలో 9 సూత్రాల అమలు, కమ్యూనిటి రిసోర్స్ పర్సన్స్ సభ్యులతో భేటీ , రైతు బాపయ్య విత్తన ఉత్పత్తి క్షేత్రాన్ని ఈ బృందం సందర్శించనుంది.రెండవ రోజు ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలంలోని గుండుగొలనుగుంట గ్రామంలో బృందం పర్యటిస్తుంది. ఇక్కడ బయో ఇన్పుట్ రిసోర్స్ సెంటర్ ను సందర్శించి బీజామృతం, ద్రవ జీవామృతం, అగ్ని అస్త్రం వంటి కాషాయాల తయారీని పరిశీలిస్తారు. అలాగే ఆయిల్ పామ్, కొబ్బరి తోటల్లో అంతర పంటలుగా మిశ్రమ వ్యవసాయం చేస్తున్న క్షేత్రాలను, ప్రసిద్ధి చెందిన ఏటీఎం మోడల్ సాగును బృందం సందర్శిస్తుంది.స్వయం సహాయక మహిళా సంఘాలు , రైతు శాస్త్రవేత్తలతో ప్రత్యేకంగా ముఖాముఖి నిర్వహించనున్నారు.చివరి రోజు గుంటూరు జిల్లా ఎరుకలపూడిలో జొన్న పంట క్లస్టర్లను, రైతు సేవా కేంద్రాలను సందర్శిస్తారు. ఆంధ్రప్రదేశ్‌లో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ నమూనాలను, క్షేత్రస్థాయిలో రైతుల జీవన ప్రమాణాల్లో వస్తున్న మార్పులను నేపాల్‌లో కూడా అమలు చేసే అవకాశాలను పరిశీలించడమే ఈ పర్యటన ప్రధాన ఉద్దేశ్యం.

కొత్తపుల్లారెడ్డి గూడెంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

వెల్దుర్తి, మార్చి 25 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్తపుల్లారెడ్డి గూడెం గ్రామంలో గురజాల డీఎస్పీ వెంకటరమణ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. పల్నాడు ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో గ్రామంలో అనుమానాస్పదంగా ఉన్న వాహనాలు, వ్యక్తులను పరిశీలించారు. మొత్తం 31 బైకులు, 9 గొడ్డళ్లు, 7 కత్తులు, 7 గడ్డపలుగులు స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 2 లీటర్ల నాటుసారా, మద్యం కేసును పోలీసులు సీజ్ చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరమణ మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడేందుకు ఇలాంటి కార్డెన్ సెర్చ్‌లు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామస్థులు పోలీసులకు సహకరించి, అనుమానాస్పద వ్యక్తుల గురించి సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పెద్దఎత్తున పాల్గొన్నారు.

శ్రీ సాక్షి భావనారాయణ స్వామి వారి దేవస్థానము
పొన్నూరు పట్టణం, గుంటూరు జిల్లా.

ఆర్.సి.నెం. 06/2026 సీల్డు టెండర్ కోరుకు ప్రకటన తేది: 25-03-2026

పై దేవస్థానములో ది.23-04-2026 నుండి ది. 05-05-2026 వరకు జరుగు బ్రహ్మోత్సవముల సందర్భముగా 1) దేవాలయమునకు, ప్రహరీ గోడలకకు రంగులు, సున్నము వేయుటకు, 2) ప్రత్యేక విద్యుత్ అలంకరణ చేయుటకు, 3) పూలు, పూలదండలు సప్లయి చేయుటకు, 4) పందిళ్ళు వేయుట, గ్రామోత్సవములు జరిపించు పనులు చేయుటకు, 5) వంటపాత్రలు, షామియానాలు బాడుగకు సప్లయి చేయుటకు, 6) బొంగులు, బాడుగు బాడుగపై సప్లయి చేయుటకు, 7) మైక్, స్టీరియో సిస్టమ్ ఏర్పాటు చేయుటకు, 8) పనివార్లకు, బ్రాహ్మణ సమారాధనకు భోజనములు ఏర్పాటు చేయుటకు, 9) దేవస్థానమునందు ఎర్జిజషన్ నడుపుకొనుటకు గాను సంబంధిత పనులలో అనుభవం గల వారి నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తిగల వారు టెండరు షిడ్యూలు కొనుగోలు చేసి ది.09-04-2026 ఉదయం 11.30ని.ల లోపుగా తమ సీల్డు టెండర్లు దేవాలయ కార్యాలయమందు దాఖలు చేయవలెను. అదే రోజు మధ్యాహ్నం గం.12-30 ని.లకు సీల్డు టెండర్లు తెరువబడును. ఇతర వివరములకు దేవస్థాన కార్యాలయము నందు సంప్రదించగలరు.

సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి, ఫోన్‌నెం. 9491000730

జ్ఞాన సమపార్జనకు సదస్సులు దోహదం : రిజిస్ట్రార్ సింహాచలం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి25, ప్రభాతవార్త: విద్యార్థులు, పరిశోధకుల మేధస్సు పెంపుకు, జ్ఞాన సమపార్జనకు సదస్సులు దోహదపడతాయని ఏఎన్‌యు రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం అన్నారు. 3రోజులుగా జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు ద్వారా పరిశోధకులు నేర్చుకున్న కొత్త విషయాలను అధ్యయనం చేయాలని సూచించారు. ఇందుకు ఏఐ టెక్నాలజీని వినియోగించాలని పేర్కొన్నారు. వర్సిటీలోని డా.ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో రూసా 2.0 సహకారంతో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఫిన్‌టెక్ ఇన్నోవేషన్స్ అండ్ బిజినెస్ అప్లికేషన్స్ అనే అంశంపై 3రోజుల అంతర్జాతీయ సదస్సు బుధవారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో సదస్సుకు పరిశోధనా పత్రాలు సమర్పించిన పరిశోధకులకు ఆయన సర్టిఫికెట్‌లు అందజేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆలీప్ ఆంధ్రప్రదేశ్ శాఖ అధ్యక్షురాలు కె.రమాదేవి మాట్లాడుతూ దేశంలో మహిళా ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఉన్న అవకాశాలను వివరించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న గన్నవరంలోని హెచ్‌సిఎల్ ఏఐ క్లబ్ ప్రెసిడెంట్ బొర్రా సురేష్ మాట్లాడుతూ ఏఐ, బ్లాక్ చైన్ టెక్నాలజీతో దేశ ఆర్థిక రంగం, బ్యాకింగ్ రంగంలో వచ్చే సమూల మార్పులను వివరించారు. సదస్సు డైరెక్టర్, ఏఎన్‌యు రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ మాట్లాడుతూ వర్సిటీ విద్యార్థులకు ఫిన్ టెక్ సాంకేతికతపై శిక్షణా తరగతులు నిర్వహిస్తామన్నారు. సదస్సు కన్వీనర్ డాక్టర్ ఎన్.ప్రసన్నకుమార్, విభాగం హనరరీ ప్రొఫెసర్ ఆచార్య వి.చంద్రశేఖరరావు, అధ్యాపకులు డాక్టర్ విజయవాణి, డాక్టర్ జి.ఉమా, డాక్టర్ డి.రాజశేఖర్, డాక్టర్ జాకీర్ హుస్సేన్, డాక్టర్ పి.శ్యామలాదేవి, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతిభకు వైకల్యం ఎట్టిపరిస్థితుల్లో అడ్డంకి కాదు : తమ్మిరెడ్డి శివశంకర్

గుంటూరు కల్చరల్,మార్చి 25,ప్రభాతవార్త : ప్రతిభకు వైకల్యం ఎట్టిపరిస్థితుల్లో అడ్డంకి కాదని దివ్యాంగులు నిరూపించారని ఏపి ఎంఎస్ఎంఈ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ అన్నారు.గత నెల 25నుంచి 28వ తేది వరకు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని మీరట్ నగరంలో జరిగిన జాతీయస్థాయి 14వ పారా సిట్టింగ్ వాలీబాల్ బాల బాలికల పోటీల్లో గెలుపొంది కప్ కైవశం చేసుకున్న దివ్యాంగ క్రీడాకారుల్ని తమ్మిరెడ్డి శివశంకర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు సకలాంగులతో ధీటుగా అన్ని రంగాల్లో రాణించి తమ సత్తా చాటుతున్నార న్నారు.వారిలో అంతర్లీనంగా దాగిఉన్న ప్రతిభ గుర్తించి ప్రోత్సహిస్తే వారు తిరుగులేని శక్తిగా దూసుకుపోతారని స్పష్టం చేశారు.ముఖ్యంగా ఉత్తరాంధ్ర జిల్లాలోని మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన దివ్యాంగ క్రీడాకారులు ఎంతో సాధనచేసి జాతీయస్థాయి పారా సిట్టింగ్ వాలీబాల్ పోటీల్లో అద్భుతంగా ఆడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంపేరు ప్రతిష్టలు మరింతగా ఇనుమడింప చేశారని కొనియాడారు.ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ రానున్న అన్ని జాతీయ,అంతర్జాతీయ పోటీల్లో రాణించాలని పిలుపునిచ్చారు.పారా వాలీబాల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు బి.శివదత్తు మాట్లాడుతూ దివ్యాంగ క్రీడాకారుల జాతీయస్థాయి పోటీలకు ముందు శివశంకర్ క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపి వారు పోటీల్లో సత్తా చాటేలా వారికి ప్రేరణ కలిగించారన్నారు.ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యమిస్తూ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. రానున్న కాలంలో జరగనున్న పారా సిట్టింగ్ వాలీబాల్ జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనే దివ్యంగ క్రీడాకారుల అభివృద్ధికి అసోసియేషన్ ద్వారా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు.

సమగ్ర యాజమాన్య పద్ధతుల పై శిక్షణ

వట్టిచెరుకూరు (ప్రత్తిపాడు), మార్చి 25, ప్రభాతవార్త : ప్రత్తిపాడు మండల కేంద్రంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో బుధవారం వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ, స్మాల్ ఆధ్వర్యంలో సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులకు పూర్వ అభ్యాస గుర్తింపు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏడిఏ యన్. మోహన్రావు,డాక్టర్.యల్.రాజేష్ చౌదరి, మరియు మండల వ్యవసాయాధికారి షేక్.సుగుణ బేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేష్ చౌదరి మాట్లాడుతూ మిరప పంటలో సర్కారు తుమ్మ (ప్రొసోఫిస్), తుత్తురుబెండ, ఉమ్మెత్త వంటి కలుపు జాతి మొక్కలు తెల్ల దోమలకు ఆవాసాలుగా ఉంటాయన్నారు. పొలం గట్లమీద ఉన్న కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు నిర్మూలించి, వైరస్ సోకిన మొక్కలను పీకేయాలని సూచించారు. సిఫారసు చేసిన మందులను మార్చిమార్చి పిచికారీ చేస్తూ, పొలంలో అక్కడక్కడ గ్రీజు లేదా ఆముదము పూసిన పుసుపు రంగు అట్టలు (810/ఎకరా)పెట్టుకొని తెల్ల దోమ ఉనికిని తెలుసుకోవడంతో పాటు దోమ ఉధృతి కొంతవరకు తగ్గించవచ్చన్నారు. తామర పురుగుల సమగ్ర యాజమాన్యం గురించి ఎకరానికి 200కేజీల వేప చెక్కను చివరి దుక్కిలో వేసుకోవాలని, పురుగు ఉధృతిని తట్టుకుని మన ప్రాంతానికి అణువుగా ఉన్న హైబ్రిడ్ రకాలను వేసుకోవాలని వివరించారు. సిఫారసు చేసిన ఎరువుల మోతాదులోనే అనగా 120:24:48 కేజీల నత్రజని, భాస్వరం,పొటాష్ ఇచ్చే ఎరువులను వినియోగించాల న్నారు. అంటే 260 కేజీల యూరియా,150 కేజీల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 80 కేజీల మురేట్ ఆఫ్ పొటాష్ రూపంలో ఇవ్వాల్సి ఉంటుందని రైతులకు అవగాహన కల్పించారు. ప్రత్తిని ఆశించే గులాబీ రంగు పురుగు యాజమాన్య పద్ధతి గురించి వివరిస్తూ యంత్రాలను ఉపయోగించి ప్రత్తి మొళ్లను చిన్న చిన్న ముక్కలుగా చేసి పొలంలో కలియ దున్నాలని, పంట మార్పిడి చేసేందుకు పురుగు జీవిత చక్రాలకు విరామం పడుతుందని పేర్కొన్నారు. పంట కాలంలోనూ గోడౌన్స్ దగ్గర, జిన్నింగ్ మిల్లర్ల దగ్గర, మార్కెట్ యార్డ్ లో లింగాకర్షక బుట్టలను పెట్టి తల్లి రెక్కల పురుగులను ఆకర్షించాలని, పంట చివరి దశలో సింథటిక్ పైరిత్రాయిడ్ మందులైన సైపర్ మెత్రిన్ 25శాతం ఇ.సి.ఎకరాకు 200 మిల్లీలీటర్ లేదా లాండాసై హలో త్రిన్ 5శాతం ఇ.సి.ఎకరాకు 200 మిల్లీలీటర్ 1లేదా రెండు సార్లు పిచ్చికారీ చేయాలన్నారు. జనవరి నుంచి జూన్ మాసం వరకు ప్రత్తి పంట లేకుండా చూసుకుంటే పురుగు జీవిత చక్రం క్రమం తప్పుతుందని, తర్వాత పంట మీద పురుగు ఉధృతి తగ్గుతుందని రైతులకు అవగాహన కల్పించారు. ఏడిఏ యన్.మోహన్రావు ఎరువుల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు.మండల వ్యవసా యాధికారిషేక్. సుగుణ బేగం రైతులకు వివిధ డిపార్ట్మెంట్ స్కీమ్ ల గురించి తెలియజేసారు. కార్యక్రమంలో అన్ని గ్రామాల రైతులు మరియు అన్ని రైతు సేవా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా యువనేత గోనుగుంట్ల హరీష్‌బాబు జన్మదిన వేడుకలు

వినుకొండ,మార్చి25,ప్రభాతవార్త: ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు తనయుడు తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గోనుగుంట్ల హరీష్ బాబు జన్మదిన వేడుకలు బుధవారం నియోజకవర్గ వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించాయి. వినుకొండ పట్టణంలోని చీఫ్‌విప్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో భాగంగా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు ఆధ్వర్యం లో కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలు, అభిమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మక్కెన మాట్లాడుతూ హరీష్ బాబు అంకితభావంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తన తండ్రి బాటలో నడుస్తూ నిరంతరం ప్రజా సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. హరీష్ జన్మదినాన్ని పురస్కరించుకుని సేవా దృక్పథంతో పట్టణంలోని శివయ్య స్తూపం సెంటర్ వద్ద శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మల్లికార్జునరావు ప్రారంభించారు. ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారుల దాహార్తిని తీర్చేందుకు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో వినుకొండ యార్డు ఛైర్మన్ మురళీయాదవ్,జనసేన నాయకులు నిశంకర శ్రీనివాసరావు ,శివశక్తిఫౌండేషన్ మేనేజర్ ఫణి కుమార్,పొలిటికల్ మేనేజర్ దిలీప్,టీడీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని హరీష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు

కిట్స్ కళాశాలలో బైకర్ మూవీ టీం సందడి

వట్టిచెరుకూరు, మార్చి 25, ప్రభాతవార్త : మండలంలోని వింజనంపాడు గ్రామం వద్దనున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం సాయంత్రంబైకర్ మూవీ హీరో శర్వానంద్, హీరోయిన్ మాళవికా నాయర్ వచ్చి సందడి చేశారు. మూవీ ప్రమోషన్లో భాగంగా కిట్స్ కళాశాలలో విద్యార్థులు మూవీ డైలాగ్, పాటలతో అలరించారు. హీరో, హీరోయిన్ మాట్లాడుతూ.. మూవీ కథ గురించి వివరిస్తూ మొట్టమొదటిసారిగా బైక్ రైసింగ్ విభాగంతో మూవీ ఉంటుందని, మూవీ ఏప్రిల్ మూడో తేదిన విడుదలవుతుందని తెలిపారు. గతంలో మా సినిమాలు హిట్ అయిన సందర్భాలు ఉన్నాయని, ప్రస్తుతం బైకర్ మూవీని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థులు విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పట్టు సాధించాలని కోరారు.ఈ దిశగా విద్యార్థినీ విద్యార్థినీలకు కళాశాల యాజమాన్యం మంచి తర్ఫీదును ఇవ్వాలని సూచించారు. ఒక్కొక్కరికి ఒక్కో రంగంలో ప్రావీణ్యత ఉంటుందని, తమ కళా రంగానికి ప్రాధాన్యత ఇస్తూ, విద్యను కొనసాగించాలని, అలానే తల్లిదండ్రులను, గురువులను గౌరవిస్తూ కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని తెలియజేశారు. కళాశాల ప్రాంగణంలోకి బైకర్ మూవీ హీరో హీరోయిన్ ప్రవేశంతో విద్యార్థులు సందడి చేశారు. బైకర్ మూవీ హీరో, హీరోయిన్లను మెమొండోలతో కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ డాక్టర్ కోయా సుబ్బారావు, సెక్రటరీ కోయా శేఖర్, ప్రిన్సిపాల్ డాక్టర్ పి. బాబు, అకాడమిక్ డైరెక్టర్ కె. హరిబాబు, వివిధ శాఖల హెచ్వోడీలు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన పోలీసు అధికారులు

గుంటూరు క్రైమ్,మార్చి25,ప్రభాతవార్త: మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఉదయం పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ కుమార్తె వివాహమునకు ఇద్దరు ముఖ్యమంత్రులు హాజరవుతారు కావున జిల్లా పోలీస్ శాఖ విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టింది.ఈ సందర్భంగా గుంటూరు రేంజ్ ఐజిపి,జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,పోలీస్ అధికారులు ముఖ్యమంత్రి వచ్చే రూట్ లను,హెలిప్యాడ్ లను ఏర్పాటుచేసిన ప్రాంతాలలో పర్యటించి భద్రతా ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా ఇద్దరు ముఖ్యమంత్రులును డిప్యూటీ ముఖ్యమంత్రి,వీఐపీలు దృష్టిలో ఉంచుకుని,మార్గమంతా రూట్ బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, జనసంచారం నియంత్రణ తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. హెలిప్యాడ్ నుండి శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వరకు మార్గమంతా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లును,శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాలును పరిశీలించారు.

శ్రీరామ నవమికి దేవాలయాల ముస్తాబు

కొల్లిపర, మార్చి 25, ప్రభాతవార్త: మండలంలోని చక్రాయపాలెం, కొల్లిపర, దావులూరు, హనుమాన్‌పాలెం, తూములూరు, గుదిబండివారి పాలెం, మున్నంగి, వల్లభాపురం, దావులూరిపాలెం, అత్తోట, యాదవపాలెం తదితర గ్రామాలలో శుక్రవారం జరిగే శ్రీరామ నవమి సందర్భంగా రామాలయాలు ముస్తాబయ్యాయి. శ్రీరానవమి ఉత్సవాలను 27వ తేదీ జరపాలని పండితులు నిర్ణయించడంతో రామాలయాల ఎదుట చలువ పందిళ్ళు ఏర్పాటు చేశారు.శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా జరిపేందుకు ఆలయ కమిటీలు సమాయత్తమవుతున్నాయి.

మంచినీటి పరీక్షలు ముఖ్యం : ఎంపిడివో

కొల్లివర, మార్చి 25, ప్రభాతవార్త: ఆరోగ్య సమస్యలు పరిష్కరించడానికి మంచినీటి పరీక్షలు ముఖ్యమని ఎంపిడివో విజయలక్ష్మి చెప్పారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజాప్రతినిధుల సమావేశానికి ఎంపిపి భీమవరపు పద్మావతి అధ్యక్షతవహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ తాగునీటి నాణ్యత పరీక్షలు నిర్వహించే విధానాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.క్షేత్రస్థాయిలో వాటర్ టెస్టింగ్ కిట్‌లు వాడటం ద్వారా నీటి నాణ్యతను సులభంగా తెలుసుకోవచ్చని చెప్పారు.సురక్షిత తాగునీటితో ఆరోగ్యం సమకూరుతుందని ఆమె వెల్లడించారు.ఈ సమావేశంలో మండల ఉపాధ్యక్షుడు బొల్లిముంత పోతురాజు,ఆర్‌డబ్లూ ఎస్ ఎఇ సుధాకర్,పరిపాలనాధికారి కిశోర్‌కుమార్,డిప్యూటీ ఎంపిడివో దానయ్య,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ సాగు విధానాలతోనే అధిక లాభాలు

- రూ. 4 కోట్లతో కాలువ డ్రాపుల పునర్నిర్మాణం, కొత్త షట్టర్ల ఏర్పాటు -'రైతన్నా మీకోసం - అన్నదాత సుఖీభవ' కార్యక్రమంలో ఎమ్మెల్యే పత్తిపాటి

నాదెండ్ల (చిలకలూరిపేట), మార్చి 25, ప్రభాతవార్త: సేంద్రియ సాగు ఉత్పత్తులకు బహిరంగ మార్కెట్లో మంచి గిరాకీ ఉంటుందని, రసాయన ఎరువుల వాడకానికి అలవాటుపడిన రైతులు.. ఒక్కసారిగా సహజ విధానాల్లో సాగు చేపట్టడం కాస్త కష్టంగానే ఉంటుందని, కానీ భవిష్యత్ లోమంచి ఫలితాలు, అధిక లాభాలు రావాలంటే మారక తప్పదని ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. నాదెండ్ల మండల కేంద్రంలో 30 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం ఎంపీడీవో కార్యాలయ దగ్గర ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన 'రైతన్నా మీకోసం – అన్నదాతా సుఖీభవ' బహిరంగసభలో ప్రత్తిపాటి మాట్లాడారు.

కూటమి ప్రభుత్వం.. ముఖ్యమంత్రి చేసే ప్రతి ఆలోచన.. ప్రతి పనిలో ప్రజాహితమే దాగి ఉందనే నిజాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం 30 ఏళ్లు వెనక్కువెళ్లిందని, ప్రభుత్వ భూములతో పాటు, ప్రజల భూములు కాజేయడానికి నాటి పాలకులు ప్రయత్నించారని ప్రత్తిపాటి చెప్పారు. జగన్ తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్ ను చంద్రబాబు రద్దు చేయకుంటే.. ప్రజల భూములు రాత్రికి రాత్రే మాయమయ్యేవన్నారు. ఆర్థిక సమస్యలున్నా అన్నివర్గాల ప్రజలకు సంక్షేమం అందించడంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా వెనక్కు తగ్గడం లేదన్నారు. చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి శాశ్వతంగా ఉన్నప్పుడే ఏపీ, అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు. ప్రజలు ఎల్లప్పుడూ ఇంటా బయటా సంతోషంగా ఉండాలన్నదే చంద్రబాబు ఆలోచనని, ఆయన పనితీరుకు తగినట్టుగా ప్రజలు కూడా తమ ఆలోచనా ధృక్పథం మార్చుకోవాలని ప్రత్తిపాటి హితవు పలికారు. కూటమిప్రభుత్వం సంక్షేమ పథకాలపై లబ్ధిదారులు చేసే విస్తృత ప్రచారమే ప్రజల్లో నాటుకుపోతుందన్నారు.

30 డ్రాపులపై 30 షట్టర్లు ఏర్పాటుచేస్తున్నాం.. ప్రభుత్వ, రైతుల భాగస్వామ్యంతోనే లిఫ్టుల ఆధునికీకరణ నియోజకవర్గంలోని సాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు 30 డ్రాపుల్ని కొత్తగా నిర్మించి, వాటిపై కొత్త షట్టర్లను ఏర్పాటు చేస్తున్నామని, అందుకోసం రూ.4 కోట్ల వ్యయంతో త్వరలోనే పనులు ప్రారంభించనున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు.

అదేవిధంగా నియోజకవర్గంలోని 56 లిఫ్టుల (ఎత్తిపోతల పథకాలు) ఆధునికీకరణ పనులపై ముఖ్యమంత్రితో మాట్లాడటం జరిగిందని, ప్రభుత్వం నుంచి కొంత ఆర్థిక సాయం మంజూరు చేయిస్తామని, రైతులు కొంత సమకూర్చుకొని వాటిని బాగుచేసుకోమని ఆయన సూచించారని ప్రత్తిపాటి చెప్పారు. రూ.10 నుంచి రూ.20 లక్షల్లో బాగయ్యే లిఫ్టులపై రైతాంగం తొలుత శ్రద్ధ పెట్టాలని, అంతకంటే ఎక్కువ ఖర్చయ్యే వాటికి మాత్రం, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తానని ప్రత్తిపాటి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మధన్ మోహన్, సొసైటీ చైర్మన్ నల్లమోతు హరిబాబు, నాయకులు వలేటి హిమవంతరావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, గ్రామ నాయకులు యనమదల సూర్య నారాయణ, వేములపల్లి వెంకటేశ్వర్లు, నెల్లూరి కోటేశ్వరరావు, వేములపల్లి బసవయ్య, నెల్లూరి విజయ సారధి, నల్లమోతు అమరేశ్వరరావు, హార్టికల్చర్ అధికారిని శ్రీలక్ష్మి, అగ్రికల్చర్ ఏ.డి.ఎ శ్రీనివాసరావు, ఏవో శ్రీలత, తహశీల్దార్, ఎంపీడీవోలు , అధికారులు, కూటమి నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆదాయం పెంచి, ప్రజలకు పంచాలన్నదే చంద్రబాబు ఆలోచన

-చిలకలూరిపేట సుగాలీ కాలనీలో రూ.45 లక్షలతో నిర్మించే కమ్యూనిటీహాల్ నిర్మాణ పనులకు ప్రత్తిపాటి శంకుస్థాపన

చిలకలూరిపేట, మార్చి 25, ప్రభాతవార్త: రాష్ట్ర ఆదాయం పెంచి, ప్రజలకు పంచాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని, చంద్రబాబు నాయకత్వంపై పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల్లో ఉన్న అపారమైన నమ్మకమే పెట్టుబడుల ఆకర్షణలో ఏపీని అగ్రస్థానంలో నిలుపుతోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని సుగాలీ కాలనీలో రూ.45 లక్షలతో నిర్మించ తలపెట్టిన సామాజిక భవనం (కమ్యూనిటీ హాల్) నిర్మాణానికి కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.పెట్టుబడుల ఆదాయంతోనే ప్రజలకు లబ్ధి.. రాష్ట్రాభివృద్ధి స్వల్పకాలంలో రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు రావడం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల శ్రమ, కృషి ఎంతో ఉందన్న ప్రత్తిపాటి, కేంద్ర ప్రభుత్వ సహాయ సహకారాలు కూడా ఇందుకు దోహదం చేస్తున్నాయన్నారు. 20 నెలల్లో 25 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, వాటి యొక్క ఒప్పందాలు వేగంగా కార్యరూపం దాలుస్తున్నాయని ప్రత్తిపాటి చెప్పారు. పెట్టుబడులు గ్రౌండ్ అయ్యాక ప్రభుత్వానికి వచ్చే ఆదాయంతోనే ప్రజలకు లబ్ధి, రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. దాంతోపాటే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు విరివిగా లభిస్తాయని, దీంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వస్తుందని ప్రత్తిపాటి తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, టీడీపీ నాయకులు మద్దిబోయిన శివ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, ఎస్టీ సేల్ నాయకులు వడితే అంజి నాయక్, మోతి భాయి, గోవింద నాయక్, రాములు నాయక్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డి.ఈ షేక్ రియాజ్ ఉద్దీన్, ఏ.ఈ వి సుజనా, అధికారులు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిజైన్ నౌ కాంపిటీషన్ ఫైనల్‌కు ఎంపికైన ఎన్.ఈ.సీ విద్యార్థులు

రొంపిచర్ల,మార్చి 25 ప్రభాతవార్త : నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల (ఎన్.ఈ.సీ) మెకానికల్ ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించిన రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పుసులూరి బాబు, కార్తీక్ గణేష్, మణికంఠ, సయ్యద్ రియాజ్ లు ఎంపికయ్యారు. మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు టి. తన్వీర్, కార్తీక్ మొత్తం మూడు టీములు) ఎంపిక అయ్యాయి. ఈ నెల, 26, 27 తేదీలలో జాతీయ స్థాయిలో శ్రీ రామకృష్ణ ఇంజనీరింగ్ కాలేజీ, కోయింబత్తూర్ లో ఐసీటీ అకాడమీ, ఆటోడెస్క్ లు సంయుక్తంగా నిర్వహించబోయే "ఇండియా డిజైన్ వీక్ 2026 గ్రాండ్ ఫైనల్ కాంపిటీషన్ లో పాల్గొనేందుకు అర్హత సాధించారని కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్ తెలిపారు. కార్యక్రమంలో మెకానికల్ విభాగాధిపతి బి. వేంకట శివ ఉన్నారు.కళాశాల వైస్ పిన్సిపాల్ డి. సునీల్ మాట్లాడుతూ ఈ పోటీలలో సౌత్ ఇండియా తరుపున షుమారు 70 కళాశాలల నుండి 100 టీములు వరకు ఎంపికయ్యాయని, వాటిలో తమ కళాశాల తరుపున మూడు టీములు ఫైనల్ కి ఎంపికయ్యా అన్నారు. కళాశాల పిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు ఫైనల్ కి అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు. కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ జాతీయ స్థాయి పోటీ లో పాల్గొనే జాబితాలో తమ కళాశాల పేరు ఉండడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ బాబు ఫైనల్ కి అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు ఫైనల్ కి అర్హత సాధించిన విద్యార్థులను అభినందించారు.

సులభ కాంప్లెక్స్‌లలో ఉచిత మూత్ర విసర్జన సౌకర్యం కల్పించాలి : సిపిఎం

నరసరావుపేట క్రైమ్, మార్చి 26 ప్రభాతవార్త : నరసరావుపేట మున్సిపాలిటీ పరిధిలో పట్టణ నలువైపులా ఏర్పాటు చేసిన మున్సిపల్ సులభ కాంప్లెక్స్‌లలో పరిమిత సదుపాయాలే ఉన్నాయని మూత్ర విసర్జనకు డబ్బులు వసూలు చేయడం ప్రజల్లో అసంతృప్తి నెలకొందని సిపిఎం 1వ, 2వ పట్టణ, నరసరావుపేట మండల కార్యదర్శిలు షేక్.సిలార్ మసూద్, సయ్యద్ రబ్బానీ, డి.శివ కుమారి అన్నారు. ఈ మేరకు నరసరావుపేట ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ రవి కుమార్ కు వినతిపత్రం అందజేశారు.మల విసర్జన, స్నానపు గదులు మాత్రమే అందుబాటులో ఉండగా, ప్రత్యేకంగా మూత్ర విసర్జన శాలలు లేవన్నారు.దీంతో గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణానికి వచ్చే ప్రజలు, స్థానికులు, చిరు వ్యాపారులు మూత్ర విసర్జన కోసం డబ్బులు చెల్లించేందుకు ఇష్టపడక సులభ కాంప్లెక్స్‌ల సమీప ప్రాంతాల్లోనే బహిరంగ ప్రదేశాలను ఆశ్రయిస్తున్న తీరు వాహనదారులు, పాదచారులకు అసౌకర్యాన్ని కలిగిస్తుందన్నారు. 200 ఏళ్ల చరిత్ర కలిగిన నరసరావుపేట పట్టణ ప్రతిష్టకు భంగం కలిగేలా ఉందని కమిషనర్ కు వివరించారు. పట్టణ పరిశుభ్రతను కాపాడటంతో పాటు వీధి విక్రేతలు, పేద ప్రజల కోసం ఉచిత మల విసర్జన సదుపాయాలు కల్పించాలని కోరారు.

త్రిపురాపురం మేజర్ పరిధిలో బ్రిడ్జిల నిర్మాణానికి వినతి

నూజెండ్ల,మార్చి25,ప్రభాతవార్త: త్రిపురాపురం మేజర్,నూజెండ్ల మేజరు నందు నూతనంగా బ్రిడ్జిలు నిర్మించాలని కోరుతూ డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవరావు నాగార్జునసాగర్ కుడి కాలువ ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ కలిసి వినతిపత్రం అంద

పల్నాడు జిల్లా వార్త



కూటమి ప్రభుత్వ పాలనతో రాష్ట్రాభివృద్ధి వేగం : డీసీసీబీ మక్కెన

వినుకొండ,మార్చి25,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులను పూర్తి చేస్తూ,భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని, రాబోయే 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని ఉమ్మడి గుంటూరు జిల్లా జిడిసిసి బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు స్పష్టం చేశారు. బుధవారం వినుకొండలోని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్,నిప్పాన్ స్టీల్ సంయుక్తంగా సుమారు రూ. 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేస్తున్న గ్రీన్ ఫీల్డ్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనతో ఉత్తరాంధ్ర అభివృద్ధిలో కొత్త యుగం మొదలైందని హర్షం వ్యక్తం చేశారు. మంత్రి నారా లోకేష్ కేవలం ఒక జూమ్ కాల్‌తో ఇంతటి భారీ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడం అభినందనీయమని ప్రశంసించా రు.ఈ ప్లాంట్ ఏపీ యువత భవిష్యత్తును మార్చే ఒక ఉపాధి యంత్రం అని కొనియాడారు. ఇదే క్రమంలో వినుకొండ నియోజకవర్గాన్ని ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు ఎంతో అభివృద్ధి చేస్తున్నారని మక్కెన అభినందించారు. రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ప్లాంట్ ద్వారా 2030 నాటికి పూర్తిస్థాయి ఉత్పత్తి ప్రారంభమవుతుందని దీనికి అనుబంధంగా నిర్మించే క్యాప్టివ్ పోర్టు ద్వారా అదనంగా మరో 6 వేల మందికి ఉద్యోగాలొస్తాయని వివరించారు. ఈ సమావేశంలో వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మీసాల మురళీకృష్ణ యాదవ్,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొంకూరి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన

వినుకొండ,మార్చి25,ప్రభాతవార్త: మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక శివయ్య స్థూపం సెంటర్ నందు బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం మండల తహశీల్దార్‌కు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాల్, శివరామకృష్ణ,చేకూరి సురేష్ రాజా,రాజారపు ముని వెంకటేశ్వర్లు,సత్యనారాయణ,గణపర్తి వెంకటేశ్వర్లు,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అంజనేయులు,సిఐటియు జిల్లా నాయకులు హనుమంత రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర భట్రాజు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సరికొండ వెంకటేశ్వరరాజు

సత్తెనపల్లి, మార్చి 25, ప్రభాతవార్త: రాష్ట్ర ఐటీ ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భట్రాజు వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సరికొండ వెంకటేశ్వరరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భట్రాజు వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు నిధులు విడుదల చేసి కార్పొరేషన్ బలోపేతానికి సహకరించాల్సిందిగా కోరారు. అదేవిధంగా రాజధాని అమరావతిలో భట్రాజు భవన్ నిర్మాణం కోసం స్థలం కేటాయించాల్సిందిగా విన్నవించారు. ప్రముఖ శైవ క్షేత్రం శ్రీశైలంలో భట్రాజు కుల సత్రం నిర్మాణం కోసం త్వరితగతిన స్థల కేటాయింపు చేయాలని విజ్ఞప్తి చేవారు. రాష్ట్రంలో భట్రాజు కులంలో డ్రైవర్ వృత్తి పై ఆధారపడి జీవిస్తున్న వారి సంఖ్య ఎక్కువగా ఉందని, కావున సబ్సిడీ పై ప్యాసింజర్ ఆటోలు 50 అదేవిధంగా టాక్సీ కార్లు 30 కేటాయించాలని మంత్రి లోకేష్‌కు విన్నవించారు. ఆయా విజ్ఞప్తులపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి హామీనిచ్చారు.



బాలల హక్కుల పరిరక్షణ కమిటీలను పటిష్టం చేద్దాం

క్రోసూరు,మార్చి 25, ప్రభాతవార్త : ఈరోజు క్రోసూరు మండలం బయ్యవరం సచివాలయంలో బాలల హక్కుల పరిరక్షణ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమస్త సిబ్బంది తండు లక్ష్మణ్ అధ్యక్షత వహించారు . కమిటీలు పటిష్టంగా పనిచేయాలన్నారు. బాల్యం పిల్లల హక్కు పిల్లలు ఉండే చోటు పాఠశాలలు, పిల్లలపై పని భారం వద్దే వద్దన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుడ్ షెఫర్డ్ సంస్థ డైరెక్టర్ సిస్టర్ యాంటో మాట్లాడుతూ ప్రభుత్వం మరియు స్వచ్ఛంద సంస్థలు కలిసి బాలల హక్కులు కాపాడాలి ఇద్దరి సమన్వయంతో బాల్య వివాహాలు గాని బాల కార్మిక వ్యవస్థను గాని నిర్మూలించవచ్చు అన్నారు . అమరావతి పెదకూరపాడు క్రోసూరు తాడికొండ మండలాల్లో గ్రామస్థాయిలో బాల పార్లమెంట్ ఏర్పాటు చేసి పిల్లలకు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలు కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు బాలల సంఘాలు ఏర్పాటు చేసి పిల్లలకు ఎలక్షన్ జరిపించి మినిస్టర్స్ గా ఎన్నుకొని వారి చేత ఆ పార్లమెంటును సక్రమంగా జరిగే విధంగా వాళ్లకు కావాల్సిన శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి ముందుకు నడిపించడం జరుగుతుంది. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు అనే విధంగా ఒక పార్లమెంట్ ని ఏర్పాటుచేసి వారి భవిష్యత్తుకి ఒక దిశ నిర్దేశం చేయడం జరుగుతుందన్నారు అందుకే ఈ బాలల హక్కుల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసి పిల్లలందరూ బడికి వెళ్లే విధంగా బాల్య వివాహాలు నిర్మూలించే విధంగా ఈ కమిటీలు ఉపయోగపడుతున్నాయి అన్నారు .ఈ కార్యక్రమంలో , మహిళా పోలీస్ నాగశౌరీలు మాట్లాడుతూ బాల్య వివాహాలు నిర్మూలించడం కోసం సహజమైనంతవరకు ప్రయత్నం చేస్తున్నాం ఇంకా గ్రామ పెద్దలు తల్లిదండ్రులు సహకరిస్తే బాల్యవివాహాలు బయ్యవరం గ్రామంలో జరగకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది , గ్రామ పెద్దలు కోటేశ్వరావు , మోహన్ రావు,అంగన్వాడీ టీచర్స్ ఆశ వర్కర్స్ కమిటీ సభ్యులు. పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

లే అవుట్‌ల క్రమబద్ధీకరణ పై సమీక్ష

మాచర్ల, మార్చి 25 ప్రభాతవార్త: లేఅవుట్, ప్లాట్ల క్రమబద్ధీకరణను పర్యవేక్షించడానికి గుంటూరు రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ టీపీఏ జె.పూర్ణచంద్రారెడ్డి బుధవారం మాచర్ల పురపాలక సంఘ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా వార్డు ప్లానింగ్ సెక్రెటరీస్, టౌన్ ప్లానింగ్ అధికారి, లైసెన్సు ఇంజినీర్లతో సమీక్షించారు. పట్టణంలో అనధికార ప్లాట్‌ల క్రమబద్ధీకరణ కోసం 124 దరఖాస్తు రాగా 50 ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. వివిధ దశల్లో ఉన్న 40 దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలని సూచించారు. అనధికార లేఅవుట్లను ప్లానింగ్ మోడ్‌లో ఐపీఎన్‌పీలు తయారు చేసి మిగిలిన దరఖాస్తులను కూడా ప్రాసెస్ చేయాలని తగు సూచనలు చేశారు. క్రమబద్ధీకరణ కోసం ఏప్రిల్ 23 వరకు సమయం ఉందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, పురపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాయకుని పై ప్రజల విశ్వాసం,నమ్మకమే వారి భవిష్యత్తును నిర్ణయిస్తాయి

మాజీ కౌన్సిలర్ల సన్మాన సభలో ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి 25, ప్రభాతవార్త: ఒక నాయకుడిపై ప్రజలు పెట్టుకునే నమ్మకం, విశ్వాసమే వారి భవిష్యత్ ను నిర్ణయిస్తాయని, దానికి ప్రత్యక్ష ఉదాహరణ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన బాటలో నడిచే ప్రజాప్రతినిధులేనని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అభిప్రాయపడ్డారు. బుధవారం చిలకలూరిపేట పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో మున్సిపాలిటీ విభాగం ఆధ్వర్యంలో జరిగిన మాజీ చైర్మన్, టీడీపీ 18 మంది మాజీ కౌన్సిలర్ల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పదవీ కాలం ముగించుకున్న చైర్మన్, కౌన్సిలర్లతో పాటు, మున్సిపల్ అధికారుల్ని, పట్టణ ప్రముఖులను, మున్సిపల్ సిబ్బందిని సన్మానించిన ప్రత్తిపాటి, అనంతరం సభను ఉద్దేశించి ప్రసంగించారు.

అభివృద్ధిలో మార్పు కోరుకోవాలి కానీ..నాయకత్వంలో కాదు

చిలకలూరిపేట పట్టణ ప్రజలు అభివృద్ధిలో మార్పు కోరుకోవాలి కానీ, నాయకత్వంలో కాదని, గతంలో చేసిన తప్పు చేయకుండా ఉంటేనే పట్టణప్రజల స్థితిగతులు పూర్తిగా మారిపోతాయని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. 201419 మధ్యకాలంలో నియోజకవర్గంలో రూ.4వేలకోట్లకు పైగా అభివృద్ధి పనులు చేసినా ప్రజలు కొత్తవారికి అవకాశమిచ్చి తప్పుచేశారని, దానివల్లే నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకండిందని ఆయన చెప్పారు. ప్రజాసమస్యల గురించి.. నియోజకవర్గం గురించి ఏమీ తెలియనివారిని నమ్మడం, వారిని చేరదీయడం వంటి తప్పులు చేయొద్దని ఈ సందర్భంగా ప్రత్తిపాటి నియోజకవర్గ ప్రజలకు హితవు పలికారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలోనే పట్టణంలో ఎక్కడా మట్టిరోడ్డు అనేది లేకుండా మొత్తం సిమెంట్ రోడ్లు వేయించి, డ్రైనేజ్ లు నిర్మించి, తాగునీరు నిరంతరం అందిచామన్నారు. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఎక్కడా చిన్న గుంత కూడా పూడ్చకుండా ఐదేళ్లు ప్రజల్ని, వారి సమస్యల్ని గాలికి వదిలేసిందన్నారు. చివరకు టీడీపీ ప్రభుత్వంలో రోజూ నీటిసరఫరా చేస్తే. వైసీపీ నాయకులు రెండ్రోజులకు ఒకసారి నీరందించారన్నారు. వారి హాయాంలో జరిగినస్థానిక ఎన్నికలు అప్రజాస్వామికంగా జరిగాయని, గెలుపుకోసం దుర్మార్గాలకు పాల్పడ్డారని ప్రత్తిపాటి చెప్పారు. వైసీపీ దుర్మార్గ పాలనలో ఎన్నో చేదు అనుభవాలను చవిచూసిన ప్రజలు మున్ముందు అప్రమత్తంగా వ్యవహరించాలని, అప్పుడే వారిజీవితాలకు, నియోజకవర్గానికి ఎనలేని మేలు కలుగుతుందని ప్రత్తిపాటి తెలిపారు. గత ప్రభుత్వ దుర్మార్గాలను ఎదిరించడంలో నాడు టీడీపీ నుంచి గెలుపొందిన కౌన్సిలర్లు ముందు నిలిచారని, ధైర్యంగా వైసీపీ ప్రభుత్వ దోపిడీపై పోరాడారని ప్రత్తిపాటి ప్రశంసించారు. మరలా స్థానిక ఎన్నికలు జరిగేవరకు ఈ కౌన్సిలర్లు యథావిధిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని, వారు అప్పటివరకు మాజీలు కారని ఆయన తెలిపారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తేళ్ల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, అసిస్ట్ సంస్థ డైరెక్టర్ జాస్తి రంగారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు బత్తినేని శ్రీనివాసరావు, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, పోట్రూ పూర్ణచంద్రరావు, క్లస్టర్ ఇంచార్జీలు మద్దిబోయిన శివ , ముల్లా కరీముల్లా, షేక్ మస్తాన్ వలి, కొత్త కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు మురకొండ మల్లిబాబు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి, డిఇ అబ్దుల్ రహీమ్, కరెంట్ ఏ.డి.ఈ అశోక్ కుమార్, మాజీ రెవెన్యూ అధికారి చల్లా విజయ్ కుమార్, డాక్టర్లు ముద్దన రమేష్, కొల్లా అమర్, కందిమల్ల వాసుదేవ అంకమ్మ చౌదరి , చిగురుపాటి రామారావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సత్తెనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే 'కన్నా' సుడిగాలి పర్యటన

-ఫణిదంలో మెగా వైద్య శిబిరం ప్రారంభం -'అన్నదాత సుఖీభవ ఇంటింటికీ ప్రచారం' -పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

సత్తెనపల్లి, మార్చి 25, ప్రభాతవార్త: ఫణిదం గ్రామంలో పశుసంవర్ధక శాఖ వ్యవసాయ మార్కెట్ కమిటీ, జాతీయ పశువ్యాధి నియంత్రణ పథకం ద్వారా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అదేవిధంగా భృగు బండ గ్రామంలో దొడ్లేరు నుండి హైదరాబాద్ గుంటూరు రోడ్డు. కి.మీ. 12/2నందు ఐదు కోట్ల ఐదు లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన హై లెవెల్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవం, మూడు కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న33/11 కెవి సబ్ స్టేషన్ శంకుస్థాపన మహోత్సవంలో పాల్గొన్నారు. సత్తెనపల్లి రూరల్ మండలం ఫణిదం గ్రామంలో కన్నా రంగయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో . బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్‌చే నిర్వహించబడిన మెగా వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ బుధవారం ప్రారంభించారు. భారీ ఎత్తున ప్రజలు వైద్య శిబిరంలో పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే కన్నా మాట్లాడుతూ, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఉచితంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినందుకు బసవతారకం హాస్పిటల్‌కు, డాక్టర్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. అభివృద్ధి , సంక్షేమం కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతఐదేళ్లపాటు వైసీపీ విధ్వంసం పాలన కొనసాగిన తర్వాత మళ్లీ మన పల్లెలు అభివృద్ధి బాటపడుతున్నాయన్నారు. జగన్ హయాంలో రాక్షస ,అరాచక పాలన సాగిందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజాస్వామ్య పాలన జరుగుతోందని కన్నా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధికారంలోకి రావటంతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని సమీక్షించారని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. సిఎం చంద్రబాబుతోనే రాజధాని కలలు సాకారం అవుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే కన్నా పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాలో ఉన్న రాష్ట్ర, జిల్లా,నియోజకవర్గ మండల, గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

27న స్వామి కళ్యాణ మహోత్సవం

నరసరావుపేట, మార్చి 25 ప్రభాతవార్త : నరసరావుపేట పట్టణంలో సత్తనపల్లి రోడ్డు చేసి ఉన్న శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం లో 27వ తేదీ శుక్రవారం శ్రీరామనవమి పర్వదిన ప్రత్యేక వేడుకలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని ఆలయ ధర్మకర్త వేముల శంకర్ నారాయణ, నాగమల్లేశ్వరి తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం 108 మంది దంపతులిచే జరుగుతున్నట్లు తెలిపారు. అలాగే ఈ సంవత్సరం శ్రీ పరాభవ నామ సంవత్సరం చేతుల శుద్ధి నవమి శ్రీరామ పర్వదినం సందర్భంగా 27వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటలకు విశేష పూజలతో ఆలయ అర్చకులు ధర్మారావు పర్యవేక్షణలో వేదాంతం కోదండ రామాచార్యులు రాంబాబు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా వేముల శంకర్ నారాయణ కోరారు.

నరసరావుపేటకు మంజునాథ్ సైకిల్ యాత్ర

నరసరావుపేట టౌన్, మార్చి 26 ప్రభాతవార్త : రాష్ట్రంలో మహిళా భద్రత ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించేందుకు మంజునాథ్ చేపట్టిన సైకిల్ యాత్ర 13వ రోజైన బుధవారం నరసరావుపేటకు చేరింది. హిందూపూర్ నుంచి అమరావతి వరకు తాను సైకిల్ యాత్రను చేపట్టానని తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయంలో మంజునాథ్, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదరవాడ అరవింద బాబును కలిశారు. ఎమ్మెల్యే అరవింద్ బాబు, మంజునాథ్ ను అభినందించి, ఘనంగా సత్కరించారు. ప్రభుత్వకార్యక్రమంలను, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్ అన్ని వర్గాల ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు కృషి జరగాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ సూచించారు.పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసరావుపేట ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన బాలకృష్ణ

నరసరావుపేట టౌన్, మార్చి 25 ప్రభాతవార్త :: నరసరావుపేట రెవెన్యూ డివిజనల్ అధికారిగా (ఆర్ డి ఓ) బాలకృష్ణ బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని బాలకృష్ణ తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలో ప్రజా ప్రతినిధులు, పౌరులు, అన్ని వర్గాల ప్రజల సహకారంతో ముందుకు వెళతామన్నారు. సాధారణ ప్రజలు ఎవరైనా నేరుగా తమను కలిసి తమ సమస్యలను తెలియజేయవచ్చని ఆర్డీవో బాలకృష్ణ తెలిపారు

విద్యుత్ షాక్‌తో మహిళ మృతి

రొంపిచర్ల, మార్చి25 ప్రభాతవార్త : మండలంలోని రామిరెడ్డిపాలెం గ్రామంలో విద్యుత్ షాక్ గురై మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన మూలె కాశీ ఈశ్వరీ (40) తన గేదెలకు నీరు త్రాగిస్తుండగా, అక్కడ ఉన్న విద్యుత్ తీగలు తగలటంతో అపస్మారక స్థితికి చేరుకుంది. అపస్మారక స్థితిలో ఉన్న మహిళను గ్రామస్తులు గ్రామంలోని ఆర్ఎంపి వద్దకు తీసుకెళ్ళగా మృతి చెందినట్లుగా నిర్ధారించారు. మృతురాలికి భర్త, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. మృతురాలి భర్త కొండారెడ్డి బుచ్చిపాపన్నపాలెం సొసైటీ సభ్యునిగా ఉన్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మృతురాలి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

వ్యభిచార నిర్వాహకులు అరెస్టు

వినుకొండ,మార్చి25,ప్రభాతవార్త: పట్టణ శివారు ప్రాంతం మార్కాపురం రోడ్డులోని పసుపులేరు బ్రిడ్జి వద్ద పాడుబడిన గృహం నందు వ్యభిచారం నిర్వహిస్తున్నటు వంటి ముగ్గురు మగవారిని ఆరుగురు ఆడవారిని పట్టణ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆడవారిని సదరన్ హౌస్‌కు మగవారిని జెఎఫ్‌సిఎం కోర్టు వినుకొండ వద్ద హాజరు పరచగా నిందితులకు రిమాండ్ విధించడం జరిగిందని తెలిపారు.

నూతన తహశీల్దార్‌గా కుంభా శ్రీనివాసరావు బాధ్యతలు

కోసూరు,మార్చి 25, ప్రభాతవార్త : క్రోసూరు మండల నూతన తహసీల్దార్‌గా కుంభా శ్రీనివాసరావు ఈ రోజు అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. కుంభా శ్రీనివాసరావు ఇంతకు పూర్వం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా విధులు నిర్వర్తించారు. అనంతరం బదిలీపై క్రోసూరు మండలానికి నియమితులై, ఈ రోజు తన బాధ్యతలను చేపట్టారు. ప్రస్తుత తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన నాగరాజు బదిలీపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిపాలన అధికారిగా నియమితులయ్యారు.ఈ మార్పులతో క్రోసూరు మండలంలో పరిపాలన మరింత సమర్థవంతంగా కొనసాగుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యే నరేంద్ర కుమార్తె వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, మార్చి 25, ప్రభాతవార్త: గుంటూరు పట్టణంలోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగిన పొన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర, జ్యోతిర్మయి దంపతుల కుమార్తె వివాహ వేడుకకు చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు. ఈసందర్భంగా నూతన వధూవరులు వైదీప్తి కెవిన్ రామ్‌ను ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

కావూరులో షిర్డీసాయినాధుని విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, మార్చి 25, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం కావూరు గ్రామంలో శ్రీశ్రీశ్రీ షిర్డీ సాయిబాబా సేవా ఆశ్రమంచే నూతనంగా నిర్మింపబడిన శ్రీ షిర్డీ సాయినాథ మందిరంలో శ్రీ షిర్డీ సాయిబాబా, లక్ష్మీ గణపతి, దత్తాత్రేయ స్వామి, సరస్వతి దేవి, కాశీ విశ్వేశ్వర స్వామి, శ్రీ ఆంజనేయస్వామి, నందీశ్వరుడు, సద్గురు పాదుకలు, కూర్మము, శిఖర యంత్ర, బింబ పరివార దేవతా ప్రతిష్ఠా మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆయా కార్యాక్రమాల్లో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్థానిక పెద్దలు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

బాపట్ల జిల్లా వార్త

యువత స్వయం ఉపాధి వైపు ఆసక్తి చూపాలి : ఇన కొల్లు పోలీసు రావు

కర్లపాలెం, మార్చి 25, ప్రభాతవార్త: యువత స్వయ ఉపాధి కోర్సులు వైపు ఆసక్తి చూపాలి అని కర్లపాలెం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఇనకొల్లు పోలీసు రావు అన్నారు. కర్లపాలెం స్థానిక రామకృష్ణ సేవా సమితిలో కుట్టుమిషన్లు శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు పంపిణీ కార్యక్రమాన్ని బుధవారంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక రామకృష్ణ సేవా సమితి వ్యవస్థాపకులు కాటూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించగా ఏపీఎంఓ శ్రీనివాసరావు, పోలీసు రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ స్వయం ఉపాధి ద్వారా మహిళలు వారి జీవన ప్రమాణాన్ని, ఆదాయాన్ని పెంచుకోవచ్చు అన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవోశ్రీనివాసరావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ గ్రామీణ శాఖ ఆధ్వర్యంలో ఈ కుట్టు మిషన్ శిక్షణ నిర్వహించినట్లుగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవా సమితి ప్రతినిధులు అరె.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

బస్సు క్రింద పడి చిన్నారి మృతి

నిజాంపట్నం, మార్చి 25, ప్రభాతవార్తః బస్సు క్రిందపడి బాలుడు మృతిచెందిన సంఘటన మండలంలోని పాత హారీస్‌పేటలో జరిగింది. అడవులదీవి ఎస్ఐ రాజశేఖర్ కథనం ప్రకారం పాత హారీస్‌పేటకు చెందిన గుడిపల్లి హనుమాంజి కుమారుడైన బెన్నీ విజయ్(3) తల్లి రేపల్లెలోని ఓ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. స్కూలుకు వెళ్ళేందుకు బస్ రాగా తల్లి బస్ ఎక్కింది. బస్ కొంతదూరం వెళ్ళాక డ్రైవర్ బస్‌ను ఆపి వేరొకరితో మాట్లాడుతున్నాడు. బస్సులో ఉన్న తల్లి కోసం బెన్నీ పరుగెత్తుకుంటూ వెళ్ళాడు. ఇది గమనించన బస్ డ్రైవర్ బస్‌ను ముందుకు పోనివ్వటంతో ఎడమవైపున బస్ ఎడ్జ్ తగిలి బెన్నీ బస్సు చక్రం క్రిందపడి తలకి తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ విషయమై బాలుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన రద్దు

-జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్

బాపట్ల,మార్చి 25, ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం చీరాల మండలం పర్యటన రద్దు అయిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ బుధవారంతెలిపారు. కనుక కలెక్టర్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 28 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు బాపట్ల జిల్లా,చీరాల మండలం లో స్వచ్ఛంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న వలసి ఉందన్నారు. అమరావతి మార్చి 28న ఏపీ ప్రత్యేక అసెంబ్లీ సమావేశము ఉన్నందున చీరాల పర్యటన రద్దు అయిందని ఆయన తెలిపారు

రేపల్లె ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీదేవి

రేపల్లె, మార్చి 25, ప్రభాతవార్త: రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారిణిగా బూసి శ్రీదేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు.కృష్ణా జిల్లాలోని కెఆర్‌సిసిలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా విధులను నిర్వర్తిస్తూ రేపల్లె ఆర్డీవో కార్యాలయానికి బదిలీ అయ్యారు.ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీదేవి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు.అందరి సహకారంతో రేపల్లె రెవెన్యూ డివిజన్ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా విధులను నిర్వర్తిస్తానని శ్రీదేవి తెలిపారు.రేపల్లె రెవెన్యూ డివిజనల్ పరిధిలోని తహశీల్దార్‌లు,డిప్యూటీ తహశీల్దార్‌లు, ఆర్డీవో కార్యాలయం ఎవో పార్వతి,మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు,మున్సిపల్ డిఇ మధుసూదన్‌రావు,ఎండోమెంట్ ఇవో డి.వెంకటప్పలాచార్యులు తదితరులు ఆర్డీవో శ్రీదేవికి అభినందనలు తెలిపారు.ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన శ్రీదేవి మర్యాదపూర్వకంగా రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు రేపల్లె నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్‌ను కలుసుకున్నారు.

గ్రామదేవత దేవాలయంలో అన్నసంతర్పణ

రేపల్లె, మార్చి 25, ప్రభాతవార్త: పాతబస్తీలోని బూరగలమ్మ అమ్మవారి పుష్కర మహాకుంభాభిషేక మహోత్సవాలు బుధవారం శాస్త్రోక్తంగా జరిగాయి.భక్తులు సమర్పించిన పవిత్ర జలాలతో అమ్మవారికి,శిఖరానికి అర్చకులు బాలాజీ,భాను సుధాకర్‌లు అభిషేకాలు,పూజలు చేశారు.ఈ సందర్భంగా ప్రముఖ పారిశ్రామిక వేత్త మోపిదేవి శ్రీనివాసరావు,నాగేశ్వరమ్మ దంపతులు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

పంటకు గిట్టుబాటు ధర దక్కాలంటే ఈఎన్‌డబ్ల్యూఆర్ మేలు

బాపట్ల,, మార్చి 25,ప్రభాతవార్త: రైతులు తాము పండించిన పంటకు గిట్టుబాటు ధర పొందలేకపోవడానికి మధ్యవర్తుల ప్రమేయమే ప్రధాన కారణమని, ఆ పరిస్థితుల నుంచి బయటపడి శ్రమకు తగ్గ ప్రతిఫలం పొందాలంటే సరైన మార్గాలను ఎంచుకోవాలని బాపట్ల వ్యవసాయ కళాశాల వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ కె.సుశీల తెలిపారు.ఐ.సి.ఏ.ఆర్. ఎస్.సి. ఉప ప్రణాళిక సహకారంతో బాపట్ల జిల్లా గిడ్డంగుల సంస్థలో కావూరివారిపాలెం రైతులకు ఎలక్ట్రానిక్ నెగోషియబుల్ వేర్ హౌస్ రశీదు పై బుధవారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూకౌలు రైతులకు సైతం అవకాశంసొంత భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులు కూడా ఈ రశీదును పొందే అవకాశం ఉందన్నారు. కౌలు రైతులు తమ గ్రామ వి.ఆర్.ఓ.ను సంప్రదించి, తమ కౌలు స్థితిని రికార్డుల్లో నమోదు చేసుకుంటే ఈ డిజిటల్ రశీదును ఉండవచ్చును అన్నారు.సమన్వయకర్త డాక్టర్ బి.అపర్ణ మాట్లాడుతూ.. రైతులు తమ పంటను పండించిన వెంటనే తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదని, గిడ్డంగుల్లో నిల్వ చేసుకుని మార్కెట్‌లో మంచి ధర వచ్చినప్పుడు విక్రయించుకోవచ్చన్నారు. శిక్షణలో భాగంగా రైతులకు జనపనార సంచులను పంపిణీ చేశారు.గిడ్డంగి ఇంచార్జి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ గిడ్డంగుల్లో పంట నిల్వ సురక్షితమని, అధికారులు పంటను పరిశీలించి డిజిటల్ రశీదు జారీ చేస్తారని తెలిపారు.ఈ రశీదు ఆధారంగా ఎకరానికి సుమారు 10 బస్తాల వరకు నిల్వ చేసుకోవచ్చని, దీనిపై బ్యాంకు నుంచి రుణాలు కూడా పొందే వీలుందని పేర్కొన్నారు.తక్కువ ఖర్చు: నిల్వ ఉంచిన ప్రతి బస్తాకు ప్రభుత్వం నిర్దేశించిన కనీస చార్జీలు మాత్రమే వసూలు చేస్తారని వివరించారు.ఈ కార్యక్రమంలో పి.జి. విద్యార్థినులు ఎం.గాయత్రి, జి. చరిష్మా మరియు కావూరివారిపాలెం గ్రామ రైతులు పాల్గొన్నారు.

చెరుకుపల్లిలో బస్ షెల్టర్ లేక నిత్యం అవస్థలు పడుతున్న ప్రయాణికులు

చెరుకుపల్లి, మార్చి 24, ప్రభాతవార్త : మారుమూల ప్రాంతాలకు సైతం ఆధునిక రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వచ్చిన ఈ రోజుల్లో కూడా అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రమైన చెరుకుపల్లిలో నేటికీ కనీస బస్ షెల్టర్ లేక ప్రయాణికులు నిత్యం నరకయాతన పడుతున్నారు. రేపల్లె తెనాలి పొన్నూరు బాపట్ల నిజాంపట్నం పట్టణాలకు రాకపోకలకు కేంద్రంగా ఉండే చెరుకుపల్లి నుండి రోజూ ఆయా ప్రాంతాలకు వందల సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. ఈ నేపద్యంలో చెరుకుపల్లి సాయిబాబా టెంపుల్, అంబేద్కర్ సెంటర్లో ఆర్టీసీ బస్సులు, ఆటో తదితర వాహనాల కోసం వందల సంఖ్యలో ప్రయాణికులు వేచి చూస్తుంటారు. ఆయా వాహనాలు వచ్చేంతవరకు ఎండైనా వానైనా నడిరోడ్డుపై నిలువు కాళ్లపై నిలబడి ఉండవలసిందే. వృద్ధులు, గర్భవతులు, బాలింతలు, చిన్నారులు, పాఠశాలలకు కళాశాలకు వెళ్లే విద్యార్థిణి, విద్యార్థులు వృత్తి ఉద్యోగ వ్యాపార , రోజువారి కూలిపనులు నిమిత్తం ఆయా ప్రాంతాలకు వెళ్లే అనేకమంది ఇక్కడినుండి పలు వాహనాల ద్వారా తమ ప్రయాణం చేస్తుంటారు. ఆయా వాహనాల కోసం గంటల తరబడి వేచి చూస్తుండడం ఇక్కడ నిత్యకృత్యం. ఇటువంటి పరిస్థి నేపథ్యంలో ప్రయాణికులు కాసేపు కూర్చోవడానికి కనీస వసతి లేకపోవడం నిజంగా దౌర్భాగ్యమైన పరిస్థితిగా భావించాల్సిందే. దశాబ్దాల కాలంగా ఈ పరిస్థితిని ప్రయాణికులు ఎదుర్కొంటూనే ఉన్నప్పటికీ అందుకు తగ్గ పరిష్కారం మాత్రం నేటికీ కార్యాచరణకు నోచుకోలేదు. అంతేకాదు వాహనాల కోసం గంటల తరబడి నిలువు కాళ్లపై నిలుచున్న ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు కనీస అవసరాలు తీర్చుకోవడానికి ఇక్కడ మరుగుదొడ్లు కూడా లేకపోవడం నేటి సమాజంలో ఇంకా ఈ దుస్థితి నెలకొనడంపై మనమందరం కూడా ఆత్మ విమర్శ చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. చిన్నపాటి విషయాలకు రోడ్డుపైకి వచ్చి నానా యాగి చేసే ఈ రోజుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని ఏ ఒక్కరూ కూడా గట్టిగా ప్రశ్నించిన దాఖలాలు లేవు. అందుకేనేమో నేటికీ ఈ సమస్యపై పాలకులు గాని, అధికారులు గాని పట్టించుకోలేదని చెప్పవచ్చు. ఈ ప్రాంతంలో పంచాయతీకి సంబంధించి నాలుగు సెంట్లు వరకు పార్కు స్థలం ఉన్నప్పటికీ అది కాస్త ఆక్రమణకు గురైంది. ఆక్రమణకు గురైన స్థలాన్ని పంచాయితీ వారు స్వాధీనం చేసుకొని ప్రయాణికుల కోసం బస్సు సెంటర్ మరియు మరుగుదొడ్లు నిర్మించమని అనేకమార్లు ఆవేదనతో విజ్ఞప్తి చేసిన పాలకులు అధికారులు నేటికీ పట్టించుకోలేదు. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఒక్కో మారు చెరుకుపల్లి నుండి ప్రయాణం చేయాలంటేనే ఆందోళన చెందవలసిన పరిస్థితి నెలకొన్నాయని పలువురు ప్రయాణికులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు , అధికారులు స్పందించి ప్రయాణికుల ప్రయోజనాలను ముఖ్యంగా కనీస అవసరాలు దృష్టిలో ఉంచుకొని బస్ షెల్టర్, మరుగుదొడ్లు నిర్మించాలని ప్రజలు, ప్రయాణికులు, వాహనదారులు సైతం విజ్ఞప్తి చేస్తున్నారు.

బాధిత కుటుంబానికి కొనకాల రవి కిరణ్ ఆర్థిక సహాయం

చెరుకుపల్లి ,మార్చి 25, ప్రభాతవార్త : మండలంలోని మెట్టగొడపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ సైనిక జవాన్ నీలి సూర్య ప్రకాష్ రావు బుధవారం మృతి చెందడం పట్ల స్థానిక నాయకులు కొనకాల రవికిరణ్ కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. మట్టి ఖర్చులు నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆయన అందజేశారు. పరామర్శించిన వారిలో తుళ్లూరు శరత్ బాబు ,కాటూరి నరసింహరావు ,దాసరి వెంకటరామయ్య ,పాగోలు తిరుపతయ్య, పేరం శంకర్, కాటూరి శివమాతయ్య, కాటూరి శ్రీనివాసరావు ,మోర్ల శ్రీనివాసరావు ,శ్రావణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భట్టిప్రోలు(రేపల్లె), మార్చి 25, ప్రభాతవార్త: భట్టిప్రోలు మండలంలోని ఓలేరు-పేటేరు క్రాస్ రోడ్డు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో రేపల్లె పట్టణంలోని 14వ వార్డుకు చెందిన నూతలపాటి బాబూరావు(71) మృతి చెందాడు. పోలీసుల కథనం ప్రకారం బుధవారం ఉదయం

9.15 గంటల సమయంలో రేపల్లె నుండి స్కూటీపై అమృతలూరు వెళ్ళేందుకు బయల్దేరి 216 జాతీయ రహదారిపైకి చేరుకోవడంతో అతివేగంగా అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తల భాగంలో తీవ్ర గాయమైంది.డ్రైవంవాహనంతో పరారయ్యాడు. క్షతగాత్రుడిని రేపల్లె ప్రభుత్వ వైద్యశాలకు తరలించే సరికి మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. మృతుని భార్య రమణ కుమారి ఫిర్యాదు మేరకు భట్టిప్రోలు ఎస్ఐ ఎం.శివయ్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సిఎం జగన్ దృష్టికి అక్రమ కేసుల వ్యవహారం

రేపల్లె, మార్చి 25, ప్రభాతవార్త: రేపల్లె నియోజకవర్గంలోని వైకాపా నాయకులు,కార్యకర్తలపై అక్రమ కేసులను నమోదు చేస్తున్న వ్యవహారాన్ని మాజీ సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దృష్టికి బుధవారం వైకాపా రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త పీటా మోహన్‌కృష్ణ తీసుకువెళ్ళారు.తాడేపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో జగన్మోహన్‌రెడ్డిని కలుసుకుని కేసులు,పోలీసుల తీరు గురించి మోహన్‌కృష్ణ వివరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షుడు ఎం.నాగార్జున పాల్గొన్నారు.

రైతులు ఫార్మర్ రిజిస్ట్రీ యాప్ ద్వారా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : ఏ డి ఏ లక్ష్మి

చెరుకుపల్లి ,మార్చి 25, ప్రభాతవార్త : ప్రతి ఒక్క రైతు ఫార్మర్ రిజిస్ట్రీ లో తప్పనిసరిగా తమ యొక్క వివరాలను నమోదు చేసుకొని ప్రభుత్వం నుండి సబ్సిడీలు, పథకాలు, సాగుబడి విధానాల పట్ల అవగాహన కలిగి సద్వినియోగం చేసుకోవాలని ఏడిఎ లక్ష్మి అన్నారు. బుధవారం మండలంలోని తూర్పు పాలెం గ్రామంలో ఆర్పిఎల్ శిక్షణ కార్యక్రమం మరియు ఆత్మ కృషోన్నతి యోజన పథకం ద్వారా వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ సాంకేతికతల పై మరియు రైతుల ఆదాయాన్ని పెంచే విధానాలపై, ప్రభుత్వం రైతులకు కల్పించే ప్రయోజనాలపై రైతులకు వివరణాత్మకంగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎండి ఫరూక్, స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితునికి ఆర్థిక సహాయం

నిజాంపట్నం, మార్చి 25, ప్రభాతవార్తః అగ్నిప్రమాదాలు సంభవించకుండా ప్రతి ఒక్కరూ వేసవి కాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య అన్నారు. మండలంలోని ఆముదాలపల్లిలో జరిగిన అగ్నిప్రమాదంలో పందరబోయిన వెంకయ్యకు చెందిన 5 ఎకరాల గడ్డివామి దగ్ధమైంది. ఈ సందర్భంగా ఆయన వెంకయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదం సంభవించాక బాధపడటంకన్నా ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవటం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, తెదెపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు : డిప్యూటీ ఎంపీడీవో

చెరుకుపల్లి ,మార్చి 25, ప్రభాతవార్త: గ్రామంలోని ప్రతి ఇంటికి సమృద్ధిగా సురక్షిత మంచినీరు అందించే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో కేజిఎ శ్రీనివాసన్ అన్నారు. బుధవారం చెరుకుపల్లి పంచాయతీ కార్యాలయంలో విలేజ్ వాటర్ సెక్యూరిటీ ప్లాన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమావేశంలో గ్రామంలో నీటి వనరుల అంచనా, నీటి అవసరం, సరఫరా లెక్కలు, వర్షపు నీటి సంరక్షణ, గ్రే వాటర్ నిర్వహణ, నీటి నాణ్యత పర్యవేక్షణ, నిధుల సమీకరణ మరియు నిర్వహణ అంశాలపై చర్చించారు. గ్రామ సభ, కమిటీలు , ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికను విజయవంతంగా అమలు చేయవచ్చునని అధికారులు తెలిపారు. సమావేశంలో అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ తప్పనిసరి

నగరం, మార్చి 25, ప్రభాతవార్త: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని నగరం ఎస్సై బండ్ల భార్గవ్ అన్నారు. బుధవారం రేపల్లె డీఎస్పీ ఆవుల సాంబశివరావు ఆధ్వర్యంలో హెల్మెట్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన

మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. 2024 మోటర్ వెహికల్ చట్టం ప్రకారం హెల్మెట్ లేకుండా వాహనం నడిపితే 1000 రూపాయలు జరిమానా, లైసెన్స్ లేకపోతే 5000 రూపాయలు, డ్రైవింగ్ చేస్తూ ఫోన్ వినియోగిస్తే 1500 రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ నెలలో నాలుగు ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల్లో మృతి చెందినట్లు తెలిపారు. ప్రజల భద్రత కోసం తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి ప్లకార్డులు ప్రదర్శించారు.

సర్పంచ్‌లకు ఘన సత్కారం

నిజాంపట్నం, మార్చి 25, ప్రభాతవార్తః

మండలంలోని 15 పంచాయితీల సర్పంచ్‌లకు బుధవారం ఘన సత్కారం నిర్వహించారు. ఎంపిపి మోపిదేవి విజయనిర్మల భర్త సీనియర్ నాయకుడైన మోపిదేవి హరనాథ్ తమ హయాంలో పనిచేసిన సర్పంచ్‌లను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సర్పంచ్‌లతో తన అనుభవాలను పంచుకున్నారు. తనకు సహకరించిన సర్పంచ్‌లందరికి, ఎంపిటిసిలకు, అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాగలక్ష్మి, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు, ఎంపిడిఓ కార్యాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం : అనగాని శివప్రసాద్

చెరుకుపల్లి ,మార్చి 25, ప్రభాతవార్త : నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే తమ ప్రథమ లక్ష్యమని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. బుధవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో చెరువు కట్టపై నిర్మించనున్న వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు.జూదీదిశిలీరీళీ(వ్రాటర్షడు డెవలప్మెంట్ కాంపోనెంట్ ప్రధానమంత్రి కృషి సించాయి యోజన)పథకం ద్వారా మంజూరైన 50 లక్షల రూపాయలు నిధులతో చెరుకుపల్లి మంచినీటి చెరువు చుట్టూ ఈ నిధులతో పనులు చేపట్టడం గ్రామస్తులకు ఎంతో ప్రయోజనకరమని ఆయన అన్నారు. తద్వారా చెరువును బాగు చేసుకోవడంతో పాటు వాకింగ్ ట్రాక్ ద్వారా గ్రామస్తులు ఉదయం సాయంత్రం శారీరక వ్యాయామ పద్ధతులు అవలంబించేందుకు ఎంతో దోహదపడుతుందన్నారు. చెరువు చుట్టూ గట్లు వెడల్పుగా బలోపేతం చేసి వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి గ్రామస్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సభాని తెలిపారు. అదేవిధంగా ప్రజల ఆహ్లాదం కోసం పార్కు, జిమ్, బెంచీలు, సోలార్ విద్యుత్తు లైట్లు కూడా ఏర్పాటు చేయనున్నట్లు డిసి చైర్మన్ ఎంఆర్కే మూర్తి తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, డిప్యూటీ ఎంపీడీవో కే జి ఎస్ శ్రీనివాసన్, టిడిపి నాయకులు తాత ఏడుకొండలు, మల్లాది రామకృష్ణ ,సొంటి సుబ్బయ్య, కొడాలి శ్రీనివాసరావు, కొనకాల రవి కిరణ్, ఆరేపల్లి పార్వతి, మర్రివాడ పావని, సీతా రెడ్డి, దివి శ్రీనివాసరావు, కందుల వెంకటేశ్వరరావు, ఆళ్ల విజయభాస్కర్, లీలా కృష్ణ ,రాజేష్, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి వనరుల వినియోగం పై ప్రణాళిక

నగరం, మార్చి 25, ప్రభాతవార్త: గ్రామాల్లో నీటి వనరుల వినియోగంపై ప్రణాళిక సిద్ధం చేయాలని ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్పంచులకు, వార్డు మెంబర్లకు నీటి భద్రతా ప్రణాళిక పై ఒక యాక్షన్ ప్లాన్ తయారు



చేయడానికి ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో నీటి వనరులను అంచనా వేస్తూ ప్రజలకు ,పశువులకు మరియు ఇతర అవసరాలకు సరిపడా నీటిని నిరంతరాయం అందించడానికి ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో డి. శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో అభిద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలో అధునాతన సాంకేతికతను ఉపయోగించాలి

నగరం ,మార్చ్ 25, ప్రభాతవార్త: వ్యవసాయంలో అధునాతన సాంకేతికత ఉపయోగించి రైతులు లాభాలు పొందాలని రేపల్లె వ్యవసాయ సంచాలకులు ఏ. లక్ష్మీ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని చిన్నమట్లపూడి రైతు సేవా కేంద్రంలో రైతులకు ఆధునిక సాంకేతికత నైపుణ్యాలతో సాంప్రదాయ వ్యవసాయంతో సుస్థిరతపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏపీ ఎయిమ్స్ మరియు దాని వినియోగాన్ని వివరించి, అప్లికేషన్ లో ఏఐ ఆగ్రోనోమిస్ట్ ,వాతావరణం నివేదిక ,పంటల బుకింగ్ నివేదిక పంట సాగు గైడ్ మొదలైన అంశాలు వివరించారు. సాయిల్ హెల్త్ కార్డులు ప్రాముఖ్యతను, నానో యూరియా ఎరువులు మరియు సాంప్రదాయ ఎరువుల మధ్య తేడాల గురించి రైతులకు తెలియపరిచారు. పంటల సాగు దశలో నానో ఎరువులు వినియోగం పంటల నాణ్యత మరియు ప్రమాణాన్ని మెరుగుపరుస్తుంది అని రైతుల సాగు ఖర్చు తగ్గిస్తుందని డ్రోన్ ల వినియోగం సాగునీరు అందించే పద్ధతులు ఐ ఎన్ ఎమ్, ఐపిఎం పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి. రమేష్ బాబు, ఏమ్ ఏఒ, ఏ డి ఏ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

32 సవరణలకూ గ్రీన్‌సిగ్నల్

సహకార డివిడెండ్ ఆదాయంపై మూడేళ్లు పన్ను మినహాయింపు: ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

ఏప్రిల్ 1 నుంచి 'కొత్త ఐటి చట్టం 2025' అమల్లోకి

న్యూఢిల్లీ, మార్చి 25: లోక్‌సభ 32 ప్రభుత్వ సవరణలతో కూడిన ఆర్థిక బిల్లు 2026ను బుధవారం ఆమోదించింది.ఆర్థిక బిల్లు 2026 ఆమోదంతో, బడ్జెట్ ఆమోద ప్రక్రియలో తన వంతు బాధ్యతను లోక్‌సభ పూర్తి చేసింది. ఇక ఇప్పుడు ఎగువ సభ అయిన రాజ్యసభ ఈ బిల్లును పరిశీలిస్తుంది. రాజ్యసభ ఈ బిల్లును ఆమోదించిన తర్వాత, 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రక్రియ పూర్తిగా ముగుస్తుంది. దేశ ఆర్థిక విధానాలు, పన్నుల రూపకల్పనలో ఈ బిల్లు ఆమోదం అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్ర బడ్జెట్ 202627 ప్రకారం, మొత్తం వ్యయం రూ.53.47లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. ఇది మార్చి31తో ముగిసే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 7.7శాతం అధికం. రాబోయే ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన మొత్తం మూలధన వ్యయం రూ.12.2 లక్షల కోట్లుగా ఉంది. ఈ బడ్జెట్ ద్వారా స్థూల పన్ను ఆదాయ వసూళ్లు రూ.44.04 లక్షల కోట్లు గానూ, స్థూల రుణ సేకరణ రూ.17.2 లక్షల కోట్లుగానూ ఉండవచ్చని ప్రతిపాదించారు. 2027 ఆర్థిక సంవత్సరానికి ద్రవ్య లోటు జిడిపిలో 4.3శాతంగా ఉంటుందని అంచనా వేశారు. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉన్న 4.4శాతం కంటే తక్కువ. చిన్న సభ్యులకు ప్రయోజనం సమకూర్చడం, సహకార రంగాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా జాతీయ సహకార సమాఖ్యల డివిడెండ్ ఆదాయంపై మూడేళ్ల పన్ను మినహాయింపును ప్రభుత్వం ప్రకటించింది. లోక్‌సభలో ఫైనాన్స్ బిల్లు చర్చ సందర్భంగా ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ, ఈ పన్ను మినహాయింపు చిన్న సహకార సభ్యుల ఆదాయాలను పెంచడానికి,ఈ రంగంలో మరింత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి సహాయపడుతుందని వివరించారు. దేశంలో ఉద్యోగాల కల్పన, ఆర్థిక వృద్ధికి తోడ్పడటంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు (ఎంఎస్ ఎంఇ), రైతులతోపాటు సహకార సంఘాలు కూడా కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సమ్మిళిత అభివృద్ధిఎంఎస్ఎంఇలు, రైతులు, సహకార సంఘాలను బలోపేతం చేయడం అత్య వసరమ న్నారు. ఈ రంగాలు భారతదేశ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు వెన్నెముకగా నిలుస్తాయి. ఇవి వివిధ పరిశ్రమలు, ప్రాంతాలలో ఉపాధికల్పనకు సహాయపడతాయి అని పేర్కొన్నారు. ఫైనాన్స్ బిల్లులో డేటా సెం టర్ సేవలకు సంబంధించిన ఒక కొత్త నిబం ధనను కూడా ఆర్థిక మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. సేఫ్ హార్బర్ నిబంధన ప్రకారం, సంబంధిత విదేశీ సంస్థలకు ఇటువంటి సేవలను అందించే భారతీయ నివాస కంపెనీలకు ఖర్చులపై 15శాతం మార్జిన్‌ను అనుమతిస్తారు. "దీని వల్ల భారతదేశంలోని కార్యకలాపాలు నిజమైనవిగా, లాభదాయకంగా ఉండేలా చూడటంతోపాటు, నిజమైన వ్యాపారా కార్యకలాపాలు లేని డొల్ల సంస్థల ఏర్పాటును నిరుత్సాహపరుస్తుంది అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థికవ్యవహారాలపై ఉన్న ఆందోళనలను ఉద్దేశించి మాట్లాడుతూ, కొన్ని సందర్భాలలో కేంద్రం సెస్సులు, సర్‌చార్జీల ద్వారా వసూలు చేసిన దానికంటే ఎక్కువగా ఖర్చుచేసిందని, ఇది నిధులు ప్రజా సంక్షేమం వైపు మళ్లించబడుతున్నాయని సూచిస్తోందన్నారు. సాంకేతిక లోపాలపై విధించే జరిమానాలను ఇకపై స్థిరరుసుములుగా మార్చనున్నట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. 'ఈ చర్యవ్యాపారాలకు అనిశ్చితిని తగ్గించి, నిబంధనల పాటింపును సులభతరం చేస్తుందని భావిస్తున్నాము" అని పేర్కొన్నారు. మరో చర్యగా, విమానాశ్రయాల్లో వివాదాలను తగ్గించడానికి ప్రభుత్వం ప్రయాణికుల అలవెన్సులను హేతుబద్ధీకరించింది. ఈ చర్యలు కీలక రంగాలను బలోపేతం చేయడం, వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరచడం, ఆర్థిక వృద్ధి సమాజంలోని విస్తృత వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా చూడటం లక్ష్యంగా పెట్టుకున్నాయని ఆర్థిక మంత్రి వివరించారు.

ఏప్రిల్ 1 నుంచి 'కొత్త ఐటీ చట్టం 2025' అమల్లోకి

భారత్‌లో కొత్తఆదాయపు పన్ను చట్టం-2025ను తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. దశాబ్దాల నాటి 1961 చట్టం స్థానంలో ఈ కొత్త చట్టం ఏప్రిల్ 1నుంచి అమల్లోకి రానుంది. అయితే, ఈ మార్పు కారణంగా ప్రస్తుత పన్ను రిటర్నుల ఫైలింగ్‌పై చెల్లింపుదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఏడాది ఫైలింగ్ ప్రక్రియ మొత్తం ప్రస్తుతం అమల్లో ఉన్న 1961 చట్టం ప్రకారమే కొనసాగుతుందని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కొత్త చట్టం అమలుపై నిపుణులు కీలక వివరణ ఇచ్చారు.

ఐఆర్‌సిటిసి పోర్టల్‌లో 3కోట్లు పైగా నకిలీ ఖాతాలు తొలగింపు

ఈ యేడాదిలో 75వేలకు పైగా ప్రత్యేక రైళ్లు నడిపాం: లోక్‌సభలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 25: రైలు టిక్కెట్లను విక్రయించే దళారులతో వ్యవహరించే ప్రయత్నాల్లో భాగంగా ఐఆర్‌సిటిసి పోర్టల్ నుంచి మూడు కోట్లకు పైగా నకిలీ ఖాతాలను తొలగించామని, రైళ్లలో దాదాపు 78 శాతం సీట్లు నాన్-ఎసి కేటగిరీకి చెందినవేనని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం తెలిపారు. ప్రజలకు సౌకర్యవంతమైన, సరసమైన సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని నొక్కిచెబుతూ, ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు 75,000కు పైగా ప్రత్యేక రైళ్లను నడిపినట్లు కూడా మంత్రి తెలిపారు. లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో సుదూర రైళ్లలో రద్దీకి సంబంధించిన అనుబంధ ప్రశ్నలకు వైష్ణవ్ సమాధానమిచ్చారు. రైలు టిక్కెట్లను దళారులు అమ్ముతున్న సమస్యను అరికట్టడానికి చర్యలు తీసుకున్నామని, ఐఆర్‌సిటిసి పోర్టల్ నుంచి మూడు కోట్లకు పైగా నకిలీ ఖాతాలను తొలగించామని ఆయన తెలిపారు. నిజమైన ప్రయాణికులకు రైలు టిక్కెట్లు అందుతున్నాయని ఆయన పునరుద్ఘాటించారు. రైళ్లలోని కోచ్‌లలో సుమారు 70 శాతం జనరల్, స్లీపర్ కోచ్‌లు కాగా, 78 శాతం సీట్లు నాన్‌ఏసీ కేటగిరీకి చెందినవి.రద్దీఎక్కువగా ఉండే సీజన్లలో మరిన్ని రైళ్లను నడపడం గురించి ఆయన మాట్లాడుతూ, యుపిఏ ప్రభుత్వంతో పోలిస్తే తమ ప్రభుత్వం ఎక్కువ సంఖ్యలో ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టిందని చెప్పారు. రైల్వే భద్రతపై దృష్టి పెట్టడం వల్ల తత్ఫలితంగా జరిగే ప్రమాదాలు 90 శాతం తగ్గాయని కూడా మంత్రి తెలిపారు. అంతకుముందు, ఈ నెలలో కన్ను మూసిన మాజీ సభ్యులు విష్ణు మోడీ, దత్తా మేఘేలకు కూడా సభనివాళి అర్పించింది. దివంగత ఆత్మలకు గౌరవ సూచకంగా, సభ్యులు, స్పీకర్ ఓం బిర్లా కూడా కొద్దిసేపు మౌనం పాటించారు.

గ్యాస్ సంక్షోభంపై విపక్ష ఎంపీల నిరసన

న్యూఢిల్లీ, మార్చి 25: పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో పెరుగుతున్న ప్రపంచ ఆందోళనలు, ఎల్‌పిజి సరఫరా కొరతపై ప్రతిపక్ష ఎంపీలు బుధవారం పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ అధినేత మల్లికార్జున్ ఖర్గే, ఎన్‌సిపి (ఎస్‌పి)కి చెందిన సుప్రియా సూలే, ఎన్‌సిపికి చెందిన ధర్మేంద్ర యాదవ్, సిపిఐ ఎంఎల్‌కు చెందిన సుదామా ప్రసాద్, డిఎంకెకు చెందిన టి.సుమతి, జెఎంఎంకు చెందిన మహువా మాజీతో సహా సీనియర్ ఎంపీలు తమ నిరసనను తెలియజేయడానికి మకర ద్వారం వద్ద ఆందోళన చేపట్టారు. "ఖాళీ సిలిండర్లు, వట్టి వాగ్దానాలు" అని రాసి ఉన్న ఒక పెద్ద బ్యానర్‌ను పట్టుకుని, తగినంత గ్యాస్ సిలిండర్‌లు సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ ఎంపీలు నినాదాలు చేశారు. పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఎల్‌పిజి కొరతఏర్పడిన విషయం తెలిసిందే. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలతో ఇంధన సరఫరా గతిశీలతను ప్రభావితంచేశాయి.దీంతోఎల్‌పిజి, సిఎన్‌జి, పైపుల ద్వారా సరఫరా చేసే వంటగ్యాస్ కోసం దేశీయంగా ఉత్పత్తి అయ్యే సహజ వాయువు వినియోగానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి, ఆ దిశగా చర్యలు తీసుకుంటోంది.

రోడ్డుప్రమాదంలో నటి మోడల్ హర్షల్ కాలియా దుర్మరణం

జైపూర్, మార్చి 25: ప్రముఖ నటి, మోడల్ హర్షిల్ కాలియా (30) ఘోర రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆమె ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టి బోల్తా పడటంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆమె తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. సోమవారం రాత్రి 11:30 గంటల సమయంలో జైపూర్‌లోని షిప్రా పత్ రోడ్డులో ఈ ప్రమాదం జరిగింది. పని ముగించుకుని ఇంటికి తిరిగి వస్తుండగా, ఆమె నడుపుతున్న కారు ఒక మలుపు వద్ద అదుపుతప్పి డివైడర్‌పైకి ఎక్కి బోల్తా పడింది. ఈ దృశ్యాలు సమీపంలోని సీసీటీవీ కెమెరాలో రికార్డయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, కారును సరిచేసి హర్షిల్‌ను బయటకు తీశారు. వెంటనే ఆమెను సమీపంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె తలకు తీవ్ర గాయాలవడంతో చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు ప్రకటించారు.

కాంగ్రెస్ ఆఫీసు ఖాళీ చేయాలని నోటీసులు

న్యూఢిల్లీ, మార్చి 25: ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి చిరునామాగా ఉన్న రాజధానిలోని అక్బర్ రోడ్ కార్యాలయం ఖాళీచేయాలని ఢిల్లీ ఎస్టేట్స్ శాఖ నోటీసులు ఇచ్చింది. ఈనెల 28లోగా ఆ భవనాన్ని ఖాళీ చేయాలని స్పష్టం చేసింది. 1978 నుంచి అంటే గత 48 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ జాతీయ కార్యకలాపాలకు 24, అక్బర్ రోడ్ భవనం కేంద్రంగా ఉంది. ఈ కార్యాలయంతో పాటు, 5 రైసినా రోడ్‌లో ఉన్న ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆఫీస్‌ను కూడా ఖాళీ చేయాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ఢిల్లీలోని కోట్లా మార్గ్‌లో ఇందిరా

భవన్ పేరుతో కొత్త జాతీయ కార్యాలయాన్ని నిర్మించుకుంది. గత ఏడాదే సోనియా గాంధీ దీనిని ప్రారంభించారు. నిబంధనల ప్రకారం, రాజకీయ పార్టీకి సొంత భవనం సమకూరిన తర్వాత ప్రభుత్వ బంగ్లాను ఖాళీ చేయాల్సి ఉంటుంది. అయితే అక్బర్ రోడ్‌తో ఉన్న చారిత్రక అనుబంధం వల్ల పార్టీ కార్యకలాపాలు ఇంకా అక్కడి నుంచే కొనసాగుతున్నాయి. తాజా ప్రభుత్వ నోటీసులపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆరోపిస్తోంది. భవనాన్ని బలవంతంగా ఖాళీ చేయించకుండా నిరోధించేందుకు, మరికొంత సమయం పొందేందుకు న్యాయపరమైన మార్గాలను అన్వేషిస్తోంది. ఈ విషయంలో కోర్టును ఆశ్రయించే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు అంటున్నాయి.

ఈశాన్య సరిహద్దుల్లో 'బోర్డర్ బ్రూ కేఫ్'

ఇటానగర్, మార్చి 25: భారత సైన్యం అరుణాచల్ ప్రదేశ్‌లోని మారుమూల సరిహద్దు ప్రాంతంలో ఆపరేషన్ సద్భావనలో భాగంగా తవాంగ్ జిల్లా జెమితాంగ్ గ్రామంలో బోర్డర్ బ్రూ కేఫ్ పేరిట ఓ కాఫీ షాప్ ను ప్రారంభించింది. స్థానిక గిరిజన సమాజ అభివృద్ధి, పర్యాటకాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. ఈ కేఫ్ ద్వారా స్థానిక మోన్పా గిరిజన తెగ వారికి సాధికారత కల్పించడం, స్థిరమైన జీవనోపాధి అవకాశాలు సృష్టించడం ముఖ్య ఉద్దేశం. ఈ కేఫ్ నిర్మాణంలోనే ఒక ప్రత్యేకత ఉంది. జెమితాంగ్ లోయ గుండా ప్రవహించే న్యామ్జంగ్ చు నదిపై, వాడకంలో లేని పాత బ్రైలీ వంతెన మీద దీనిని నిర్మించారు. ఒక వారసత్వ కట్టడాన్ని ఆధునిక అవసరాలకు అనుగుణంగా మార్చి వినియోగించడం ఈశాన్య రాష్ట్రాల్లోనే ఇది మొదటిసారని రక్షణ శాఖ ప్రతినిధి లెఫ్టినెంట్ కల్నల్ మహేంద్ర రావత్ తెలిపారు. ఈ కేఫ్ ఈ సుందరమైన సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించే పర్యాటకులకు ఒక ఐకానిక్ గమ్యస్థానంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తద్వారా స్థానిక సంస్కృతి, సంప్రదాయాలు, ఆతిథ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయవచ్చని వివరించారు. భారత సైన్యం కేవలం 31 రోజుల రికార్డు సమయంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం విశేషం. ఇది సైన్యం యొక్క అద్భుతమైన ప్రణాళిక, సమన్వయం, కార్యనిర్వహణను ప్రతిబింబిస్తుంది. ఆపరేషన్

సద్భావన యొక్క ముఖ్య ఉద్దేశమైన పొరసైనిక సంబంధాలను బలోపేతం చేయడానికి, సరిహద్దు కమ్యూనిటీల సామాజికఆర్థికాభివృద్ధికి దోహదపడటానికి ఈ చొరవ ఎంతగానో ఉపయోగపడుతుంది.

మంటల్లో పశ్చిమాసియా

శాంతిచర్చలతో ఎలాంటి సంబంధంలేదు: ఇజ్రాయెల్

టెల్ అవీవ్, మార్చి 25: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలను తగ్గించేందుకు అమెరికా చేస్తున్న శాంతి ప్రయత్నాలకు ఇజ్రాయెల్ గట్టి షాకిచ్చింది. ఇరాన్‌తో అమెరికా జరుపుతున్న చర్చలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, ఆ దేశంపై తమ సైనిక దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. తమ దేశ భద్రతకు ఇరాన్, దాని అనుబంధ సంస్థల నుంచి ముప్పు పొంచి ఉన్నంత కాలం ఈ వైఖరి మారదని తేల్చి చెప్పింది. ఇటీవల ఇరాన్ నూతన సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన మొజ్తబా ఖమేనీ శాంతి దిశగా మొగ్గు చూపుతున్నారనే వార్తలు వస్తున్న తరుణంలో ఇజ్రాయెల్ ఈ ప్రకటన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.ఇజ్రాయెల్ తాజా నిర్ణయంతో పశ్చిమాసియాలో శాంతి ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

కాల్పుల విరమణ చర్చలకు ఇరాన్ షరతులు

టెహ్రాన్, మార్చి 25: కాల్పుల విరమణ చర్చలను తిరిగి ప్రారంభించేందుకు ఇరాన్ అత్యంత కఠినమైన షరతులను అమెరికా ముందు ఉంచింది. గల్ఫ్‌లోని అమెరికా సైనిక స్థావరాలన్నింటినీ పూర్తిగా మూసి వేస్తేనే చర్చలకు సిద్ధమని స్పష్టం చేసింది. ఇరాన్‌లో ఇటీవల బలపడిన ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ ఈ చర్చల వైఖరిని నిర్దేశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇరాన్ కేవలం సైనిక స్థావరాల మూసివేతతోనే సరిపెట్టలేదు. తమపై అమెరికా, ఇజ్రాయెల్ చేసిన దాడుల వల్ల జరిగిన నష్టానికి పూర్తి పరిహారం చెల్లించాలని కూడా డిమాండ్ చేస్తోంది. వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య ప్రస్తుతం ప్రత్యక్ష చర్చలు జరగడం లేదు. పశ్చిమాసియాలోని మధ్యవర్తుల ద్వారా ఇరు దేశాలు పరోక్షంగా తమ సందేశాలను ఇచ్చిపుచ్చు కుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ తన డిమాండ్ల జాబితాను పంపింది. ఇరాన్ పెడుతున్న ఈ షరతులు హాస్యాస్పదంగా, అవాస్తవికంగా ఉన్నాయని అమెరికా అధికారులు కొట్టిపారేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ కథనం పేర్కొంది. ఇరాన్ ఇంత కఠిన వైఖరితో ఉండటంతో ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడం గతంలో కంటే మరింత కష్టతరం కావచ్చని అరబ్, అమెరికా అధికారులు అభిప్రాయ పడుతున్నారు. ఇరాన్ డిమాండ్లతో చర్చలకు దిగుతుండటంతో దౌత్యపరమైన మార్గాలు మరింత సంక్లిష్టంగా మారాయి.

వైఫల్యాలు కప్పిపుచ్చుకుంటున్న అమెరికా

ఇరాన్ సైనికదళాల చీఫ్ ఎద్దేవా

టెహ్రాన్; మార్చి 25: పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నడుమ ఇరాన్, అమెరికాకు తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్ఇజ్రాయెల్ ఘర్షణలో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు అమెరికా ప్రయత్నిస్తోందని ఇరాన్ సైనిక దళాల చీఫ్ ఆరోపించారు. ఓటమిని ఒక దౌత్యపరమైన ముందడుగుగా చిత్రీకరించే ప్రయత్నాలను మానుకోవాలని ట్రంప్ కు హితవు పలికారు. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులను నిలువరించడంలో అమెరికా విఫలమైందని, ఆ నిస్సహాయతను ఇప్పుడు ప్రపంచం ముందు ఒక విజయంగా ప్రచారం చేసుకోవాలని చూస్తోందని ఆయన విమర్శించారు. తమ దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవడానికి ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని, శత్రువుల ఎత్తుగడలను తిప్పికొట్టే పూర్తి సైనిక సామర్థం తమకు ఉందని ఆయన స్పష్టం చేశారు.

అజిత్‌పవార్ విమాన ప్రమాదం ఓ కుట్ర

బెంగళూరులో జీరో ఎఫ్ఐఆర్‌కు ఫిర్యాదు చేసిన రోహిత్ పవార్

బెంగళూరు, మార్చి 25: మహారాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ విమాన ప్రమాద మృతి కేసు కీలక మలుపు తీసుకుంది. ఇది ప్రమాదం కాదని, ఓ పెద్ద క్రిమినల్ కుట్ర అని ఆరోపిస్తూ ఆయన మేనల్లుడు, ఎన్‌సిపి(ఎస్‌పి) ఎమ్మెల్యే రోహిత్ పవార్ బెంగళూరులో జీరో ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. మహారాష్ట్ర పోలీ సులు కేసు నమోదు చేయడంలో విఫలమ వడంతోనే తాను ఇక్కడ ఫిర్యాదు చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. జనవరి 28న బారామతి సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్‌తో సహా ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై విచారణ జరపాలని కోరుతూ ఫిబ్రవరిలో మహారాష్ట్రలోని పలు పోలీస్ స్టేషన్లను ఆశ్రయించినా ఫలితం లేకపోయిందని రోహిత్ పవార్ తెలిపారు. పోలీసులు కేవలం ప్రమాద మృతి నివేదిక మాత్రమే పరిశీలిస్తున్నారని చెప్పడంతో, ఆయన బెంగళూరులోని హై గ్రౌండ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

డాక్టర్ మాగంటి మురళీమోహన్ ద్వితీయ నాటకోత్సవాలు

గుంటూరు కల్చరల్,మార్చి 25,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ మాగంటి మురళీమోహన్ ద్వితీయ నాటకోత్సవాలు మూడురోజుల పాటు గుమ్మడి శ్రీమన్నారాయణ కళాసమితి ,వై.కే.నాగేశ్వరరావు నాటక కళాపరిషత్ 9వ వార్షికోత్సవాలు సందర్భంగ మార్చి 28,29,30వ తేదీల్లో నిర్వహించనున్నట్లు రామకృష్ణ ప్రసాద్ కాటగడ్డ,బొప్పన నరసింహారావు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొదటి రోజు చైర్మన్, సృజనాత్మకత సంస్కృతి సమితి,ఆంధ్రప్రదేశ్ పి.తేజస్వినికి డాక్టర్ మురళీమోహన్ రంగస్థల పురస్కారం,మద్దుకూరి క్రియేషన్స్ ,చిలకలూరి పేట వారి మాయింట్లో మహాభారతం నాటిక (రచన,దర్శకత్వం మద్దుకూరి రవీంద్రబాబు) ప్రదర్శించబడుతుందన్నారు.రెండోరోజు ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రంగస్థల పురస్కార ప్రధానం అనంతరం పి.భవాని ప్రసాద్ రచించి, పొలిమెట్ల సుబ్బారావు దర్శకత్వం వహించిన మల్లేశ్వరీ ఆర్ట్స్,హైదరాబాద్ బారి, నువ్వోసగం నేనోసగం నాటిక ప్రదర్శించబడుతుందన్నారు.

ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్‌కు మెయిల్ ద్వారా బెదరింపులు

16 కిలోల ఆర్డీఎక్స్ ఐఇడిలు అమర్చాం..

న్యూఢిల్లీ, మార్చి 25: ఢిల్లీఅసెంబ్లీకి మరోసారి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చింది. ఢిల్లీ అసెంబ్లీలో 16 కిలోల ఆర్డీఎక్స్ ఐఈడీలు అమర్చామని, వాటిని మధ్యాహ్నం 01.40 గంటలకు పేల్చేస్తామని ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకు బుధవారం మెయిల్ వచ్చింది. ఈ విషయాన్ని పోలీసులకు, ఉన్నతాధికారులకు స్పీకర్ ఓఎస్‌డీ తెలిపారు. అతడి ఫిర్యాదుతో పోలీసులు, భద్రతా సిబ్బంది అప్రమత్తమ య్యారు. ఢిల్లీ పోలీసులు, డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్, డిస్పోజబుల్ టీమ్స్ సహా భద్రతా సిబ్బంది అసెంబ్లీ ప్రాంగణం చేరుకుని గట్టి భద్రతా చర్యలు చేపట్టారు. ప్రాంగణమంతా తనిఖీలు చేశారు. ప్రతి మూలలో, మొక్కలు, చిన్న కుండలు సహా ప్రతి చోటా వెతుకుతున్నారు. అసెంబ్లీకి వచ్చే ప్రజాప్రతినిధులు, మీడియా, సందర్శకుల రక్షణ కోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. 16 కిలోల ఆర్డీఎక్స్ ఉందని పేర్కొన్న నేపథ్యంలో మరింత అప్రమత్తంగా ఉన్నారు. అయితే, ఢిల్లీ అసెంబ్లీకి బాంబు బెదిరింపు రావడం ఇదే మొదటిసారి కాదు. మంగళవారం కూడా ఇదే తరహా బెదిరింపు మెయిల్ వచ్చింది. అది కూడా ఢిల్లీ అసెంబ్లీ స్పీకర్ విజేందర్ గుప్తాకే. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా, ఢిల్లీ సీఎం రేఖా గుప్తా సహా ప్రముఖుల్ని చంపుతామని బెదిరింపు మెయిల్ వచ్చింది. దీంతో ముందురోజు కూడా తనిఖీలు చేసి, గట్టి భద్రత ఏర్పాటు చేశారు. వరుస బెదిరింపుల నేపథ్యంలో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఢిల్లీ అసెంబ్లీలో ప్రస్తుతం బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయి. బెదిరింపు మెయిల్స్ వస్తున్నప్పటికీ సమావేశాలు మాత్రం నిరంతరాయంగా కొనసాగుతుండటం విశేషం.

వందేమాతరం గీతాలాపన తప్పని సరికాదు: పిటిషన్ తిరస్కరించిన సుప్రీం

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రభుత్వ అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం వందేమాతరం పాడా లంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యు లర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచా రించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయ మూర్తి సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటి ఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు అని కోర్టు వ్యాఖ్యానించింది. పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉందని ఆయన నివేదించారు. పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది.

మహిళా అభివృద్ధికి టెక్నాలజీ దోహదం

- వర్క్‌షాప్‌లో ప్రొఫెసర్ అశోక్‌కుమార్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి24, ప్రభాతవార్త: మహిళలు అన్నిరంగాలలో రాణిస్తున్నారని మరింత మెరుగైన వృద్ధి, సాధికారతకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోవాలని యూజిసి వర్సిటీ కోఆర్డినేటర్ ఆచార్య వై.అశోక్‌కుమార్ పేర్కొన్నారు. వర్సిటీలోని సోషియాలజీ అండ్ సోషల్‌వర్క్ విభాగం ఆధ్వర్యంలో రూసా 2.0 సహకారంతో 'ఇండియ

హెచ్ పివి టీకా పై అపోహలు వద్దు

- ఉప జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారిణి డాక్టర్ అన్నపూర్ణ

తెనాలి మున్సిపాలిటీ, మార్చి25,(ప్రభాతవార్త): మహిళలను గర్భాశయ ముఖ క్యాన్సర్ నుండి రక్షించడానికి ఇవ్వబడే హెచ్ పివి వ్యాక్సిన్ పై అపోహలు వద్దని, ఇది

పూర్తిగా సురక్షితమైనదని తెనాలి ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ పేర్కొన్నారు. గర్భశయ ముఖ కాన్సర్ భారత దేశములో మహిళ లో రెండవ అత్యంత సాధారణ కేన్సర్ అని ,హెచ్పివి అనేది కూడా ఒక వైరస్అని అన్నారు. కొన్ని రకాల వైరస్ లు ముఖ్యముగా హెచ్పివి 16, హెచ్పివి 18 ఎక్కువ కేసులకు కారణమన్నారు.ఈ టీకాను14 సంవత్సరములు పూర్తి చేసి,15 సంవత్సరములు పూర్తికాని అమ్మాయిలకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.0.5 ఎం.ల్ వ్యాక్సిన్ ను ఎడమ చేతి కండరము లోనికి ఇవ్వడము జరుగుతుందని తెలిపారు.వాక్సిన్ అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ఇవ్వడం జరుగుతుందని చెప్పారు..ఇంజక్షన్ ఇచ్చిన చోట నొప్పి, ఎర్రదనం, వాపు, తేలికపాటి జ్వరం వంటి లక్షణాలు కనిపించవచ్చునీ,. ఇవి సాధారణముగా 23 రోజుల లో తగ్గిపోతాయని. తెలిపారు. టీకా ఇచ్చిన తరువాత ప్రతి అమ్మాయిని కనీసం 30 నిముషాలు వైద్యుల పర్యవేక్షణలో ఉంచాలనీ అన్నారు.టీకా సురక్షితముతో పాటు, ప్రభావ వంతమైనదనీ చెప్పారు. భవిష్యత్తు లో గర్భాశయ ముఖ కాన్సర్ ను నివరించడానికి హెచ్పివి వ్యాక్సిన్ కీలక మైనదని తెలిపారు.కావున తల్లితండ్రులు తమ అర్హత గల అమ్మాయిలకి తప్పనిసరిగా టీకాను ఇప్పించ వలసినదిగా తెనాలి డివిజన్ ఉప వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ సూచించారు. సమావేశంలో నందులపేట పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ షేక్ ఇమ్రాన్ భాష, సమాజ ఆరోగ్య అధికారి ఆళ్లగడ్డ వెంకటేశ్వర్లు, ఆరోగ్యవిస్తరణాధికారి అందె బాలచంద్రమోళి, హెల్త్ విజిటర్ చింతల ప్రసన్న పుష్పలత , సచివాలయ ఆరోగ్య కార్యదర్శి లో చెన్ను చంద్రమ్మ ,జాగర్లమూడి నాగేశ్వరమ్మ ,హరికృష్ణ , రాము తదితరులు పాల్గొన్నారు.

ఏపిలో సినీపరిశ్రమను సంజయ్‌దత్ దత్తత తీసుకోవాల్సిందే : దర్శకుడు దిలీప్ రాజా

తెనాలి టౌన్, మార్చి25, (ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ లో సినీపరిశ్రమ అభివృద్ధిని బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ చేతిలో పెట్టాల్సిందేనని మా ఎపి వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా అభిప్రాయం వ్యక్తం చేశారు.స్థానిక మాఎపి కార్యాల్నయలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ మౌలిక సదుపాయలను ఏర్పాటు చేయమని సంజయ్ దత్ ను కోరడం సముచితమని ఆయన తెలిపారు.ముంబై నుండి సంజయదత్ అమరావతివచ్చి ముఖ్యమంత్రితో మంగళవారం చర్చలు జరపడం చూస్తుంటే పరిశ్రమను బాలీవుడ్ నటుడు దత్తత తీసుకుంటేనే అమరావతిలో సీనీపరిశ్రమకు అంకురార్పణ జరిగే సూచనలు స్పష్టగా కనిపిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.ఇటీవల మంత్రి లోకేష్ ముంబై లో సంజయ్ దత్‌ను స్వయంగా కలిసి ఆంధ్రప్రదేశ్‌లో సినీపరిశ్రమ అభివృద్ధిపై రూట్ మేప్‌ను రూపొందించినందువలనే ఈ శుభ పరిణామ చోటు చేసుకుందన్నారు.సకల హంగులతో హాలీవుడ్ సాంకేతిక నిపుణుల సలహాలను తీసుకోవలసింది గా దిలీప్ రాజా ప్రభుత్వాన్ని కోరారు.

కాటూరి ఆర్ట్ గ్యాలరీని సందర్శించిన విద్యార్థులు

ఇండస్ట్రియల్ విజిట్ లో భాగంగా సందర్శన

తెనాలి టౌన్, మార్చి25,(ప్రభాతవార్త): విజయవాడ కానూరులోని సిద్ధార్థ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ విద్యార్థులు ఇండస్ట్రియల్ విజిట్‌లో భాగంగా బుధవారం

తెనాలి శివారులోని కంచర్లపాలెం లో గల కాటూరి ఆర్ట్ గ్యాలరిని సందర్శించారు. సుమారు 100 మందికి పైగా విద్యార్థులు తమ అధ్యాపకులతో కలిసి ఈ పర్యటనలో పాల్గొన్నారు. కాటూరి ఆర్ట్ గ్యాలరీలోని వివిధ మెటీరియల్ తో తయారు చేసిన వందలాది విగ్రహాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శిల్పకళ రంగంలో వినియోగిస్తున్న పురాతన మరియు అత్యాధునిక సాంకేతికతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ముఖ్యంగా అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్‌లో భాగమైన 3దీ ప్రింటింగ్ , మరియు సిఎన్సి యంత్రాల ద్వారా శిల్పాల తయారీ విధానం ఆసక్తిగా గమనించారు. అలాగే సాంప్రదాయ శిల్పకళలో ఉపయోగించే పురాతన క్యాస్టింగ్ విధానాలు మరియు వాటి సాంకేతిక మెళకువలను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కాటూరి శ్రీ హర్ష విద్యార్థులతో ముచ్చటిస్తూ ఆధునిక శిల్పకళలో 3దీ టెక్నాలజీ ప్రాధాన్యతను వివరించారు. అడ్వాన్స్డ్ మాన్యుఫాక్చరింగ్ శిల్పకళారంగంలో తెచ్చిన విప్లవాత్మక మార్పులు, భవిష్యత్తులో ఈ రంగంలో ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉన్న అవకాశాలను ఆయన వివరించారు. గతంలో సిద్ధార్థ కళాశాలలో 3దీ మోడలింగ్‌పై ఇచ్చిన గెస్ట్ లెక్చర్‌ను ఈ సందర్భంగా అధ్యాపకులు గుర్తుచేసుకున్నారు.

ఈ పర్యటనలో సిద్ధార్థ అకాడమీ సీనియర్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. కే.శ్రీనివాస్, అసోసియేట్ ప్రొఫెసర్లు డా. కే.నాగమల్లేశ్వరరావు, డా. జె.ఢిల్లీ బాబు,గోపీనాథ్ చౌదరి పాల్గొన్నారు.సాంప్రదాయ కళలు మరియు ఆధునిక సాంకేతికతల సమన్వయాన్ని ప్రత్యక్షంగా తెలుసుకోవడం తమకు ఎంతో ఉపయోగకరమైందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభు శ్రమలు ధ్యానిస్తూ పునరుజ్జీవనం పొందుదాం

వట్టిచెరుకూరు, మార్చి 25, ప్రభాతవార్త : ప్రభు శ్రమలు ధ్యానిస్తూ పునరుజ్జీవనం పొందవచ్చని ముట్లూరు సునీత శౌరివారి దేవాలయ విచారణ గురువులు ఎం.దిలీప్ కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని నెహ్రూనగర్ కాలనీలో బుధవారం గుంటూరు మేత్రాసనం, పునీత పౌలు వారి దేవాలయ 14వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయంలో ఉదయం గం.10లకు వార్షికోత్సవ దివ్యబలి పూజను సమర్పించారు. ఈ దివ్యబలి పూజలో ముట్లూరు విచారణ గురువులు దిలీప్ కుమార్ పాల్గొని దైవసందేశాన్ని అందిస్తూ.. మనమొకటి తలస్తే దైవమొకటి తలుస్తారు. దేవుని ఆలోచనలు మానవుల ఆలోచనల వంటివి కావని, దేవుని ఆలోచనలు, మార్గములు, ప్రణాళికలు ఉన్నతంగా ఉంటాయని పేర్కొన్నారు. దేవుని స్వరాన్ని ఆలకించి క్రీస్తు బోధనలకు ఆకర్షితులై తన సమస్తాన్ని వదిలిపెట్టి దైవ చిత్తాన్ని పూర్తిగా నెరవేర్చిన పునీతులు ఎందరో ఉంటారని, వారిలో పునీత పౌలు వారు ఒకరని నొక్కానించారు. శ్రమలు దేవుడిచ్చే వరాలని, అలలు లేని సముద్రం ఉండదని, మలుపులు లేని రహదారులు ఉండవని సూచించారు. అలలే సముద్రానికి అందమని, మలుపులే రహదారులకు శోభ అని తెలియజేశారు. శ్రమలు ప్రేమకు సంకేతంమని, మహిమకు మార్గమన్నారు. ప్రభు శ్రమలు ధ్యానిస్తే పునర్జీవనం పొందుతామని వివరించారు. వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా యూత్ సభ్యులను అభినందించారు. అనంతరం దేవాలయములో దివ్య పని పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం ప్రేమ విందులో అందరూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘస్తులు

దేవాలయాన్ని రంగురంగు విద్యుత్ బల్బులతో సుందరంగా అలంకరించారు. సాయంత్రం గ్రామ ప్రధాన వీధుల్లో సంఘస్తులు, దేవాలయ పెద్దలు, యూత్ సభ్యులు బ్యాండ్ మేళాలతో తేర్లను ట్రాక్టర్లపై ఉంచి ఊరేగించారు. మధ్యాహ్న సమయంలో దేవాలయ ప్రాంగణంలో విచారణ గురువులు పి.చిన్నయ్య, పి.చిన్నప్ప, క్రీస్తు రాజు, కె.సాగర్ బాబు భక్తులకు దైవ సందేశాన్ని అందించారు. కార్యక్రమంలో దేవాలయ పెద్దలు కాకుమాను శ్రీనివాసరావు, పందిపాటి రాజేష్, కాకుమాను మోహన్రావు, వలేటి సాంబయ్య, కొంగలేటి మత్తయ్య, కాకుమాను నాగేశ్వరరావు, మఠ కన్యలతో పాటు వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై దేవుని కృపకు పాత్రులయ్యారు.

లేగ దూడల ప్రదర్శనకు విశేష స్పందన..

వట్టిచెరుకూరు, మార్చి 25, ప్రభాతవార్త : నేటి లేగదూడలే రేపటి పాడి పశువులని, లేగ దూడల పోషణ పట్ల రైతులు ప్రత్యేకశ్రద్ధ చూపాలని పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకు డాక్టర్ టి.శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని మేజర్ పంచాయతీ గ్రామం ముట్లూరు ప్రభుత్వ పశువైద్యశాల లో బుధవారం పశుసంవర్ధక శాఖ రాష్ట్రీయ గోకులం మిషన్ తరపున మేలుజాతి లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సమర్ధక పశుసంవర్ధక శాఖ ఉపసంపాలకు డాక్టర్ టి.శ్రీనివాసరావు గుంటూరు డిఎల్డిఏ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ వై.సుధాకర్, పెదనందిపాడు ప్రాంతీయ సహాయ సంచాలకులు డాక్టర్ ఎన్.శైలజ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాడి రైతులకు సంవత్సరానికి ఒక దూడ, నత్తల నివారణ మరియు లేక దూడల యాజమాన్య పద్ధతులు లింగ నిర్ధారిత వీర్యమృత యద ఇంజక్షన్ల ప్రాముఖ్యతపై వివరించారు. పాడి రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పశుసంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పశు బీమా పథకం, మినీ గోకులం, పశుగ్రాసాల సాగు, సమీకృత దానా పంపిణీ వంటి పథకాలు వినియోగించుకోవాలని కోరారు. పశువులను ఆరోగ్యవంతంగా ఉంచేందుకు వాటి పెంపకం పట్ల అవగాహన పెంపొందించుకుని గర్భకోశ వ్యాధుల పట్ల ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పశువుల మేలైన యాజమాన్య పద్ధతులను పాటించాలని తెలియజేశారు. పాడి పరిశ్రమ లాభసాటిగా సాగాలంటే లేగదూడల పెంపకంపై పశుపోషకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని వెల్లడించారు. మేలు జాతి ఉత్తమ దూడలను పోషిస్తున్న పాడి రైతులకు బహుమతులు అందజేశారు. మిగిలిన రైతులకు ప్రోత్సాహక బహుమతులు అందించారు. కార్యక్రమంలో ముట్లూరు, వట్టిచెరుకూరు, కాట్రపాడు పశు వైద్యాధికారులు డాక్టర్ జి. శివశంకర్, డాక్టర్ కె.కోటేశ్వరమ్మ, డాక్టర్ ఏ.భవ్యశాంతి, ఎల్ఎస్ఏ పాల్ ప్రసాద్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

ఎడ్ల బలప్రదర్శన పోటీల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి మున్సిపాలిటీ, మార్చి25,(ప్రభాతవార్త): తెనాలి వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో మార్చి 29వ తేదీ నుండి ఏప్రిల్ 4 వరకు జరుగనున్న ఆలపాటి శివరామకృష్ణయ్య జాతీయస్థాయి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు ప్రాంగణాన్ని తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి శాసనమండలి సభ్యులు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ బుధవారం, పార్టీ శ్రేణులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గత ఎనిమిది సంవత్సరాలుగా ఆలపాటి శివరామకృష్ణయ్య

మెమోరియల్ జాతీయ స్థాయి ఎడ్ల బల ప్రదర్శన మరియు పశుపాల ప్రదర్శన నిర్వహిస్తున్నామని ఈ సంవత్సరం అత్యంత పకడ్బందీగా భారీ స్థాయిలో ఈ ఎడ్ల బల ప్రదర్శన పోటీలను ప్రారంభిస్తున్నామని మార్చి 29వ తేదీ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, ఆరోజు పోటీలను ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్, వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద్ బాబు మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి,హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథులుగా ఈ బల ఎడ్ల బల ప్రదర్శనను ప్రారంభిస్తారని,మొత్తంగా ఈ ప్రదర్శనలో ఏడు కేటగిరి లుగా పోటీలు ఉంటాయని, ఒంగోలు జాతి ఎడ్ల బల ప్రదర్శన పోటీలు,పాల పళ్ళు పోటీలు, బండలాగుడు పోటీలు,ఇలా మొత్తం 7 కేటగిరీలు నిర్వహించబడతాయని అదే విధంగా పోటీల్లోని ప్రాంగణం పలు విభాగాలకు దివంగత పెద్దల పేర్లతో ప్రాంగణాలకు పెట్టబడుతుందని, అంతేకాకుండా రైతు సోదరులకు వ్యవసాయ పనిముట్ల ప్రదర్శనను మరియు ఆధునిక యంత్రాల స్టాల్స్ లను ఏర్పాటు చేయటం నిర్వహించబడుతుంది కావున,ఈ పోటీలకు నియోజకవర్గం నుండే కాకుండా జిల్లా వ్యాప్తంగా ప్రజలు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ ఆలపాటి విజ్ఞప్తి చేశారు.

ప్రకృతి వ్యవసాయం పై

అత్తోట రైతులకు శిక్షణ

కొల్లిపర, మార్చి 25, ప్రభాతవార్త:

కొల్లిపర మండలంలోని అత్తోట గ్రామంలో బుధవారం రైతులకు ఐపిఎం,ప్రకృతి వ్యవసాయంపై శిక్షణనిచ్చారు.ఈ సందర్భంగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.విజయబాబు మాట్లాడుతూ రైతులు అధిక ఎరువుల వాడకాన్ని తగ్గించాలని సిఫారసు మేరకే ఎరువులను వాడుకోవాలన్నారు.ఫ్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ గురించి వివరించారు.సాధారణ పద్ధతిలో దుక్కి దున్ని ఎరువులు వాడి పంట మధ్య బీడు పెట్టే ప్రక్రియలో భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గుముఖం పడుతుందని ఆయన చెప్పారు.ప్రకృతి వ్యవసాయ పంట సాగు వలన సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలిపారు.సాధారణంగా వేసవిలోని మార్చి,మే,జూన్ నెలల్లో పొలాలు బీడుగా ఉంటాయని తెలిపారు.పిఎండిఎస్‌లోని పలు పంటల ద్వారా ఆదాయం,భూమిలో పోషకాల పెంపుదలతో పాటు పశువులకు నాణ్యమైన పచ్చిమేతను పెంచేందుకు అవకాశం కల్పిస్తుందన్నారు.నవధాన్య పంటలు పశువులకు పోషక విలువలతో కూడిన పచ్చి మేతగా ఉపయోగపడతాయన్నారు.నేల గుల్ల వలన భారీ వానపాములు వృద్ధి చెందుతాయని విజయబాబు చెప్పారు.నేలలో నీటి నిల్వ

సామర్థ్యం పెరుగుతుందని నేల కోతకు గురికాదని వివరించారు.నేలలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందన్నారు.ప్రధాన పంటలో రసాయనిక వినియోగం తగ్గుతుందన్నారు.ప్రధాన పంటలో కలుపు తగ్గుతుందని చెప్పారు.ప్రధాన పంటల్లో చీడపురుగులు,తెగుళ్ళు తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందన్నారు.ఫలితంగా ప్రధాన పంటల్లో దిగుబడులు పెరుగుతాయని చెప్పారు.వాతావరణ వైవిధ్యాలు తట్టుకునే సామర్థ్యం పెరుగుతుందని తెలిపారు.రసాయన పురుగు మందులపై ఆధారపడటం తగ్గించి జీవ నియంత్రణ పద్ధతుల ద్వారా పంటలను తెగుళ్ళ నుండి రక్షించే విధానాన్ని సమగ్ర సస్యరక్షణ అని అంటారని ఆయన రైతులకు వివరించారు.ఈ విధానంతో ఖర్చు తగ్గి నాణ్యమైన దిగుబడితో పాటు దీర్ఘకాలిక నేల ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు.పురుగులను ఆకర్షించి చంపడానికి పసుపు రంగు జిగురు అట్టలు ఎకరంలో 5 నుండి 10 వరకు ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు.తెగులు సోకిన మొక్కల భాగాలను కత్తిరించి నాశనం చేయాలని చెప్పారు.వేప ఆధారిత మందులు వంటి సహజ నివారణ మార్గాలను అనుసరించాలని చెప్పారు.అధిక ఉధృతి ఉంటే రసాయనిక ఎరువులను వాడుకోవాలన్నారు.ఇటువంటి విధానాలను అనుసరించడం వలన రైతులు పర్యావరణాన్ని కాపాడుతూ పెట్టుబడి ఖర్చు తగ్గించుకుని స్థిరమైన లాభాలు పొందవచ్చని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, లాంఫామ్ శాస్త్రవేత్త మనోజ్‌కుమార్,ఆయిల్‌ఫామ్ ఎఫ్ఎఫ్ఎఫ్ కంపెనీ జోనల్ మేనేజరు వరదరాజులు,అభ్యుదయ రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న

ఎమ్మెల్యే గళ్ళా మాధవి దంపతులు

గుంటూరు, మార్చి25,ప్రభాతవార్త : తిరుపతిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారు,భర్త గళ్ళా రామచంద్రరావు గారితో కలిసి దర్శించుకున్నారు.ఎమ్మెల్యే గళ్ళా మాధవి గారితో పాటు టీడీపీ కార్పొరేటర్లు కూడా స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆలయ అర్చకులు వారికి తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ తిరుమలలో స్వామివారి దర్శనం పొందడం ఎంతో అదృష్టకరమని, ప్రజల ఆశీర్వాదాలతో మరింత సేవ చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం, గుంటూరు అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని, స్వామివారి ఆశీస్సులతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.

28న అవగాహనలో జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డితో ముఖాముఖి

గుంటూరు కల్చరల్,మార్చి 25,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో గత 50సంవత్సరాలుగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ సామాజిక,రాజకీయ విశ్లేషకులు జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి తో ముఖాముఖి కార్యక్రమం మార్చి 28 శనివారం సాయంత్రం 6గంటలకు సంస్థ కార్యాలయంలో నిర్వహించబడుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.ప్రధానంగా యుద్ధాల వల్ల ఎవరికి లాభం,ఓటర్లు ప్రభుత్వాలను ఎన్నుకుంటారా? ప్రభుత్వాలే ఓటర్లను ఎన్నుకుంటారా? ప్రధాన పార్టీల తీరుతెన్నులు తదితర విషయాలపై వివరించగా మాట్లాడతారని,ఈ కార్యక్రమానికి అందరూ హాజరు కావలసిందిగా అవగాహన సంస్థ విజ్ఞప్తి చేస్తుంది.

ది తెనాలి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం

తెనాలి టౌన్, మార్చి25,(ప్రభాతవార్త): పట్టణంలోని కొత్తపేట లోగల ది.తెనాలి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సర్వసభ్య సమావేశం బుధవారం బ్యాంక్ ఆవరణలో నిర్వహించారు. బ్యాంకు చైర్మన్ మంగమూరి హరి ప్రసాదరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో 202627 సంవత్సరానికి అంచనా బడ్జెట్టు ఆమోదించుట బ్యాంకు కార్యకలాపాల కోసం బ్యాంక్ పరిధిని విస్తరించుట వంటి అంశాల గురించి సభ్యులు తీర్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ హరి ప్రసాద్ మాట్లాడుతూ తెనాలి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కార్యాలయాన్ని అతి త్వరలో క్రింది అంతస్తులోకి మార్చబోతున్నామని, ప్రస్తుతం దానికి సంబంధించిన నిర్మాణ పనులు జరుగుతున్నాయని,అదే విధంగా ప్రస్తుత పాలకవర్గం బ్యాంకు అభివృద్ధికి చేసిన కృషికి అలాగే బ్యాంకు అభివృద్ధికి ఖాతాదారులకి, పాలకవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ అక్కిసెట్టి వెంకటేశ్వరరావు,కోశాధికారి కోట పున్నారావు,డైరెక్టర్లు ఇన్చార్జి సెక్రటరీ కె.వి.వి. అమర్నాథ్, పలువురు ఖాతాదారులు పాల్గొన్నారు.

పద్మశాలి వివాహ పరిచయ వేదిక బ్రోచర్ ఆవిష్కరణ

తెనాలి మున్సిపాలిటీ,మార్చి25,(ప్రభాతవార్త): ది పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ నిర్వహించు అనేక సేవా కార్యక్రమాలలో భాగంగామార్చి 26వ తేదీ ఆదివారం15వ పద్మశాలి వివాహ పరిచయ వేదిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్టు సంఘీయులు తెలిపారు.బుధవారం కార్యక్రమానికి సంబంధించి బ్రోచర్ ను ఆవిష్కరించారు.2012నుండి 2025వ సంవత్సరం వరకు14 వివాహ పరిచయ వేదికలు నిర్వహించటం జరిగిందని,ఆయా కార్యక్రమాలలో 3,157 మంది వధూవరులు వారి తల్లిదండ్ రులు బయోడేటాలతో మల్టీకలర్ ఫోటోలను అందముగా ముద్రించి పుస్తకములను వారికి అందజేయటమే గాక వారందరినీ వివాహ పరిచయ వేదిక దయాస్ పైకి ఆహ్వానించి ప్రతి ఒక్కరిని పరిచయం చేయటం జరిగిందని,ఆ సందర్భంలో వారికి నచ్చిన వారితో ఆ సమావేశంలోనే మాట్లాడి వివాహ సంబంధములు కుదరటమైనదని సంఘీయులు తెలిపారు. అంతే కాకుండా మేము ప్రింట్ చేసి ఇచ్చిన పుస్తకముల ద్వారా తరువాత డైరెక్ట్ గా ఫోన్ చేసి అనేకమంది సంబంధములు కుదుర్చుకోవడమైనదని,ప్రస్తుత బిజీ లైఫ్ లో వివాహ సంబంధముల కొరకు మ్యారేజ్ బ్రోకర్స్ ద్వారా ప్రయత్నించటం చాలా కష్టమైన సందర్భంలో మాకు ఈ వివాహ పరిచయ వేదిక ఎంతగానో ఉపయోగంగా ఉన్నదని అనేకమంది దయాస్ పైనే తెలియచేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమానికి ఆంధ్ర రాష్ట్రం నుండి మాత్రమే కాక చుట్టుప్రక్కల తెలంగాణ తమిళనాడు కర్ణాటక ఇంకా ఇతర రాష్ట్రంలో నుండి బయోడేటాలతో పేరెంట్స్ రావటం వలన ఈ వివాహ పరిచయ వేదిక దిగ్విజయంగా నిర్వహిస్తున్నామనే తృప్తి మాకు కలుగుతుందని,ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ మన సాంప్రదాయ తెలుగు వంటకాలతో వివాహ భోజనం ఏర్పాటు చేస్తున్నామన్నారు.కనుక ప్రతి ఒక్క పద్మశాలీయ సంఘీయులు ఈ సదవకాశమును వినియోగించుకొని మంచి వివాహ సంబంధములు కుదుర్చుకోవలసినదిగా మనవిచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ది పద్మశాలి వెల్ఫేర్ సొసైటీ సభ్యులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

నాల్గవ తరగతి ఉద్యోగులు కేంద్ర సంఘం ప్రమాణస్వీకారం

తెనాలి టౌన్,మార్చి25,(ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వ నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం తెనాలి యూనిట్ ఎన్నిక ఏకగ్రీవం అయింది. స్థానిక ఎన్జీఓ కల్యాణ మండపంలో బుధవారం నిర్వహించిన ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన వివరాలను ఎన్నికల అధికారి, ఏపీ ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షులు వి.భిక్షాలు వెల్లడించారు. అసోసియేషన్లో మొత్తం 35 మంది సభ్యులు ఉండగా, నూతన కార్యవర్గానికి సంబంధించి ఏడుగురు మాత్రమే నామినేషన్ దాఖలు చేయడంతో, వారి ఎన్నిక ఏకగ్రీవమైనట్లు ఆయన ప్రకటించారు. అధ్యక్షులుగా బి రవికుమార్ (ఆర్ అండ్ బి), కార్యదర్శిగా పి గోపీనాథ్ (పంచాయతీరాజ్), ఉపాధ్యక్షులుగా ఎస్ శ్రీనివాసరావు, డిఏ జోసెఫ్ (రెవెన్యూ), జాయింట్ సెక్రటరీలుగా పి శ్రీనివాసరావు (ఇరిగేషన్), యు శివ నాగలక్ష్మి (ఆర్ అండ్ బి), కోశాధికారిగా వి శివ నారాయణ (ట్రెజరీ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గంతో ఎన్నికల అధికారి బిక్షాలు, సహాయ ఎన్నికల అధికారి డి అనిల్ కుమార్, పరిశీలకులు కె నరసింహారావు ప్రమాణస్వీకారం చేయించారు.అసోసియేషన్ బలోపేతానికి, ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని నూతన కార్యవర్గం వెల్లడించింది. ఈ సందర్భంగా కార్యవర్గాన్ని పలువురు సభ్యులు అభినందించారు.

ప్రతి ఇంటినుండి చెత్తసేకరణ జరగాలి : ఎంహెచ్ఓ ఏసుబాబు

తెనాలి మున్సిపాలిటీ,మార్చి25,(ప్రభాతవార్త): పట్టణ పరిధిలో ప్రతి ఇంటినుండి తడిచెత్త పొడిచేత్త విడివిడిగా సేకరించాలని,మున్సిపల్ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు సిబ్బందిని ఆదేశించారు. బుధవారం పట్టణం లోని 30 వ వార్డు లో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వార్డు లోని పలు ప్రాంతాలలో చేస్తున్న కాలువల పూడిక తీత పనులను పరిశీలించారు.కాలువలపై వేసిన నాపరాళ్ళు ఇతర వ్యర్థాలను తొలగింపజేశారు. కాలువలలో సిల్ట్ ను పూర్తిగా తొలగించాలని సిబ్బంది ని ఆదేశించారు.కాలువలలో తీసిన సిల్ట్ పోగులను వెంటనే తరలించాలని సిబ్బందికి తేలియజేశారు. ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త ను వేరువేరుగా సేకరించాలని చెప్పారు. కాలువలలో చెత్త, ఇతర వ్యర్థాలు వేయకుండా చూడాలని అన్నారు.కాలువల పై నాపరాళ్ళు, ఇతరమైనవి అడ్డుగా పెట్టుట వలన,పనివారు కాలువలు శుభ్రం చేయడానికి ఇబ్బందికరంగా ఉంటుందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి,కాలువలపై ఆక్రమణలు చేయవద్దని తెలియజే

గుంటూరు నగరాన్ని పచ్చదనం అభివృద్ధితో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తీర్చిదిద్దాలి

నగర కమిషనర్ కే మయూర్ అశోక్

గుంటూరు కార్పొరేషన్, మార్చి 25, ప్రభాతవార్త : గుంటూరు నగరాన్ని పచ్చదనం అభివృద్ధితో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా తీర్చిదిద్దాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. కార్పొరేషన్

పరిధిలోని పార్క్ లు, సెంట్రల్ డివైడర్లు పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణంలో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని, పార్క్ ల నిర్వహణలో స్థానిక కమిటీలను భాగస్వాములను చేయాలని ఎస్ఈ, ఏడిహెచ్ లకు స్పష్టం చేశారు. బుధవారం తన చాంబర్ లో కమిషనర్ పార్క్ ల అభివృద్ధి, నగరంలో పచ్చదనం పెంపుపై ఎస్ఈ వెంకటేశ్వరరావు, ఏడిహెచ్ శాంతిలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని 32 పార్క్ లను, సెంట్రల్ డివైడర్లలో పచ్చదనం పెంపు ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణం అందించేందుకు ప్రత్యేక దృష్టిసారించి చర్యలు తీసుకోవాలన్నారు. పార్క్ ల వారీగా వాకింగ్ ట్రాక్ మరమత్తులు, మొక్కలు, ఇతర అంశాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఏడిహెచ్ ని ఆదేశించారు. పార్క్ ల అభివృద్ధిలో స్థానికంగా ఉండే వాకర్స్ అసోసియేషన్లు లేదంటే ఇతర సంస్థలను భాగస్వాములను చేయాలన్నారు. డివైడర్లలో చాలా ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు పెరుగుతున్నాయని, వాటిని తొలగించి, ప్రస్తుత వేసవిలో సమస్యలు రాకుండా నీటిని అందించాలన్నారు. ఇప్పటికే రోడ్ల వెంబడి నాటిన మొక్కలు ఎక్కడైనా ఎండిపోతే వాటి స్థానంలో కొత్త మొక్కలు నాటాలని ఆదేశించారు.

భారతీయుల స్వేచ్ఛ కోసం అగ్ని పథంలో నడిచిన మహావీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

పెదనందిపాడు, మార్చి 25, (ప్రభాతవార్త): పెదనందిపాడు లోని నందిపాఠశాల. అశోక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బుధవారం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు ఆజాద్ హిందు పౌజ్ ఆర్మీ వ్యవస్థాపకుడు, భారత స్వాతంత్రోద్యమంలో ప్రాణాలర్పించిన భరతమాత ముద్దు బిడ్డ శ్రీ నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర గురించి అవగాహనా కార్యక్రమము నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్, కీ నోట్ స్పీకర్ గా పెదనందిపాడు కళాశాల

పూర్వ విద్యార్థి.రిటైర్డ్ హిస్టరీ లెక్చరర్ తోటకూర వెంకట నారాయణ వ్యవహరించారు. తొలుత కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్య. అధ్యాపకులు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయు లు విద్యార్థుల తో కలసి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. నంది స్కూల్. అశోక పాఠశాల విద్యార్థిని విద్యార్థుల ను ఉద్దేశించి అనర్గళంగా ప్రసంగించారు.భారత దేశం కొరకు స్వాతంత్రోద్యములో కొన్ని లక్షల మంది ప్రాణత్యాగం చేశారని. వారిలో నేతాజీ ప్రయాణం కీలకమైనదని వారు అతి చిన్న వయసులో తన కుటుంబం కన్నా దేశానికే ప్రాముఖ్యతను ఇచ్చి అతివాద నాయకుడిగా నాటి బ్రిటీష్ గవర్నమెంట్ నుండి ఎన్నో ఇబ్బందులు ఎదురుకొని దేశ స్వతంత్రం కొరకు ఉద్యమించారని నేతాజీ చిన్ననాటి నుంచే దేశభక్తి భావంతో పెరిగారన్నారు. ఆయన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ లో చేరి స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నార ని .1938 మరియు 1939లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కానీ స్వాతంత్రం సాధనలో తక్షణ చర్యలు అవసరమని భావించి నాటి మితవాద నాయకులతో విభేదించారు.ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ను విడిచి 1939లో ఫార్వర్డ్ బ్లాక్ ను స్థాపించారు. దీని ద్వారా ఆయన స్వతంత్ర పోరాటాన్ని మరింత దృఢంగా కొనసాగించార నీ పేర్కొన్నారు.బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జర్మనీ, జపాన్ వంటి దేశాల సహాయం కోరారు. అంతర్జాతీయ స్థాయిలో భారత స్వాతంత్ర్య పోరాటాన్ని చాటి చెప్పారన్నారు. వారి నాయకత్వంలో ఇండియన్ నేషనల్ ఆర్మీ ను బలపరిచారు. ఈ సైన్యం నాటి బ్రిటిష్ పాలకులపై యుద్ధం చేసి స్వాతంత్ర్యం సాధించేందుకు కృషి చేసింది.1943లో సింగపూర్లో ప్రోవిషనల్ గవర్నమెంట్ అఫ్ ఫ్రీ ఇండియా ను ఏర్పాటు చేసి స్వతంత్ర భారతానికి సంకేతంగా నిలిచారన్నారు"తుమ్ ముఝే ఖూన్ దో, మై తుమ్హే ఆజాదీ దూంగా" అనే నినాదం ద్వారా యువతలో ఉత్సాహాన్ని నింపారు. అనగా"మీరు నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను." అని అర్థం. దీని భావం: స్వాతంత్రం అనేది ఉచితంగా లభించదు; దాని కోసం త్యాగం, సాహసం, సంకల్పం అవసరం. యువత తమ ప్రాణాలను కూడా సమర్పించుకోవడానికి సిద్ధంగా ఉంటేనే, నిజమైన స్వాతంత్రం సాధించగలమని నేతాజీ చెప్పిన ఈ వాక్యం నేటి తరానికి కూడా ఉత్తేజాన్నిస్తుంది. వారి జీవితం త్యాగం, ధైర్యం, అంకితభావానికి ప్రతీకగా నిలిచిందని. నేటి యువతకు గొప్ప స్ఫూర్తి అన్నారు. భారత స్వాతంత్రోద్యమంలో అజరామరమైన పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత గాథ ప్రతి విద్యార్థికి ధైర్యం, దేశభక్తి, త్యాగస్ఫూర్తి అనే విలువలను నేర్పిస్తుంది. ఆయన ఆశయాలు మనకు మార్గదర్శకం, ఆయన సంకల్పం మనకు ప్రేరణ. ఈ సెమినార్ ద్వారా యువతలో దేశ సేవా భావం పెంపొందించి, భవిష్యత్తు నాయకులుగా ఎదగడానికి ప్రేరణ కల్పిద్దాం అన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మరియు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ "త్యాగమే ధ్యేయంగా, సాహసమే ఆయుధంగా - భారత మాతకు స్వాతంత్రం అంటే జీవితాన్ని అర్పించిన మహానాయకుడు, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత ప్రయాణం నేటి తరానికి ఒక స్ఫూర్తి. ఆయన ఆలోచనలు, దేశభక్తి, సంకల్పబలం మనలో స్వయం ప్రేరణను రగిలించాలి అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమములో పాల్గొన్న పాఠశాలల ఉపాధ్యాయులు. కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు తోటకూర వెంకట నారాయణ ను పట్టు శాలవితో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి వీరరాఘవయ్యతో పాటు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ. అశోక పాఠశాల సెక్రటరీ కరస్పాండెంట్. పోపూరి లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు కాంస్య పతకం

వట్టిచెరుకూరు, మార్చి 25, ప్రభాతవార్త : మహారాష్ట్రలోని పూణేలోగల శ్రీ శివ ఛత్రపతి స్టేడియంలో ఈ నెల 19 నుంచి 22 వతేదీ వరకు జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసు పురుషుల ఖోఖో పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు కాంస్య పతకం సాధించిందని వింజనంపాడు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, పీఈటి ఎం. వీరయ్య బుధవారం

తెలిపారు. ఈ సందర్భంగా ఫిజికల్ డైరెక్టర్, ఖోఖో క్రీడాకారుడు వీరయ్య, హెచ్ఎం శ్రీనివాసరావు మాట్లాడుతూ..లీగ్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు బెంగళూరు, కర్ణాటక, పుదుచ్చేరి, మధ్య ప్రదేశ్ రాష్ట్రాలపై విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ కి చేరుకుందని వివరించారు.క్వార్టర్ ఫైనల్లో ఆర్సిబి చెన్నై పై గెలుపొంది సెమీస్ కు చేరుకుందని తెలియజేశారు. సెమీస్ లో మహారాష్ట్ర చేతిలో ఓటమి చవిచూసిందన్నారు. తృతీయ స్థానానికి జరిగిన పోటీలో 6 4 స్కోర్ తో హర్యానాపై సంచలన విజయం నమోదుచేసి కాంస్య పతకం చేజిక్కించుకుందని చెప్పారు. పిఎల్పి కుమార్, ఎస్. సురేష్ కుమార్, ఎస్.కిరణ్ కుమార్, డి. రాజ్ కుమార్, పి. సతీష్, జి.చిన్ని, ఎం.ముత్తు, జి.దేవేంద్ర, పి.రవిబాబు, ఏం.వీరయ్య, ఎస్.రాజా, కె. రమేష్, జి.సంతోష్, ఎస్.ఆదర్శ్, ఎస్.చంద్రమోహన్ లు జట్టు విజయానికి కృషి చేశారని పేర్కొన్నారు. వీరిలో మన పాఠశాలకు చెందిన పీఈటి వీరయ్య ఖోఖో పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జట్టు గెలుపుతో కాంస్య పతకం పొందేందుకు విశేషకృషి చేశారని కొనియాడారు.రాష్ట్ర జట్టు పతకం సాధించడం పట్ల రాష్ట్ర ఖోఖో అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మడక ప్రసాద్, కె.హనుమంత రావు, జిల్లా ఖోఖో అధ్యక్షులు, కార్యదర్శి వీరభద్రా రెడ్డి, సిహెచ్.పుల్లయ్య అభినందనలు తెలిపారు. వీరితో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీనివాసరావు (లెక్కలు), శ్రీనివాసరావు (ఇంగ్లీష్), ఆదినారాయణ (పిఎస్), ఝాన్సీ రాణి (ఎన్ఎస్), మాలిక (హిందీ), చంద్రిక (తెలుగు) నాగేశ్వరరావు (సోషల్), మండల టిడిపి అధ్యక్షులు మర్రి సాంబశివరావు, ప్రత్తిపాడు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నార్నె బాబు, సర్పంచ్ నార్నె రాజ్యలక్ష్మి, ఉప సర్పంచ్ నార్నె సాంబశివరావు, ఎంపీటీసీ సభ్యులు ఉప్పుటూరి సుజాత, గ్రామ మాజీ సర్పంచ్ గుంటుపల్లి చింపరయ్య, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, గ్రామ వివిధ పార్టీల నేతలు వీరయ్యను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

భాష్యం అభ్యున్నతిలో గోపి సేవలు మరువలేనివి : ఛైర్మన్ భాష్యం రామకృష్ణ

గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త : భాష్యం కుటుంబంలో భాగస్వాములైన ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలందించాలనే సత్సంకల్పంతో భాష్యం పేరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భాష్యం గోపి సార్ మెమోరియల్ వెల్నెస్ కార్డును అందజేస్తున్నట్లు భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. బుధవారం భాష్యం గోపి 10వ వర్ధంతి సందర్భంగా భాష్యం మెయిన్ క్యాంపస్ లో భాష్యం గోపి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా గుంటూరు ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, ఛైర్మన్ రామకృష్ణ చేతులమీదుగా భాష్యం గోపి సార్ మెమోరియల్ వెల్నెస్ కార్డును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం విద్యాసంస్థల అభ్యున్నతిలో గోపి పాత్ర మరువలేనిదన్నారు. గోపి స్మృత్యర్థం భాష్యంలో పనిచేస్తున్న 15 వేల మంది టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు ఈ వెల్నెస్ కార్డు ద్వారా ఉచిత కంటి పరీక్షలు, దంత, గుండె, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన వైద్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. కొన్ని నిర్దిష్ట వైద్య సేవల్లో రాయితీలు కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో భాష్యం విద్యాసంస్థల వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావు, మెడెక్స్ సూపర్ స్పెషాలిటీ ఐ కేర్ యూనిట్ చీఫ్ అప్తమాలాజిస్ట్ డాక్టర్ యర్రారపు మాధవీ లత, కమ్మజన సేవా సమితి గౌరవ అధ్యక్షులు సామినేని కోటేశ్వరరావు, ప్రత్యేక ఆహ్వానితులు గోరంట్ల పున్నయ్య చౌదరి, భాష్యం సిబ్బంది భాష్యం గోపి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించి నివాళులార్పించారు.

27న శ్రీరామనవమి శోభాయాత్ర

గుంటూరు విద్య, మార్చి 25, ప్రభాతవార్త : గుంటూరు నగరంలో శ్రీరామ ఉత్సవ సమితి వారి ఆధ్వర్యంలో శ్రీరామ నవమి నాడు శ్రీరామ నవమి శోభాయాత్ర యొక్క పత్రిక సమావేశం కొత్తపేట లోని శివాలయం దేవస్థానంలో బుధవారం జరిగింది. ఉత్సవ సమితి గౌరవ అధ్యక్షులు కారం శెట్టి లోకేష్ గుప్తా మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా గుంటూరు నగరంలో శ్రీరామనవమి నాడు శ్రీరామనవమి శోభాయాత్ర నిర్వహిస్తున్నామని ఎప్పటి లాగే ఈ ఏడాది తొమ్మిదవ సంవత్సరం బృందావన గార్డెన్స్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నుండి ఈ యాత్ర మొదలవుతుందన్నారు. గుంటూరు నగరంలో ఉన్న ప్రముఖ దేవాలయాల మీదుగా ఈ యాత్ర సాగుతుందని శ్రీరామనవమి రోజున ఉదయం 9 గంటలకు మొదలయ్యే శ్రీరామ నవమి శోభాయాత్ర బృందావన్ గార్డెన్స్,పట్టాభిపురం, నగరంపాలెం,హిందూ కాలేజ్, హనుమాన్ సెంటర్, బస్టాండ్ రోడ్,పాత గుంటూరు హనుమాన్ దేవాలయం,జెండా టవర్ కన్యకా పరమేశ్వరి అమ్మవారి టెంపుల్,చివరగా రామనామ క్షేత్రం చేరటంతో ముగుస్తుందని ఆయన తెలిపారు. ఈ శోభాయాత్రలో ముఖ్యఅతిథిగా తెలంగాణ మెదక్ జిల్లా ఎంపీ రఘునందన్ మరియు గుంటూరు తాళ్లయ్య పాలెం పీఠాధిపతి శివ స్వామి గుంటూరు నగరంలో ఉన్న హనుమాన్ భక్తులు మరియు రామభక్తులు,హిందూ కార్యకర్తలు పాల్గొంటారని.. గుంటూరు నగరంలో ఉన్న హిందువులు అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ సమితి గౌరవాధ్యక్షులు కారంచేట్టి లోకేష్ గుప్తా మరియు సమితి సభ్యులు వేణుగోపాల్, చల్లా బ్రహ్మ రెడ్డి, ఫణింద్ర, జానకి,మహేష్ ప్రవీణ్, లక్ష్మను, మధు, సుబ్బారావు, చరణ్ ,అంకారావు, పాల్గొన్నారు..

భవిష్యత్ క్రీడాశాస్త్రంలో ఏఐ కీలకశక్తిగా రూపాంతరం : రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, మార్చి25, ప్రభాతవార్త: భవిష్యత్ క్రీడా శాస్త్రంలో కృత్రిమమేధ కీలకశక్తిగా రూపాంతరం చెందుతుందని ఏఎన్‌యు రెక్టార్ ఆచార్య శివరాం ప్రసాద్ అన్నారు. వర్సిటీలోని శారీరక విద్య - క్రీడా శాస్త్రాలలో కృత్రిమ మేధస్సు అభివృద్ధి ధోరణులు అనే రెండు రోజుల జాతీయ సదస్సు బుధవారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో రెక్టార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఉత్తమ పత్రాలు సమర్పించిన పరిశోధకులకు సర్టిఫికెట్‌లు అందజేశారు. సదస్సు డైరెక్టర్ ఆచార్య పి.పి.ఎస్.పాల్‌కుమార్ మాట్లాడుతూ వర్సిటీ యాజమాన్యం ప్రోత్సహిస్తే ఇటువంటి సదస్సులు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహిస్తామన్నారు. సదస్సులో ఆచార్య పి.చిన్నపరెడ్డి, ఆచార్య జోస్ జేమ్స్(కేరళ), ఎన్ఏపిఇఎస్ఎస్ సభ్యులు ప్రొఫెసర్ వివి బిఎన్ రావు, ఎన్ఐటి వరంగల్ నుంచి ఆచార్య పి.రవికుమార్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ జె.రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

నేటి బిఆర్ స్టేడియంలో మల్టీ పర్పస్ భవన శంకుస్థాపన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

- పార్టీ శ్రేణులకు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ పిలుపు

గుంటూరు, మార్చి25,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ పండుగకు సిద్ధం కావాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ కేడర్ కు పిలుపునిచ్చారు. ఈ నెల 29వ తేదీన తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం, రేపు 26న బిఆర్ స్టేడియంలో మల్టీపర్పస్ భవన సముదాయాల శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా పార్టీ శ్రేణులతో బుధవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగు నేలపై పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని తెలిపారు. అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో సీఎం నారా చంద్రబాబునాయుడు ఆంధ్ర ప్రదేశ్ ను ప్రపంచ పటంలో గొప్ప రాష్ట్రంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాకే తెలుగు ప్రజలు తలెత్తుకొని నిలబడేలా ఆత్మ గౌరవాన్ని కాపాడినట్లు చెప్పారు. అలాంటి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ పండుగలా నిర్వహించాలని

పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బీఆర్ స్టేడియం అభివృద్ధి కోసం అసెంబ్లీలోనూ ప్రస్తావించానని, ఈ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర సహాయం మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సహకారంతో

బిఆర్ స్టేడియం అభివృద్ధికి బాటలు వేశామని స్పష్టం చేశారు. ఖేల్ ఇండియా కార్యక్ర మంలో భాగంగా 14 కోట్ల నిధులు మంజూర య్యాయని, వీటి ద్వారా మల్టీపర్పస్ భవన నిర్మాణాన్ని కేంద్రమంత్రి పెమ్మసాని చేతుల మీదుగా ప్రారంభించ "బోతున్నామని, ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

ఎస్ఆర్ఎంలో అమరరాజా సెంటర్ విస్తరణ

- రెండో దశ పనులకు కీలక ప్రతిపాదనలు -వర్సిటీ ప్రొఫెసర్లతో సమావేశమైన అమరరాజా బృందం

మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త : బ్యాటరీస్ తయారీలో అగ్రగామిగా పేరుగాంచిన అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్ అమరావతిలోని ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ఉన్న ఎనర్జీ స్టోరేజ్ డివైజెస్ సెంటర్ ను విస్తరించేందుకు

ముందుకు వచ్చింది. 2020లో యూనివర్సిటీ కేంద్రంగా ఏర్పాటు చేసిన ఎనర్జీ స్టోరేజ్ డివైజెస్ సెంటర్ లో పరిశోధనలను విస్తృతపర్చడమే కాకుండా ఇప్పటి పరిశ్రమలకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు సమాయత్తమవుతోంది. ఈ మేరకు ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ ప్రొఫెసర్లు సిద్ధం చేసిన కీలక ప్రతిపాదనలపై సమక్షించింది.బుధవారం ఉదయం యూనివర్సిటీకి విచ్చేసిన అమరరాజా సాంకేతిక బృందం యూనివర్సిటీలోని అమరరాజా సెంటర్ నిర్వహణ బాధ్యతల్లో ఉన్న ప్రొఫెసర్లతో సమావేశమైంది. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ సతీష్ కుమార్, గ్రూప్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి. నారాయణరావుల పర్యవేక్షణలో జరిగిన ఈ కీలక సమావేశంలో రెండో దశ కింద సెంటర్ను అభివృద్ధి పరిచే అంశాలపై సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా వీసీ సతీష్ కుమార్ యూనివర్సిటీ ప్రత్యేకతను, ఇక్కడ జరుగుతున్న పరిశోధనలను వివరించారు. అమరరాజ సెంటర్ పనితీరును ప్రశంసించి దానిని అభివృద్ధి పరిచే విషయంలో సమగ్ర సహకారాన్ని అందిస్తామని పేర్కొన్నారు. గ్రూప్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య నారాయణరావు అమరరాజా ఎనర్జీ స్టోరేజ్ సెంటర్లో పరిశోధనలు కొనసాగిస్తున్న ప్రొఫెసర్లను అమరరాజా బృందానికి పరిచయం చేసి వారు చేస్తున్న పరిశోధనలను వివరించారు. ఈ సందర్భంగా రెండో దశ ఆబ్జక్టివ్ లను వెల్లడించారు. బ్యాటరీల్లో ఎలక్ట్రో థర్మల్ మోడల్ డెవలప్మెంట్, ఎన్ఎఎంసీ టైపు బ్యాటరీ మెటీరియల్స్ రిసైక్లింగ్ వంటి అంశాలపై మరింత పరిశోధనలు జరిపి పరిశ్రమలకు అనుగుణంగా అయా టెక్నాలజీని చేరువ చేయాల్సిన అవసం ఉందన్నారు. ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్లు డాక్టర్ మారం పార్థసారథి, డాక్టర్ సుజిత్ కల్లూరింతో పాటు పలువురు రీసెర్చ్ ప్రొఫెసర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి రీసెర్చ్ మరియు 2వ దశ ప్రతిపాదనలను వివరించారు.ఈ సమావేశంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్ నుంచి డాక్టర్ ఇషహాప్ హాన్, డాక్టర్ రవి, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ సుశోజన్, డాక్టర్ భువనేశ్వర్, డాక్టర్ ప్రిసిల్లా గ్రేసు పాల్గొన్నారు.

జాతీయ సదస్సులో నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

మంగళగిరి, మార్చి 25, ప్రభాతవార్త :

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో మార్చ్ 23, 24 తేదీల్లో రాష్ట్రీయ ఉచ్చతర్ శిక్షా అభియాన్ వారిచే స్పాన్సర్ చేయబడిన, "మేధో మంథన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అసిస్టెడ్ డ్రగ్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్" అనే అంశం పై రెండు రోజుల జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో యూనివర్సిటీ విద్యార్థులతో పాటు అనేక ఫార్మసీ కళాశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సదస్సులో విద్యార్థులందరికీ "ఇన్నోవేటివ్ ఐడియా" పోటీలు నిర్వహించగా, నిర్మల ఫార్మసీ కళాశాలలో బి. ఫార్మసీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు డా. యు. స్పందన ఆధ్వర్యంలో ఎన్.ఇందు, ఎన్. జాహ్నవి తృతీయ బహుమతిని గెలుపొందగా, మిస్.ఎస్.స్వాతి మార్గదర్శకం చేసిన ఆర్. సాయిమోనిక మరియు వి. శ్రీలత కన్సోలేషన్ బహుమతిని గెలుపొంది తమ ప్రతిభను కనబరిచారు.ఈ సందర్భంగా కళాశాల సెక్రెటరీ, కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి. నిర్మల జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉత్సాహంగా సదస్సుల్లో పాల్గొని, విజయాలు సాధించాలని సూచించారు. నిర్మల ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. పాముల రెడ్డి బహుమతి పొందిన సదస్సులో పాల్గొన్న విద్యార్థులందరికీ అభినందనలు తెలిపారు.

అంజుమన్ కమిటికు మరో డైరెక్టర్ రాజీనామా

పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: అంజుమన్ కమిటిలో డైరెక్టర్‌గా ఉన్న సయ్యద్ జానీ బాషా తన పదవికి రాజీనామా చేశారు. ఇటీవల అంజుమన్ కమిటి ఒంటెద్దు పోకడకు, ఇచ్చిన మాట తప్పినందుకు నిరసనగా అంజుమన్ కమిటీలో సభ్యులు ఒక్కొక్కరుగా రాజీనామాలు చేస్తున్నారు. ఇప్పటికే గౌరవాధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), డైరెక్టర్లుగా ఉన్న నాగూర్‌బాషా, షేక్ ఇషాక్‌లు రాజీనామా చేశారు. బుధవారం మరో డైరెక్టర్ సయ్యద్ జానీ బాషా రాజీనామా చేశారు. సంవత్సరం క్రితం ఏర్పాటైన నూతన అంజుమన్ కమిటి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పిందన్నారు. ఇటీవల రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గా వద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనల సందర్భంలో ఓ వ్యక్తి వివాదాస్పద వ్యాఖ్యలకు అంజుమన్ కమిటి స్పందించకపోవడం, అంజుమన్ కమిటి చేస్తున్న కార్యాక్రమాల గురించి కొంతమంది డైరెక్టర్లకు సమాచారం ఇవ్వకపోవడం ఇలాంటా అనేక కారణాలను ఉదహరిస్తూ అంజుమన్ కమిటి ఒంటెద్దు పోకడలపై నిప్పులు చెరుగుతున్నారు. ఇప్పటికే కొంత మంది డైరెక్టర్లు తమ పదవులకు రాజీనామాలు చేశారు. ఇంకెంతమంది వీరి బాటలో నడుస్తారోనని ముస్లీం నాయకులు చర్చించుకొంటున్నారు. అయితే ఈ రాజీనామాలను నిలువరించే విషయంలో అంజుమన్ కమిటి ఏ విధంగా స్పందించకపోవడంతో అంజుమన్ కమిటికీ రాజకీయ రంగు పులుముకుంటుందేమోనన్న అనుమానం ముస్లీం వర్గాల్లో కలుగుతుంది. అసలు అంజుమన్ కమిటీలో గౌరవాధ్యక్షుడు, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి,సహాయ కార్యదర్శి, కోశాధికారితో పాటు మరో ఐదుగురినో ఆరుగురినో సభ్యులుగా నియమించుకోవాల్సి ఉండగా, ఇక్కడ మాత్రం ఏకంగా 42మందిని డైరెక్టర్లుగా నిర్మించుకోవడం జరిగింది. అందులో వైకాపా సానుభూతిపరులు సుమారు 10మంది కాగా మిగిలి వారంతా టిడిపి సానుభూతి పరులని చెప్తున్నారు. కొంత మందేమో అంజుమన్ కమిటికీ రాజకీయరంగు పులమవద్దని, ఇప్పటికైనా ముస్లీం పెద్దలు కలుగజేసుకొని అంజుమన్ కమిటీకి శస్త్ర చికిత్స చేయాలని కోరుతున్నారు. రాజీనామాలు చేసినవారు చెప్తున్న మాటల్లో వాస్తవం లేదని కొంత మంది చెప్తున్నారు. షాదీఖానాను అంజుమన్ కమిటీలో విలీనం చేస్తామని కమిటి సభ్యులు అప్పట్లో చెప్పారని కొంత మంది, చెప్పలేదని మరికొంత మంది వాదించుకొంటున్నారు. ఇలాంటి వాదనలు చిలికి చిలికి గాలివానగా మారకముందే ముస్లీం పెద్దలు అంజుమన్ కమిటిపై వస్తున్న ఆరోపణలకు తెరదించేలా ఆలోచన చేయాలని పలువురు ముస్లీం నాయకులు కోరుతున్నారు.

అక్రమ కేసులకు భయపడం

పొన్నూరు, మార్చి 25,ప్రభాతవార్త: ఇటీవల అక్రమ కేసులో జైలు జీవితం గడిపి బెయిలుపై విడుదలైన మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డ

26-03pg10exB 12 GNT_26-03pg10exB.qxd 26/Mar/26 12:11 AM Page 1

మయామి ఓపెన్‌లో..
సెమీ ఫైనల్స్‌కు కరోలినా

న్యూఢిల్లీ: మయామి ఓపెన్-2026లో కరోలినా ముచోవా అద్భుతమైన ప్రదర్శన చేసి సెమీఫైనల్స్‌కు చేరుకుంది. ఈ మ్యాచ్‌లో కరోలినా కెనడాకు చెందిన యువ క్రీడాకారిణి విక్టోరియా మ్బోకోను 7-5, 7-6(5) తేడాతో ఓడించింది. తద్వారా తన మొదటి మయామి ఓపెన్ సెమీస్‌లో స్థానం సంపాదించింది. ఒక గంట 47 నిమిషాల పాటు హోరాహోరీగా సాగిన పోరులో, 29 ఏళ్ల చెక్ క్రీడాకారిణి తన ఐదవ డబ్ల్యూటిఎ 1000కు చేరుకుంది. మొదటి సెట్ హోరాహోరీగా సాగింది. 5-4 స్కోరు వరకు ఇరు జట్ల సర్వ్‌లు నిలకడగా ఉన్నాయి. ఆ సమయంలో 0-30తో వెనుకబడిన ముచోవా, ఆ తర్వాత వరుసగా నాలుగు పాయింట్లు సాధించి సెట్‌ను ఐదు గేమ్‌ల చొప్పున సమం చేసింది. తదుపరి ప్రపంచ 9వ ర్యాంకర్ అయిన మ్బోకో యొక్క తడబాటుతో కూడిన సర్వీస్ గేమ్‌ను సద్వినియోగం చేసుకుని ఆమె ఆధిక్యంలోకి దూసుకెళ్లింది, చివరకు తన మూడవ సెట్ పాయింట్‌ను గెలుచుకుని తొలి సెట్‌ను కైవసం చేసుకుంది. రెండవ సెట్ కూడా ఇద్దరు క్రీడాకారులు టైబ్రేక్ వరకు తమ సర్వ్‌లను నిలబెట్టుకున్నారు. ఆరంభంలోనే ఒక మినీబ్రేక్‌తో ముచోవా ఆధిక్యం సాధించి, తన సంయమనాన్ని కోల్పోకుండా మ్యాచ్‌ను ముగించింది. ఈ విజయంతో ముచోవా అద్భుతమైన పరంపర కొనసాగింది. ఈ నెల 26న జరిగే సెమీఫైనల్‌లో, స్విట్జర్లాండ్‌కు చెందిన బెలిండా బెన్సిచ్‌పై మూడు సెట్ల పోరులో 63 16 63 తేడాతో విజయం సాధించిన అమెరికన్ క్రీడాకారిణి కోకో గాఫ్‌తో ముచోవా తలపడనుంది.

మహిళల పోల్ వాల్ట్‌లో బరానికాకు స్వర్ణం

న్యూఢిల్లీ: మొట్టమొదటి జాతీయ ఇండోర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో బరానికా ఎలాంగోవన్ మహిళల పోల్ వాల్ట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచింది. దీంతో స్వర్ణ పతకంతో పాటు, ఆమె కొత్త జాతీయ రికార్డును నెలకొల్పింది. బరానికా 4.22 మీటర్ల ఎత్తును అధిగమించి, రోసీ మీనా నెలకొల్పిన 4.21 మీటర్ల మునుపటి జాతీయ రికార్డును దాటింది.

ఆమె బ్యాట్‌ను 4.25 మీటర్లకు ఎత్తడానికి ప్రయత్నించినా అది సఫలం కాలేదు. కాగా పురుషుల లాంగ్ జంప్‌లో ప్రవీణ్ చిత్రవేల్, శరుణ్ పాయసింగ్‌ల మధ్య ఉత్కంఠభరితమైన పోరు జరిగింది. 25 ఏళ్ల పాయసింగ్ 7.80 మీటర్ల దూరంతో తన వ్యక్తిగత అత్యుత్తమ ప్రదర్శనతో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నాడు.

మరోవైపు, మహమ్మద్ అఫ్సల్ పురుషుల 800 మీటర్ల పరుగులో 1:47.86 సెకన్ల సమయంతో కొత్త ఇండోర్ జాతీయ రికార్డును నెలకొల్పాడు. పురుషుల 800 మీటర్లలో మహ్మద్ అఫ్సల్ (ఎయిర్ ఫోర్స్) 1:47.86 సెకన్లు, కళ్యాణ్ జేఆర్ (కర్ణాటక) 1:53.98 సెకన్లు, సయాన్ కర్మాకర్ (పశ్చిమ బెంగాల్) 1:56.98 సెకన్లు. పురుషుల అండర్ 20, 800 మీటర్లలో లోకేష్ మగెంధిరన్ (తమిళనాడు) 1:53.92 సెకన్లు, రాజ్‌దీప్ పాల్ (పశ్చిమ బెంగాల్) 2:02.34 సెకన్లు. పురుషుల 3,000 మీటర్లలో శివాజీ పరశురామ్ (రిలయన్స్) 8:09.88 సెకన్లు, వినోద్ సింగ్ (మధ్యప్రదేశ్) 8:16.93 సెకన్లు, రాహుల్ కుమార్ వర్మ (ఛత్తీస్‌గఢ్) 8:18.21 సెకన్లలో అధిగమించారు.

ఐపిఎల్‌లో.. భారత్ కెప్టెన్లతోనే బరిలో ఫ్రాంచైజీలు

న్యూఢిల్లీ: ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌కు రంగం సిద్ధమైంది. మరో 6 రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేవనుంది. మార్చి 28 న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే 10 ఫ్రాంచైజీలు సన్నాహకాలు మొదలు పెట్టాయి. టైటిలే లక్ష్యంగా వ్యూహా లను సిద్ధం చేసుకుంటున్నాయి. అయితే ఈసారి ఎన్నడూ లేని విధంగా 10 ఫ్రాం చైజీలు భారత కెప్టె న్లతోనే బరిలోకి దిగుతున్నాయి. ఐపీఎల్ 2026 టోర్నమెంట్ చరిత్రలో తొలిసారిగా 10 ఫ్రాంచైజీలకు భారతీయ కెప్టెన్లను నియమించి చరిత్ర సృష్టించింది. ఇలా భారత సారథులతో ఒక సీజన్ ప్రారంభం కావడం 19 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇదే తొలిసారి. పేరుకు ఇండియన్ ప్రీమియర్ లీగ్ అయినా, విదేశీ ఆటగాళ్ల ఆధిపత్యం ఎంతగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తుది జట్టులో ఆడేది నలు గురే అయినా విదేశీ ఆటగాళ్ల ప్రభావం ఈ లీగ్‌పై ఎక్కువగానే ఉంటుంది. పలువురు విదేశీ ఆటగాళ్లు కెప్టెన్లుగా కూడా వ్యవహరించారు. కానీ గత 18 సీజన్ నుంచి ఉన్న ఒరవడికి ఈసారి మాత్రం తెరపడింది. తొలిసారి భారత ఆటగాళ్ల సారథ్యంలో 10 ఫ్రాంచైజీలు బరిలోకి దిగుతున్నాయి. పలువురు విదేశీ కెప్టెన్లు గాయపడటంతో ఇది సాధ్యమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మోకాలి గాయంతో ఐపీఎల్

ఆరంభ మ్యాచ్‌లకు దూరమయ్యాడు. దాంతో ఇషాన్ కిషన్‌ను తాత్కలిక సారథిగా సన్‌రైజర్స్ హైదరాబాద్ నియమించింది. మిగతా 9 జట్లకు భారత ఆటగాళ్లే సారథులుగా ఉండటంతో ఈ సీజన్‌లో విదేశీ ఆటగాడు కెప్టెన్‌గా లేకుండా పోయాడు. ఫ్రాంచైజీల వారీగా కెప్టెన్ల వివరాలు చూస్తే సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్సార్‌హెచ్)కు ఇషాన్ కిషన్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సిబి)కు రజత్ పటీదార్, కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) కు అజింక్యా రహానే, ముంబై ఇండియన్స్ (ఎమ్ఐ)కు హార్దిక్ పాండ్యా, లక్నో సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి)కు రిషభ్ పంత్, గుజరాత్ టైటాన్స్(జిటి) శుభ్‌మన్ గిల్, ఢిల్లీ క్యాపిటల్స్ (డిసి)కు అక్షర్ పటేల్, పంజాబ్ కింగ్స్ (పిబికెఎస్)కు శ్రేయస్ అయ్యర్, రాజస్థాన్ రాయల్స్ (ఆర్ఆర్)కు రియాన్ పరాగ్, చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌లుగా వ్యవహరిస్తున్నారు.

దక్షిణాఫ్రికాదే
టి20 సిరీస్

న్యూఢిల్లీ: సొంత గడ్డపై న్యూజిలాండ్ కు పరాభవం ఎదురైంది. న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న దక్షి ణాఫ్రికా జట్టు సరికొత్త చరిత్ర సృష్టించింది. ఇవాళ జరిగిన నిర్ణయాత్మకమైన ఐదో టీ20లో 33 పరుగుల తేడాతో కివీస్‌ను చిత్తు చేసి, ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-2 తో కైవసం చేసుకుంది. న్యూజిలాండ్ గడ్డపై దక్షిణాఫ్రికాకు ఇది మొట్ట మొదటి టీ20 సిరీస్ విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా జట్టు తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 187 పరుగులు సాధించింది. సఫారీ బ్యాటర్లలో కానర్ ఎస్టర్ హుయిజెన్ (75; 33 బంతుల్లో 5 ఫోర్లు, 6 సిక్సర్లు) విధ్వంసకర హాఫ్ సెంచరీ చేశాడు. రూబిన్ హెర్మాన్ (39), వియాన్ ముల్డర్ (31), డయాన్ ఫోరెస్టర్ (21 నాటౌట్) రాణించారు. న్యూజిలాండ్ బౌలర్లలో బెన్ సియర్స్ రెండు వికెట్లు పడగొట్టాడు. జాకరీ ఫౌల్క్స్, జోష్ క్లార్క్సన్ చెరో వికెట్ సాధించాడు. అనంతరం 188 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ జట్టు దక్షిణాఫ్రికా బౌలర్ల ధాటికి తడబడింది. న్యూజిలాండ్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 154 పరుగులకే పరిమితమైంది. కివీస్ బ్యాటర్లలో బెవాన్ జాకబ్స్ మినహా మిగిలిన వారు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. బెవోన్ జాకబ్స్ (36; 19 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్సర్లు) రాణించాడు. జేమ్స్ నీషమ్ (24),డేన్ క్లీవర్ (24) లు పర్వాలేదనిపించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో ఒట్నీల్ బార్ట్‌మాన్, గెరాల్డ్ కోట్జీ, వియాన్ ముల్డర్ లు తలా రెండు వికెట్లు సాధాంచారు. కేశవ్ మహారాజ్ ఓ వికెట్ పడగొట్టారు.

ఆసియా కప్ క్వాలిఫైలో..
భారత్ ఆర్చర్లకు 2 కాంస్యాలు

న్యూఢిల్లీ: ఆసియా కప్ ప్రపంచ ర్యాంకింగ్ టోర్నమెంట్ మొదటి దశ రెండవ రోజున భారత ఆర్చర్లు మిశ్రమంగా, ప్రోత్సాహక రంగా ప్రదర్శన కనబరిచి, రెండు కాంస్య పతకాలను కైవసం చేసుకోవడంతో పాటు రెండు టీమ్ ఫైనల్స్‌కు కూడా చేరుకున్నారు. బ్యాంకాక్‌లో బుధవారం జరిగిన పోటీల్లో చికిత్సా తానిపర్తి, రాజ్ కౌర్, తేజల్ సాల్వేలతో కూడిన మహిళల కాంపౌండ్ జట్టు, హోరాహోరీగా జరిగిన సెమీఫైనల్‌లో ఆతిథ్య థాయ్‌లాం డ్‌ను 229-226 తేడాతో ఓడించి ఫైనల్‌లో స్థానం సంపాదించింది. ఒత్తిడిలోనూ సంయమనం ప్రదర్శించి ఫేవరెట్ జట్టుగా ఉన్న థాయ్ లాండ్‌ను అధిగమించిన ఈ భారత త్రయం, ఇప్పుడు స్వర్ణపతకంకోసం కజకిస్థాన్‌తో తలపడనుంది. దీనికి విరుద్ధంగా, పురుషుల కాంపౌండ్ జట్టు నాకౌట్ రౌండ్లలోకి బలమైన పోటీదారులుగా ప్రవేశించినప్పటికీ కాంస్యంతో సరిపెట్టుకోవలసి వచ్చింది. క్వాలిఫికేషన్ దశలో ఆధిపత్యం చెలాయించిన రజత్ చౌహాన్, రిషబ్ యాదవ్ మరియు ఉదయ్ కంబోజ్, సెమీఫైనల్‌లో వియత్నాం చేతిలో 233-234 తేడాతో స్వల్ప ఓటమిని చవిచూశారు. అలాగే రికర్వ్ ఈవెంట్లలో కూడా భారత్ కాంస్య పతకాలతో ఆకట్టుకుంది. దేవాంగ్ గుప్తా, సుఖ్‌చైన్ సింగ్, జుయెల్ సర్కార్‌లతో కూడిన పురుషుల రికర్వ్ జట్టు మలేషియాపై 5-1 తేడాతో ఘన విజయం సాధించి ఫైనల్‌కు దూసుకెళ్లింది. అగ్రశ్రేణి జట్టు అయిన భారత జట్టు మ్యాచ్ ఆద్యంతం ఆధిపత్యం కొనసాగించి, టైటిల్ కోసం కజకిస్థాన్‌తో తలపడనుంది. మరోవైపు, రూమా బిస్వాస్, కీర్తి, రిధి ఫోర్‌లతో కూడిన మహిళల రికర్వ్ జట్టు మలేషియాపై 5-1 తేడాతో విజయం సాధించి కాంస్యం కైవసం చేసుకుంది.

బులియన్ మార్కెట్‌లో
పసిడి పరుగులు
వెండి ధరల్లోనూ అదే ర్యాలీ

ముంబయి, మార్చి 25: పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు క్రమంగా తొలగిపోతుండటంతో ఇవాళ బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టాయన్న నివేదికల నేపథ్యంలో మదుపరులు విలువైన లోహాల కొనుగోళ్లకు మొగ్గు చూపారు. దీంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి, వెండి ధరలు పరుగులు పెట్టాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్ (ఎంసీఎక్స్)లో బుధవారం ఏప్రిల్ 2 గోల్డ్ ఫ్యూచర్స్ ధర ఏకంగా రూ. 5,658 పెరిగి 10 గ్రాములకు రూ. 1,44,570 వద్ద ఇంట్రాడే గరిష్ఠాన్ని తాకింది. ఆ తర్వాత కాస్త తగ్గి రూ. 1,44,410 వద్ద ట్రేడ్ అయింది. మే5 సిల్వర్ ఫ్యూచర్స్ ధర కూడా దాదాపు 6 శాతం (రూ. 13,228) ఎగబాకి, కిలోకు రూ. 2,14,500 గరిష్ఠ స్థాయికి చేరింది. అంతర్జాతీయ మార్కెట్లోనూ ఇదేధోరణికనిపించింది. కామెక్స్ గోల్డ్ ధర 4.48 శాతం పెరిగి ఔన్సుకు 4,633.17 డాలర్లకు చేరగా, కామెక్స్ వెండి7.5% లాభపడి 74.8 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. దేశీయ మార్కెట్లలో 24 కేరట్లతులం బంగారం రూ.1,46,670కి చేరితే 22 కేరట్లు రూ. 1,34,450గా కొనసాగింది. 18 కేరట్ల బంగారం కూడా 1,10,010గా కొనసాగినట్లు బులియన్ వర్గాలు చెపుతున్నాయి. అలాగే స్పాట్ మార్కెట్‌లో వెండిధరలు కిలో ఒక్కింటికి రూ.2.60 లక్షలుగా కొనసాగాయి. చెన్నై, హైదరాబాద్ మార్కెట్లలో 2.60 లక్షలుగా ఉంటే ముంబయి, ఢిల్లీ, కోల్‌కత్తా, బెంగళూరుల్లో 2.50 లక్షలుగా కొనసాగాయి. అలాగే పసిడిధరలు చెన్నై, హైదరాబాద్, ముంబయి, కోల్‌కత్తా, బెంగళూరునగరాల్లో 1,46,670గా కొనసాగితే ఢిల్లీలో మాత్రం రూ.1,46,820గా కొనసాగింది.

ఎకనామిక్స్

వర్క్‌ఫోర్స్ పెంపునకు మేనేజ్‌మెంట్స్ ఓకే!

ముంబయి, మార్చి 25: ప్రతి ఐదు మేనేజ్‌మెంట్‌లలో నాలుగు సంస్థలు వచ్చే తొలి ఆరునెలల్లో వర్క్‌ఫోర్స్‌ను పెంచాలని భావిస్తున్నాయి. మొత్తం యాజమాన్యాల్లో 58శాతం మంది తమ వర్క్‌ఫోర్స్‌ను పెంచుకోవాలని చూస్తుంటే 26శాతం కంపెనీలు ఎలాంటి మార్పులు ఉండవన్న ధోరణలో ఉన్నారు. ఈ ఏడాది ఏప్రిల్‌నుంచి సెప్టెంబరుమధ్యకాలంలోనే ఈమార్పులు ఉండవచ్చని అంచనా. టీమ్‌లీజ్ సంస్థ నిర్వహించిన సర్వేలో ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నికర ఉపాధి మార్పు (ఎన్ఇసి) అనేది 4.7శాతం పెరిగింది. అంతకుముందున్న కాలంలో 4.4వాతంనుంచి పెరిగిందని ఏడాది క్రితం ఈ నెక్ వృద్ధిరేటు కేవలం 2.8శాతంగా మాత్రమే ఉందని టీమ్‌లీజ్ నివేదికలో పొందుపరిచింది. మొత్తం 1268 మంది యాజమాన్యాలను 23 పరిశ్రమలు, 20 నగరాల్లో ఈ సర్వే నిర్వహించారు. గత ఏడాది నవంబరునుంచి ఈ ఏడాది జనవరి మధ్యకాలంలోనే సమగ్ర సర్వేను కొనసాగించారు. 58శాతం యాజమాన్యాలు తమ వర్క్‌ఫోర్స్ ఏప్రిల్ సెప్టెంబరు మధ్యకాలంలోపెరుగుతుందని చెపితే 26శాతంమంది ఎలాంటి మార్పులుండవని, 16శాతం మంది మాత్రం సిబ్బంది సంఖ్యను తగ్గించాల్సిన అవసరాలను నొక్కిచెప్పారు. 64శాతం యాజమాన్యాలు ఉపాధి వ్యయం గణనీయంగా పెంచాలని భావిస్తున్నారు. అలాగే కొత్త లేబర్‌కోడ్‌లవల్లకూడా వ్యయం పెరుగుతున్నట్లు భావిస్తున్నారని సర్వేలో తేలింది.

పిఎన్‌జికి మారకుంటే ఎల్‌పిజి కట్!

న్యూఢిల్లీ, మార్చి 25: పైప్డ్ నేచురల్ గ్యాస్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని కుటుంబాలకు ఎల్‌పీజీ గ్యాస్ డెలివరీని నిలిపివేయనున్నట్లు తెలిపింది. పీఎన్‌జీ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో ఆ కనెక్షన్‌కు మారాలని స్పష్టం చేసింది. అందుకు 3 నెలల సమయం ఇస్తున్నట్లు స్పష్టం చేసింది. ఒక వేళ ఇచ్చిన గడువులోపు మారకపోతే వంట గ్యాస్ సిలిండర్ల సరఫరా నిలిపివేయాలని నిర్ణయించింది. వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు పీఎన్‌జీని ప్రోత్సహించాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిత్యావసరాల చట్టం కింద కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేసింది. పీఎన్‌జీకి మారడం ద్వారా గ్యాస్ సిలిండర్ల రీఫిల్స్ బుకింగ్ చేసే అవసరం ఉండదు. 24 గంటలు ఇంటికి గ్యాస్ సరఫరా కొనసాగుతుంది. ఏదైనా టెక్నికల్ ఇష్యూ వల్ల ఇంటికి పైపు లైన్ కనెక్షన్ ఇవ్వడం సాధ్యం కాకపోతే అలాంటి సందర్భంలో మాత్రమే ఎల్‌పీజీ సరఫరా కొనసాగుతుందని పెట్రోలియం శాఖ తెలిపింది. పీఎన్‌జీ గ్యాస్ కంపెనీ నుంచి ఎన్వోసీ తీసుకురావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. పైప్ లైన్ నేచురల్ గ్యాస్ సరఫరాకు నిర్మాణాలను వేగవంతం చేసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు సైతం చేపట్టింది. పైప్డ్ నేచురల్ గ్యాస్ లైన్ కు నిర్ణీత గడువులోపు అధికారులు అనుమతులు మంజూరు చేయాలని స్పష్టం చేసింది. హౌసింగ్ సొసైటీలు, భూ యజమానులు సైతం పైప్ లైన్ వేసేందుకు అడ్డు చెప్పకూడదు. ఒక వేళ అడ్డు చెప్తే ఆ ప్రాంతానికి ఎల్ పీజీ సరఫరాను పూర్తిగా నిలిపివేస్తామని ప్రభుత్వం తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

మెటాకు 375 మిలియన్ డాలర్ల జరిమానా!

న్యూఢిల్లీ, మార్చి 25: ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటాకు మెక్సికో కోర్టు 375 మిలియన్ డాలర్లు జరిమానాగా చెల్లించాలని ఆదేశించింది. చిన్నపిల్లల భద్రతకు సంబంధించి నిబంధనలు అతిక్రమించిందని కోర్టు అభిప్రాయపడింది. ఏడువారాలపాటు జరిగిన విచారణలో జ్యూరీలు అంతర్గత కంపెనీ డాక్యుమెంట్లతపరిశీలనతోను, మాజీ ఉద్యోగుల వాంగ్మూలాలనుంచి కీలక ఆధారాలు నమోదుచేసింది. అలాగే విజిల్‌బ్లోయర్ ఆర్టురో బెజార్ వాదనలు కూడా స్వీకరించింది. మెటా ఉద్దేశ్యపూర్వకంగానే యువ కస్టమర్లను లైంగికపరమైన కార్యకలాపాలవైపు ఆకర్షితులయ్యేటట్లు చేస్తోందని, ఇందుకు గాను బహిరంగంగానే చట్టాలను ఉల్లంఘిస్తోందని కోర్టు అభిప్రాయపడింది. న్యూ మెక్సికో అటార్నీ జనరల్ రౌల్ టోరెజ్ ఈ తీర్పుచరిత్రాత్మకమని చిన్నారుల భద్రతకు సంబంధించి ప్రభుత్వపరంగా గెలిచిన తొలి విజయంగా ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్హేతుక కార్యకలాపాల నిరోధక చట్టంపరిధిలో ఈకేసును విచారించారు. లైంగికార్యకలాపాలు, ఇతర అసహజ వైఖరులకు సంబంధించిన సమాచారంవైపు యువతను ఆకర్షించే కుట్రలుచేసిందని, 16% ఇన్‌స్టాగ్రామ్ కస్టమర్లు అనైతిక నగ్నత్వం, శృంగార సంబంధిత విడియోలు ఎక్కువ ఉన్నాయని వాదించారు. అయితే మెటా సిఇఒ మార్క్ జుకర్‌బెర్గ్ ఈ తీర్పును తీవ్రంగా వ్యతిరేకించారు. అప్పీలుచేస్తామనిప్రకటించారు. 375 మిలియన్ల జరిమానా వేలాదిగా ఉల్లంఘనలు జరిగాయని అందుకే జరిమానా వేసినట్లు జ్యూరీ వెల్లడించింది. ప్రతి ఒక్క ఉల్లంఘనకు ఐదువేల డాలర్లుగా జరిమానా నిర్ణయించారు.

దలాల్‌స్ట్రీట్‌లో
లాభాల ర్యాలీ!
రూ.8 లక్షలకోట్లు పెరిగిన ఇన్వెస్టర్ల సంపద

ముంబయి, మార్చి 25: దేశీయ ఈక్విటీసూచీలు రెండో సెషన్‌లో కూడా లాభాల్లోముగిసాయి. అంతర్జాతీయ ధోరణులు సానుకూలంగా మారడం,మధ్యప్రాచ్య ఉద్రిక్తతల్లో సడలింపులు కనిపించడం, ముడిచమురుదరలు తగ్గుదల వంటి వాటితో మార్కెట్‌లో ఎంపికచేసిన కంపెనీల షేర్లు ర్యాలీతీసాయి. అలాగే హర్ముజ్ జలసంధినుంచి అనుమతులతోకూడిన రవాణాకు ఇరాన్ అంగీకరించడం కూడా మార్కెట్లకు కలిసొచ్చింది. మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంపద రూ.8 లక్షలకోట్లుపెరిగింది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల విలువలు రూ.431 లక్షలకోట్లకు పెరగడం విశేషం. బిఎస్ఇ సెన్సెక్స్ 1205 పాయింట్లుపెరిగి 75,273.45 పాయింట్లవద్దట్రేడింగ్ నిలిపివేస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 394.05 పాయింట్లుపెరిగి 23,306.45 పాయింట్ల వద్దకు చేరింది. వరుసగా రెండు సెషన్లలో సెన్సెక్స్,నిఫ్టీలు 3.54శాతం, 3.53శాతంచొప్పున పెరిగాయి.ఎలఅండ్‌టి 3.80శాతం, ఎస్‌బిఐ 2.89 శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 2.16శాతం చొప్పున పెరిగాయి. ఇక బిఎస్ఇలో మిడ్‌క్యాప్‌సూచీ 2.34శాతం, 250 స్మాల్‌క్యాప్‌సూచీ 2.41శాతం చొప్పున పెరిగాయి. మార్కెట్లపరంగా బిఎస్ఇలో 2959 షేర్లుపెరిగితే 1357 కంపెనీలషేర్లు క్షీణించాయి. మరో 164 కంపెనీలషేర్లు స్థిరంగా కొనసాగాయి. రామనవమి సందర్భంగా 26వ తేదీ మార్కెట్లకు సెలవు ఉంటుంది. ఇక డాలరుతో రూపాయి మారకం విలువలు 94.08వద్ద ముగిసాయి. అంతకుముందురోజు 93.76గాచెలామణి అయిన సంగతి తెలిసిందే. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్లు ఏప్రిల్ 2వ తేదీ సెటిలమెంట్లు 3.65 శాతంపెరిగి రూ.1,43,985కి చేరాయి. ఇక కమోడిటీ మార్కెట్లలో బ్రెంట్ ముడిచమురు మేనెల సెటిల్‌మెంట్లు 5.48 డాలర్లుపెరిగి బ్యారెల్‌కు 99.01 డాలర్లుగా కొనసాగింది. ఇక కంపెనీలపరంగాచూస్తే సమ్మాన్ క్యాపిటల్ 6.21శాతం, ఫినోపేమెంట్స్‌బ్యాంకు 10శాతం, కోటక్‌మహీంద్ర బ్యాంకు 1.13శాతం పెరిగాయి. అలాగే వారీఎనర్జీస్ మూడుశాతంపెరిగితే మేజెల్లానిక్ క్లౌడ్ 2.51శాతంపెరిగింది. ఆర్కోడ్ డెవలపర్స్ 2.16శాతం, స్టెరిలైట్ టెక్నాలజీస్ 7.07శాతం,వెల్‌స్పన్ కార్ప్ 4.13శాతం పెరిగాయి. ఇక ఐపిఒల పరంగా సాయి పేరెంటల్30,82,332 షేర్లకు బిడ్లు రాబట్టింది. 0.41 రెట్లు ఇష్యూ కొనుగోళ్లుజరిగాయి. 24వ తేదీ బిడ్‌ప్రారంభించినసంస్థ 27వ తేదీ చివరి తేదీగా ప్రకటించింది. ఇష్యూధర రూ.372నుంచి రూ.392గా నిర్ణయించింది. అమిర్‌చంద్ జగదీష్‌కుమార్ 2,77,18,250 షేర్లకు బిడ్లు దాఖలయ్యాయి. ఇషూ 1.47 రెట్లు కొనుగోళ్లుజరిగాయి. 27వ తేదీముగిసే ఈ బిడ్డింగ్‌లో ఇష్యూధరను రూ.201నుంచి రూ.212 మధ్యలో ప్రకటించారు. పవరికా సంస్థ కూడా 5,21,515 షేర్లకు బిడ్లు రాబట్టింది. 27వ తేదీ ముగిసే ఈ ఐపిఒలో ఇష్యూధర రూ.375 నుంచి రూ.395గా నిర్ణయించారు. ఇక అంతర్జాతీయ మార్కెట్లపరంగా డౌజోన్స్ ఫ్యూచర్స్ 450 పాయింట్లుపెరిగి వాల్‌స్ట్రీట్‌ను పటిష్టంచేసింది. యూరోపియన్, ఆసియా మార్కెట్లలో కూడా గణనీయంగాపెరుగుదల నమోదయింది. ఇరాన్‌తో చర్చలు జరుపుతున్నట్లు ట్రంప్‌చేసిన ప్రకటన సెంటిమెంట్‌ను మరింత బలపరిచింది. రాత్రికిరాత్రే వాల్‌స్ట్రీట్‌లో ఎస్అండ్‌పి 500 ర్యాలీ తీసింది. అయితే డౌజోన్స్ పారిశ్రామికసగటు మాత్రం 84.41పాయింట్లు క్షీణించింది. నాస్‌డాక్ కాంపోజిట్‌కూడా 0.84శాతం తగ్గింది.

కేఫ్ నిబంధనలు అమలయితే కార్ల కంపెనీలకు భారమే!

ముంబయి, మార్చి 25: భారత ఆటో రంగంలో త్వరలో అమల్లోకి రానున్న కేఫ్3 నిబంధనలు అంటే కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్యం, చిన్న కార్ల ధరలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అంచనా. మధ్యతరగతి వినియోగదారుల ఎంపికగా ఉన్న చిన్న కార్లు మరింత ఖరీదైనవిగా మారవచ్చని నిపుణులు చెపుతున్నారు. సాధారణంగా బైక్ నుంచి కారుకు అప్‌గ్రేడ్ కావాలనుకునే వ్యక్తులు తక్కువ ధర, మంచి మైలేజ్, తక్కువ మెయింటెనెన్స్ ఉన్న చిన్న కార్లనే ఎంచుకుంటారు. రాబోయే రోజుల్లో ఈ సెగ్మెంట్‌పై ఒత్తిడి పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి. 2025 సెప్టెంబర్‌లో జరిగిన జీఎస్టీ తగ్గింపులు చిన్న కార్ల విభాగానికి ఊతమిచ్చాయి. ఆ తగ్గింపుల తర్వాత ఈ సెగ్మెంట్‌లో అమ్మకాలు భారీగా పెరిగాయి. కానీ ఇప్పుడు కేఫ్3 నిబంధనలు మళ్లీ ఈ విభాగాన్ని సతమతంచేస్తాయన్నది నిపుణుల అంచనా. నుంచి వెలువడే కార్బన్ డయాక్సైడ్ (సివి) ఉద్గారాలను తగ్గించడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నాయి. కొత్త నిబంధనల ప్రకారం, 2027 నుంచి 2032 మధ్యకాలంలో కంపెనీలు తమ వాహనాల సగటు ఇంధన వినియోగాన్ని ప్రతి 100 కిలోమీటర్లకు 3.73 లీటర్ల నుంచి 3.01 లీటర్లకు తగ్గించాలి. ఈ లక్ష్యాలను చేరుకోలేకపోతే కంపెనీలపై జరిమానాలు విధించే అవకాశం ఉంది. కేఫ్3 నిబంధనలు అమల్లోకి వస్తే చిన్న కార్ల ధరలు సుమారు 10 శాతం వరకు పెరగవచ్చు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14